### ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ ఫలితాల్లో 304 ర్యాంక్ సాధించిన పవిత్ర

**రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి గ్రామానికి చెందిన ముప్పన పవిత్ర ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) ఎం.డి.ఎంట్రన్స్ పరీక్షల్లో ఈనెల 11 తేదీన వెలువడిన ఫలితాల్లో 99.5 మార్కులను సాదించి ఆల్ఇండియాలో 304 ర్యాంక్‌తో ప్రతిభను చాటింది. హైద్రాబాద్ ఉస్మానియా వైద్య కళాశాలలో యం.బి.బి.యస్.చదువు పూర్తి కావడం జరిగిందని ముప్పన కేశవ్ తెలిపారు. డిల్లీ ఎయిమ్స్ వైద్య కళాశాలలో గైనకాలజీ చదవడం తన ఆశయమని పవిత్ర అన్నారు. రాజవొమ్మంగి గ్రామ రైతు కుటుంబమైన ముప్పన అమర్నాథ్, హైమావతి దంపతుల మొదటి సంతానమైన పవిత్ర ప్రాథమిక విద్యాబ్యాసం రాజవొమ్మంగిలో జరిగింది. తదుపరి రాజహేంద్రవరంలో చదువు కొనసాగింది. మండలంలో అన్ని గ్రామాలవారికి ముప్పన వారి కుటుంబం సుపరిచితులు. పవిత్రకు మండలంలో పలువురు అభినందనలు తెలిపారు.

# నేటి నుండి శతకోటి లలిత కుంకుమార్చనతో మహాశక్తి యాగం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త :** మండలంలోని రమణయ్యపేట శ్రీపీఠంలో కొలువైన శ్రీ ఐశ్వర్యాంబికా సమేత సుందరేశ్వర స్వామి గోశాల ప్రాంగణంలో పూజ్యశ్రీ దయానంద స్వామి ఆశీస్సులతో స్వామి పరిపూర్ణానంద ఆధ్వర్యంలో దేశ చరిత్రలో మొట్ట మొదటిసారిగా కార్తీకమాసం చివరి వరకూ మహాశక్తి యాగం నిర్వహిసు ్తన్నట్లు స్వామి పరిపూర్ణానంద పేర్కొన్నారు. సోమవారం యాగశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో స్వామి పరిపూర్ణానంద యాగం యొక్క విశిష్ట తను, సుమారు పదివేల భక్తులచే నిర్వహించే శతకోటి లలిత కుంకుమార్చన గురించి వివరాలను విలేఖరులకు వెల్ల ్లడించారు. ఈ సమావేశంలో స్వామిజీ మాట్లాడుతూ శ్రీ పీఠం వేదికగా వందకోట్ల కుంకుమ అర్చన దేశంలోనే జరగడం, బగలాముః దేవతను దేశచరిత్రలో ఇది ఒక మైలు రాయిగా నిలుసు ్తందన్నారు. ముప్పై రోజుల పాటు

> - శ్రీ పీఠం వేదికగా 30 రోజుల పాటు మహాశక్తి యాగానికి శ్రీకారం
> - స్వామి పరిపూర్ణానంద సరస్వతి



అమ్మవారి దీక్ష తీసుకుని ఉదయం 8గంటల నుండి మహాశక్తి యాగం మొదలుపెట్టి ం అమ్మవారికి 27 నక్షత్రాలకు శాంతి, అతి రు ద్రయాగం జరుగు తుందని, అమ్మ వార్లను ఆవాహ నం చేసి జపం, తర్పణం, హో మాలను నిర్వహి స్తామని తెలిపారు. ప్రతీరోజూ సాయం త్రం 7గంటల నుండి 8గంటల వరకు బగలామాత అమ్మవారికి 41 రకాల వనమూలికలతో హోమం నిర్వహిస్తామని తెలిపారు. కార్తీకమాసం ముప్పై రోజుల పాటు ప్రతీరోజూ సాయంత్రం గోమయంతో ప్రత్యేకంగా తయారు చేసిన ప్రమిదలను ఉపయోగించి కోటి దీపార్చన దృడ సంకల్పంతో చేసు ్తన్నామని తెలిపారు. ప్రతీరోజూ కుంకుమార్చన అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని వితరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ యాగంలోరాష్ట్రం నలుమూలల నుండి పీఠాధిపతులు, స్వామీజీలు పాలొ ్గంటారన్నారు.దేశ ంలోని ఏడుపాయల నుండి సేకరించిన గంగను తీర్థప్రసాదంగా భక్తులకు ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. మానవ ప్రయత్నాలకు అతీతంగా మానవాళికి మేలు జరగాలని ఈ కోటి కుంకుమ అర్చన యాగం చేయాలని సంకల్పించామని అన్నారు. దైవ బలంతో మాత్రమే ఈ యాగం పూర్తి స్థాయిలో సఫలీకృతం అవుతుందన్నారు. ఈ యాగం కాకినాడలో నిర్వహించడం కాకినాడ ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతం అన్నారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కాకినాడ భానుగుడి సెంటర్ అయ్యప్ప స్వామి ఆలయం నుండి ఊరేగింపుగా ఉత్సవ మూర్తులను తీసుకుని రావడం జరుగుతుందన్నారు. లోక కళ్యాణార్థం, సకల దోష నివారణకు, అఖండ శక్తి ప్రాప్తికి నిర్వహించే శతకోటి లలిత కుంకుమార్చన , మహాశక్తి యాగంలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.

### విజయవాడలో దీపావళికి హాల్‌చల్ చేసిన బంగారు మిఠాయిలు

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** జిహ్వ కో రుచి,ఉంటే ఆహార పదార్థాల తయారీదారులు ఆ అభిరుచికి అనుగుణంగా వా ్యపార ప్రపంచంలో వింతలు సృష్టిస్తారు. కొనుగోలుదారులను ఆకట్టుకుంటారు. ప్రస్తుతం గత రెండు రోజులనుంచి విజయవాడ నగరంలో దీపావళి సందర్భంగా స్వీట్స్‌కు ఉండే డిమాండ్‌కు అనుగుణంగా మిఠాయి వ్యాపారులు నగరంలో నూతన తీపి పదార్థాన్ని అందుబాటులోకి తెచ్చారు.


## CSB Bank

### PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal https://gold.samil.in on 20th November 2023 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 09-11-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 204 | RAJAM | VUPPALAPATI VENKATA SRINIVASA RAO | 4436619 | 2 | 125448.84 | 31.63 |
| 205 | RAJAM | PASUPUREDDI VISHNUMURTHY | 4442681 | 1 | 33405.26 | 7.88 |
| 206 | RAJAM | BONTHU RAMANAMMA | 4443949 | 1 | 153235.81 | 33 |
| 207 | RAJAM | NANDAMUDI SATYANARAYANA | 4445485 | 1 | 120398.66 | 29.1 |
| 208 | RAJAM | CHEDDI RANJITH KUMAR | 4457681 | 1 | 16322.63 | 3.5 |
| 209 | RAJAM | LAVETI UPENDRA | 4480602 | 1 | 50725.99 | 11 |
| 210 | RAJAM | UTTARAVILLI MOHANRAO | 4481145 | 1 | 126977.4 | 27.5 |
| 211 | RAJAM | YAKALA SAI | 4482749 | 1 | 64108.5 | 14 |
| 212 | RAJAM | KACHARLA SASIDHAR | 4489885 | 1 | 185297.74 | 40.26 |
| 213 | RAJAM | ANNEPU PURNIMA | 4489915 | 1 | 218831.54 | 47.43 |
| 214 | RAJAM | POTHALA VENKATESH | 4492080 | 1 | 133114.02 | 29.06 |
| 215 | RAJAM | POGIRI GANAPATHIRAO | 4492303 | 1 | 92968.07 | 20.08 |
| 216 | RAJAM | MAMIDIPAKA GOVINDARAO | 4506845 | 1 | 86657.05 | 19 |
| 217 | RAJAM | CHINTHA SANKAR RAO | 4509846 | 1 | 66635.92 | 16 |
| 218 | RAJAM | SIMHADRI LEELAMOHAN | 4511387 | 2 | 87787.52 | 19.3 |
| 219 | RAJAM | POGIRI APPALA NAIDU | 4522980 | 1 | 199375.14 | 43.5 |
| 220 | RAJAM | GADILLA KALYANI | 4523146 | 1 | 100386.71 | 21.71 |
| 221 | RAJAM | GULLALA RAJ KUMAR | 4544963 | 1 | 24174.92 | 5.3 |
| 222 | RAJAM | KOTTAKOTA SRINUVASA RAO | 4546085 | 1 | 20064.23 | 5.14 |
| 223 | RAJAM | PALLSETTI JAGADEESWARARAO | 4550610 | 1 | 22284.71 | 5 |
| 224 | RAJAM | RAPAKA SRINU | 4558844 | 1 | 26330.15 | 5.81 |
| 225 | RAJAM | PALLA MALLESH | 4568509 | 1 | 93350.12 | 20.34 |
| 226 | RAJAM | MAHIMALURI V K S CHANDRA RAO | 4573138 | 1 | 49943.22 | 11.86 |
| 227 | RAJAM | VEGIREDDI KRISHNA | 4589759 | 1 | 76623.95 | 16.5 |
| 228 | RAJAM | CHILAKALAPALLI LAKSHMI | 4598517 | 1 | 157446.53 | 33.92 |
| 229 | RAJAM | MATSA SRINIVASA NAIDU | 4600047 | 1 | 166025.78 | 36 |
| 230 | RAJAM | PEDDI SATHI BABU | 4600410 | 1 | 55454.68 | 12 |
| 231 | RAJAM | BATNA RADHA | 4602845 | 1 | 146518.66 | 31.92 |
| 232 | RAJAM | LJJU GOVINDARAO | 4604537 | 1 | 163337.02 | 35.45 |
| 233 | RAJAM | AVALA SURESH | 4610310 | 1 | 27701.92 | 7.4 |
| 234 | RAJAM | UNGATI VENKATARAMANA | 4611584 | 1 | 128457.15 | 27.93 |
| 235 | RAJAM | KARNAYINA DHANALAKSHMI | 4613720 | 2 | 93383.87 | 22.55 |
| 236 | RAJAM | JADDU VENKATESH | 4615601 | 1 | 140267.73 | 30.55 |
| 237 | RAJAM | JADDU SURYUDU | 4615616 | 1 | 139175.08 | 30.28 |
| 238 | RAJAM | UTTHARAVILLI SANKAR RAO | 4616432 | 2 | 84268.85 | 18.3 |
| 239 | RAJAM | SEERA RAMAKRISHNA | 4617737 | 1 | 203297.93 | 44.5 |
| 240 | RAJAM | JADA SURESH | 4617792 | 2 | 174806.86 | 38.14 |
| 241 | RAJAM | KONDETI LAKSHMI | 4622502 | 1 | 142795.45 | 30.9 |
| 242 | RAJAM | CHITTIRI SATTIBAI | 4624916 | 1 | 138163.58 | 30 |
| 243 | RAJAM | KEMBURU VENKATA RAMANA | 7324704 | 2 | 141720.32 | 30.61 |
| 244 | RAJAM | SASAPU PENTANNAIDU | 7333186 | 1 | 110620.31 | 24 |
| 245 | RAJAM | SASAPU CHINNA RAO | 7342689 | 1 | 212262.84 | 45.98 |
| 246 | RAJAM | MOSA RAJESWARARAO | 7343542 | 1 | 99305.85 | 23.74 |
| 247 | RAJAM | VAJJIPARTHI RAMANA | 7344135 | 1 | 55278.6 | 12.01 |
| 248 | RAJAM | VADAPALLI SANTOSHI | 7349513 | 1 | 293826.75 | 63.4 |
| 249 | RAJAM | BHATTARA CHANDRASEKHAR | 7360830 | 1 | 18724.54 | 4.22 |
| 250 | RAJAM | CHEEDI SRINUVASA RAO | 7393104 | 1 | 22252.1 | 5 |
| 251 | RAJAM | VAVILAPALLI JAGAN MOHAN RAO | 7393268 | 1 | 127634.58 | 28 |
| 252 | RAJAM | POTALA SURESH KUMAR | 7414796 | 1 | 558593.43 | 120.6 |
| 253 | RAJAM | VELURU SUNDARAM | 7416669 | 1 | 13335.97 | 3 |
| 254 | RAJAM | KANDI SRINIVASARAO | 7423709 | 3 | 144880.69 | 32.11 |
| 255 | RAJAM | VALLURU SANYASI NAIDU | 7427613 | 3 | 813528.69 | 177.64 |
| 256 | RAJAM | KALEPU SEKHAR BABU | 7434140 | 1 | 16601.55 | 3.7 |
| 257 | RAJAM | MENTADA PADMASRI | 7435038 | 2 | 400203.27 | 87.01 |
| 258 | RAJAM | VISHNUPATRUNI ELLAJI | 7460275 | 1 | 205007.05 | 44.23 |
| 259 | RAJAM | KILLARI KRISHNA | 7477310 | 1 | 342951.35 | 74.6 |
| 260 | RAJAM | LAVETI LAKSHMANA RAO | 7509250 | 2 | 244789.5 | 53.19 |
| 261 | RAJAM | CHITTARAPU GOVINDA | 7544358 | 2 | 149703.44 | 33.25 |
| 262 | RAJAM | PATINA GOWRISWARI | 7555766 | 2 | 467617.5 | 102.02 |
| 263 | RAJAM | TAMARAPU JAYRAMA KANAKARAO | 7584780 | 1 | 316828.16 | 69.46 |
| 264 | RAJAM | ADAPA RAMADEVI | 7605325 | 1 | 119707.89 | 26.5 |
| 265 | RAJAM | JAVVADHI BABU RAO | 7609630 | 1 | 77283.07 | 16.81 |
| 266 | RAJAM | PATTA RAMANA | 7649052 | 1 | 142308.96 | 30.9 |
| 267 | RAJAM | BURI RAMAKRISHNA | 7653208 | 2 | 91839.77 | 21.78 |
| 268 | RAJAM | SATYAVARAPU RAJA | 7677956 | 1 | 393509.94 | 84.6 |
| 269 | RAJAM | BOKKELA SREENIVASA RAO | 7691910 | 1 | 552500.46 | 119.89 |
| 270 | RAJAM | KARNENA NARAYANA RAO | 7698958 | 1 | 125135.93 | 27.1 |
| 271 | RAJAM | SASAPU SATTIRAJU | 7702097 | 1 | 265722.01 | 57.5 |
| 272 | RAJAM | RAMATOTA NAGAMANI | 7702562 | 1 | 297514.43 | 64.41 |
| 273 | SRIKAKULAM | CHILAKALAPALLI DESUBABU | 4319541 | 1 | 109447.19 | 23.85 |
| 274 | SRIKAKULAM | SWETHA SINGH | 4381635 | 2 | 215321.57 | 48.58 |
| 275 | SRIKAKULAM | PALLI MALLESWARA RAO | 4402296 | 1 | 47046.28 | 10.87 |
| 276 | SRIKAKULAM | KARIGGI ANJAYYA | 4422519 | 1 | 100491.24 | 23.55 |
| 277 | SRIKAKULAM | KONDAKA SRI DEVI | 4442811 | 1 | 109069.86 | 24.36 |
| 278 | SRIKAKULAM | BHYRI SWARUP KUMAR | 4452588 | 1 | 220071.16 | 47.66 |
| 279 | SRIKAKULAM | EEDHU JANAKI RAM RAM | 4456705 | 1 | 361407.5 | 80 |
| 280 | SRIKAKULAM | KUNA SRAVANI | 4468438 | 1 | 175415.86 | 39.92 |
| 281 | SRIKAKULAM | VANDANA SHANKAR RAO | 4477980 | 1 | 78878.43 | 17 |
| 282 | SRIKAKULAM | POLLA ANANTAMURTY | 4503889 | 2 | 311705.42 | 68.43 |
| 283 | SRIKAKULAM | KARRI LOKESH | 4504892 | 1 | 113810.22 | 27.37 |
| 284 | SRIKAKULAM | PAIDIPEDDI RAMU | 4505974 | 1 | 118055.07 | 27.42 |
| 285 | SRIKAKULAM | MURAPAKA GIRI | 4514216 | 1 | 163226.83 | 42.11 |
| 286 | SRIKAKULAM | SANA SEETA LAXMI | 4522712 | 1 | 190282.67 | 72.04 |
| 287 | SRIKAKULAM | SIMHADRI KRISHNAM RAJU | 4523067 | 1 | 192438.82 | 47.7 |
| 288 | SRIKAKULAM | BANTUPALLI TRINADHA | 4563088 | 1 | 40182.45 | 8.7 |
| 289 | SRIKAKULAM | KATARAPU RAKESH | 4574246 | 1 | 38122.39 | 8.33 |
| 290 | SRIKAKULAM | BARATAM SRINIVASA RAO | 4587772 | 1 | 130935.62 | 29.4 |
| 291 | SRIKAKULAM | MYLAPALLI LAXMIKUMARI | 4592291 | 1 | 78342.93 | 17.1 |
| 292 | SRIKAKULAM | SATIVILLI BRAHMAM | 4600872 | 2 | 329720.7 | 72.85 |
| 293 | SRIKAKULAM | CHAITANYA METTA | 4602364 | 2 | 261698.6 | 56.98 |
| 294 | SRIKAKULAM | SATIVADA RAJESH | 4604093 | 1 | 96059.94 | 20.76 |
| 295 | SRIKAKULAM | GUNTUKU BHARATH | 4604413 | 1 | 219528.47 | 47.45 |
| 296 | SRIKAKULAM | LINGUVEVARA RAMU | 4606896 | 1 | 76112.27 | 18.23 |
| 297 | SRIKAKULAM | SAVALAPILLI GOVINDA | 4609037 | 2 | 216753.36 | 48.8 |
| 298 | SRIKAKULAM | BODDEPALLI KISHORE KUMAR | 4609431 | 1 | 205651.37 | 46.69 |
| 299 | SRIKAKULAM | KUPPILI VIJAYASANKAR | 4613019 | 1 | 16692.69 | 4.16 |
| 300 | SRIKAKULAM | KARRI SREEDEVI | 4614820 | 1 | 22742.56 | 6.42 |
| 301 | SRIKAKULAM | LANKA NAGAMANI | 4615922 | 2 | 160224.06 | 37.97 |
| 302 | SRIKAKULAM | NEDURU MURALI KRISHNA | 4617565 | 1 | 204601.01 | 44.16 |
| 303 | SRIKAKULAM | KOLA ARUNA | 4620370 | 1 | 141977.59 | 33.53 |
| 304 | SRIKAKULAM | DUMMU CHINNA | 4621362 | 1 | 179705 | 39 |
| 305 | SRIKAKULAM | KORNI RAVINDRA KUMAR | 4622295 | 1 | 20890.57 | 4.98 |
| 306 | SRIKAKULAM | BACCHU LAXMANA | 4625065 | 1 | 40386.54 | 10.9 |
| 307 | SRIKAKULAM | DHAVALA SANDHYARANI | 4628442 | 1 | 163734.04 | 39.19 |
| 308 | SRIKAKULAM | VADDI DILLESWARA RAO | 4639617 | 1 | 171677.57 | 41.1 |
| 309 | SRIKAKULAM | BORA SOMESWARA RAO | 7342672 | 1 | 48916.88 | 13 |
| 310 | SRIKAKULAM | KADIYAM GOURI | 7351945 | 1 | 57416.04 | 12.4 |
| 311 | SRIKAKULAM | RAVADA YARRAMNAIDU | 7540261 | 1 | 27360.24 | 7.3 |
| 312 | SRIKAKULAM | POLINATI MANI KUMAR | 7574942 | 1 | 620740.29 | 136.39 |
| 313 | SRIKAKULAM | SIMHADRI NAGESWARARAO | 7581152 | 2 | 834808.2 | 188.7 |
| 314 | SRIKAKULAM | VALLI PRASAD | 7582378 | 1 | 106443.23 | 28 |
| 315 | SRIKAKULAM | KOMMU NEELIMA | 7594424 | 1 | 178286.86 | 39.77 |
| 316 | SRIKAKULAM | AMPOLU MURALI MOHAN RAO | 7608584 | 1 | 285594.98 | 64.81 |
| 317 | SRIKAKULAM | VADDI SANTOSH KUMAR | 7631291 | 1 | 553855.12 | 123.51 |
| 318 | SRIKAKULAM | KORNU NAGARJUN | 7659229 | 1 | 372489.12 | 80.75 |
| 319 | SRIKAKULAM | PEDADA LAKSHMANA RAO | 7681330 | 5 | 911819.54 | 201.55 |
| 320 | SRIKAKULAM | MATTA DURGAPRASAD | 7683127 | 2 | 733734.8 | 165.09 |
| 321 | SRIKAKULAM | BILLA KISHORE | 7685337 | 1 | 260259.82 | 58.34 |
| 322 | SRIKAKULAM | KAJULURI CHANDRAVATI | 7697524 | 1 | 381690.01 | 93.2 |
| 323 | SRIKAKULAM | POGIRI RAMBABU | 7703771 | 1 | 1074740.01 | 238.97 |
| 324 | SRIKAKULAM | CHEERA RAJESWARI | 7704567 | 1 | 587912.26 | 130.92 |
| 325 | SOMPETA | BENDALAM RAMU | 4495218 | 1 | 116913.42 | 27.8 |
| 326 | SOMPETA | PUTIKALA YAMUNA | 4518815 | 1 | 92570.01 | 26.8 |
| 327 | SOMPETA | JANNI BHIMA | 4524717 | 1 | 23191.5 | 7 |
| 328 | SOMPETA | GAJJI NETAJI YADAV | 4536424 | 1 | 96505.32 | 21 |
| 329 | SOMPETA | SOHADEVO DOLAI | 4542742 | 1 | 81843.07 | 18 |
| 330 | SOMPETA | BALAKRISHNA TEKI | 4558118 | 1 | 175907.92 | 39 |
| 331 | SOMPETA | BALLA JANAKI RAO | 4569960 | 1 | 190323.12 | 41.8 |
| 332 | SOMPETA | BALLA SOMESWARARAO | 4582852 | 1 | 110331.65 | 24 |
| 333 | SOMPETA | MALLA RAMANANDAM | 4591379 | 1 | 57326.16 | 12.5 |
| 334 | SOMPETA | PONDARA TARAKESWARA RAO | 4596624 | 1 | 134671.66 | 31.5 |
| 335 | SOMPETA | BELLANA HIMA SYAMASUNDARA RAO | 4599973 | 2 | 376916.66 | 81.7 |
| 336 | SOMPETA | RAGHUPATRUNI MEENA KUMARI | 4600748 | 1 | 77502.12 | 16.8 |
| 337 | SOMPETA | SAPPATI DEVI | 4601371 | 2 | 154849.29 | 33.7 |
| 338 | SOMPETA | BARRU RAJ KUMAR | 4603185 | 2 | 269800.81 | 58.6 |
| 339 | SOMPETA | GAJJI JAGADEESH | 4606662 | 1 | 97018.74 | 21 |
| 340 | SOMPETA | NARTHU KUMARI | 4607678 | 1 | 154225.21 | 33.4 |
| 341 | SOMPETA | MOHAMMAD MEHABUB ANSARI | 4612116 | 1 | 117651.11 | 25.6 |
| 342 | SOMPETA | NARTU SHANMUKHARAO | 4613496 | 1 | 49525.26 | 10.8 |
| 343 | SOMPETA | NOUPADA PRASAD | 4613675 | 1 | 49525.26 | 10.8 |
| 344 | SOMPETA | MADDI KEDARI | 4614561 | 1 | 16664.8 | 3.8 |
| 345 | SOMPETA | MARRIPATI JANAKAMMA | 4615099 | 1 | 163131.11 | 36 |
| 346 | SOMPETA | DUBBA MURALI | 4629297 | 1 | 321641.08 | 77 |
| 347 | SOMPETA | KOTTAKOTA TIRUMALARAO | 7560035 | 3 | 960260.02 | 211.3 |
| 348 | SOMPETA | CHEVITI MAHESH | 7561133 | 2 | 215196.77 | 49.1 |
| 349 | SOMPETA | MADDILA RAVIKISHOR | 7600918 | 1 | 1028764.05 | 231.5 |
| 350 | SOMPETA | LOKANADHAM BANJU | 7608192 | 1 | 317641.76 | 75.9 |
| 351 | SOMPETA | MADDILA ANANDA RAO | 7669610 | 1 | 320936.02 | 70 |
| 352 | SOMPETA | GORAGA TARAKESWAR RAO | 7670334 | 1 | 42155.3 | 9.2 |
| 353 | SOMPETA | NARTHU PAPARAO | 7699525 | 1 | 459977.41 | 100 |
| 354 | SOMPETA | TEMBURU KRISHNA RAO | 7701197 | 1 | 469221.78 | 101.9 |
| 355 | SOMPETA | VOONA SWATHI | 7701664 | 1 | 1078581.62 | 239.7 |
| 356 | SOMPETA | DASAMUKHA NAGESWARARAO | 7704559 | 1 | 294003.68 | 64 |
| 357 | AMADAVALASA | BANALA SAI KUMAR | 4458488 | 1 | 21933.95 | 6 |
| 358 | AMADAVALASA | PANKU TRINADHARAO | 4501090 | 1 | 68290.72 | 15.05 |
| 359 | AMADAVALASA | ARAVALA VYKUNTA RAO | 4502679 | 3 | 679097.43 | 150.4 |
| 360 | AMADAVALASA | NIDHI SHEKHAR | 4502721 | 1 | 13334.96 | 3 |
| 361 | AMADAVALASA | SAVALAPURAPU MADHU | 4507038 | 2 | 201283.72 | 48.15 |
| 362 | AMADAVALASA | TAMMINENI RAJARAO | 4542809 | 1 | 9611.07 | 2.25 |
| 363 | AMADAVALASA | RAYI RAJENDRA PRASAD | 4554274 | 1 | 19250.8 | 4.81 |
| 364 | AMADAVALASA | KANCHUMOJU LOKESH | 4563784 | 1 | 23407.56 | 5.05 |
| 365 | AMADAVALASA | MANGARAJU VENKATESH | 4593816 | 1 | 13472.15 | 3.2 |
| 366 | AMADAVALASA | LABBA HEMA LATHA | 4601846 | 1 | 71969.62 | 15.7 |
| 367 | AMADAVALASA | KURITI MALLIKA | 4602060 | 1 | 53199.7 | 11.49 |
| 368 | AMADAVALASA | GUNAPARTHI GNANESWARA RAO | 4604893 | 1 | 36561.54 | 8.25 |
| 369 | AMADAVALASA | BUDUMURU MAHESWARARAO | 4607472 | 1 | 167420.64 | 36.3 |
| 370 | AMADAVALASA | BAMMIDI PAVAN KUMAR | 4608459 | 1 | 102434.48 | 23.23 |
| 371 | AMADAVALASA | SOMAVARAM PETA NARASIMHA MURTHY | 4608516 | 1 | 71657.36 | 17.35 |
| 372 | AMADAVALASA | ADAPA APPALA NAIDU | 4608517 | 1 | 148664.31 | 38.7 |
| 373 | AMADAVALASA | GANDABOYINA ANIL | 4608572 | 1 | 145028.55 | 31.4 |
| 374 | AMADAVALASA | KANCHUMOJU KAMESWARI | 4614452 | 1 | 173742.94 | 37.9 |
| 375 | AMADAVALASA | KARRI SREEDEVI | 4614820 | 1 | 175228.04 | 42.4 |
| 376 | AMADAVALASA | SORU PAVAN | 4615231 | 2 | 81275.34 | 17.66 |
| 377 | AMADAVALASA | CHINTADA APPARAO | 4615852 | 4 | 205692.3 | 45.65 |
| 378 | AMADAVALASA | PANDIRIPALLI LOKESH | 4616938 | 1 | 8628.91 | 2.2 |
| 379 | AMADAVALASA | ADAPA UPENDHRA | 4618290 | 1 | 27508.28 | 6.55 |
| 380 | AMADAVALASA | PULLETIKURTHI NAVEEN KUMAR | 4619151 | 1 | 185121.16 | 40.94 |
| 381 | AMADAVALASA | TEKI SANDHYARANI | 4620186 | 1 | 81414.17 | 17.55 |
| 382 | AMADAVALASA | VOOTAPALLI DALAMMA | 7565885 | 1 | 192123.63 | 42.75 |
| 383 | AMADAVALASA | THONANGI LATHA | 7589282 | 1 | 24884.18 | 6.1 |
| 384 | AMADAVALASA | ANNEPU SUSEELA | 7629900 | 1 | 21943.49 | 5.2 |
| 385 | AMADAVALASA | RADHAKUMARI CHINTADA | 7689070 | 1 | 407142.11 | 90.7 |
| 386 | AMADAVALASA | BATTULA SANTOSH | 7689233 | 2 | 639316.08 | 139.15 |
| 387 | AMADAVALASA | KALYANI SANTU | 7690275 | 2 | 287127.63 | 66.45 |
| 388 | AMADAVALASA | KILLI VISALAKSHI | 7703106 | 2 | 868236.91 | 196.45 |
| 389 | AMADAVALASA | NAVIRI BHARATHI | 7703441 | 1 | 956097.81 | 218.09 |
| 390 | TEKKALI | GUNA SANTHOSH KUMAR | 4545989 | 1 | 199718.15 | 44.1 |
| 391 | TEKKALI | PERUMALA LAKSHMI NARAYANA | 4549961 | 1 | 30116.2 | 8.2 |
| 392 | TEKKALI | REPANI RAJASHEKAR | 4570449 | 1 | 41803.06 | 10 |
| 393 | TEKKALI | MATTA RAVEENDRA | 4598950 | 1 | 15676.49 | 3.8 |
| 394 | TEKKALI | RASA SANTHOSH KUMAR | 4602169 | 1 | 195400.73 | 46.5 |
| 395 | TEKKALI | BONGU VENKATA RAMANA | 4606481 | 1 | 218474.81 | 47.6 |
| 396 | TEKKALI | RAULO HARICHANDRA | 4607402 | 1 | 99309.32 | 21.7 |
| 397 | TEKKALI | CHADUVULA SAI RAM | 4608044 | 1 | 110338.76 | 24 |
| 398 | TEKKALI | SAMA CHANDRASEKHARARAO | 4610048 | 1 | 105247.62 | 22.8 |
| 399 | TEKKALI | ANKULAPITTA RAMESH BEHARA | 4611468 | 1 | 55120.11 | 13.6 |
| 400 | TEKKALI | JAMI UMAPATHI | 4612749 | 1 | 109984.06 | 26 |
| 401 | TEKKALI | LAMMATHA VAIKUNTARAO | 4614930 | 1 | 61580.26 | 13.4 |
| 402 | TEKKALI | TALITIRI MOHANA RAO | 4619036 | 1 | 35712.55 | 8.5 |
| 403 | TEKKALI | PATNANA GANESH KUMAR | 4619458 | 1 | 82120.76 | 19 |
| 404 | TEKKALI | LOPINTI SUNIL KUMAR | 4620209 | 1 | 566960.85 | 128.6 |
| 405 | TEKKALI | VENKATARAO VAVILAPALLI | 7622478 | 1 | 791288.7 | 171.6 |
| 406 | TEKKALI | GUNNA NARSIMHA MURTHY | 7627334 | 1 | 22198.29 | 5.3 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

SRIKAKULAM 14 NOVEMBER 2023


# నేటి నుంచి శ్రీకాళహస్తిలో కోటి బిల్వార్చన, కోటి కుంకుమార్చన - కార్తీక దీపం ఏర్పాటు



కోటిబిల్వార్చన, కోటి కుంకుమార్చన గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నేటి నుంచి (మంగళవారం) స్వయంభుగా వెలసిన వాయులింగేశ్వరునికి కోటి బిల్వార్చన,దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి కోటి కుంకుమార్చన, సాయంత్రం కార్తీక దీపం వెలిగించటం జరుగుతుందని ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు సోమవారం తెలిపారు. సోమవారం కార్తీక మాసం ప్రారంభానికి ముందు సామూహిక కేదార గౌరీ వ్రతం నిర్వహించటం ఆనవాయితి అని ఈ మేరకు సోమవారం నిర్వహించిన సామూహిక కేదార గౌరీ వ్రతానికి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారని, మహిళా భక్తులు మనోభావాలకు అనుగుణంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో చేపట్టామని వేల మంది భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాలు జరిగాయని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పంచ భూతలింగాల్లో మనిషికి ఆయువు పట్టు అయిన వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంగా విరాలజిల్లుతుందన్నారు.12 సంవత్సరాల క్రితం ఈ ఆలయంలో స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన చేపట్టుటకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆలయంలో నిత్యం ధార్మికతతో పునీతం కావాలన్న లక్ష్యంతో చైర్మెన్ ఆదేశాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నామని ఇఓ వివరించారు. సాధారణంగా కార్తీక మాసంలో శివాలయాలకు భక్తులు విశేషంగా వస్తారని అంతేకాక శివాలయంలో దీపం వెలిగిస్తే ఎంతో పుణ్యం వస్తుందని, ప్రయోజనకరంగా ఉంటుందని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆది నుంచి దీపాలు వెలిగించే సంప్రదాయం ఉందన్నారు.ఈ ఏడాది కార్తీక మాసం పురస్కరిం చుకొని స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చనలు నిర్వహించా లని నిర్ణయిం చామన్నారు.ఈ మేరకు మంగళవా రం నుంచి ఆలయంలో స్వామి అమ్మవార్లకు కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహిస్తామన్నారు.డిసెంబర్ 12న స్వర్ణమ్మకు నదీ హారతులివ్వటానికి న ా చ ం చ ా ం ు . శ్రీకాళహస్తీశ్వరాలయంలో నదీ హారతులను స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో అమలు చేస్తున్నామని ఈ ఏడాది భారీ ఎత్తున నిర్వహించుటకు చైర్మెన్ ప్రతిపాదించారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2012లో స్వామి వారికి కోటి బిల్వార్చన, అమ్మవారికి కోటి కుంకుమార్చన నిర్వహించినట్లు రికార్డుల్లో ఉందని చైర్మెన్ వివరించారు. అయితే చైర్మెన్ శ్రీనివాసులు ప్రతిపాదనపై స్పందించిన ఆలయా ర్చకులు, స్థలపతి,ప్రధానార్చకులు సూచిస్తూ ఈ మహత్తర కార్యక్రమం జరగాలంటే కనీసం వందమంది రుత్వికులు కావాలని అలాగే వేదపండి తుల సారధ్యంలో పది రోజులు పడు తుందని వివరించగా అందుకు ఇఓ కెవి సాగర్ బాబు ఆమోదించారు. కార్తీక మాసం మహిళా భక్తు లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తెల్లవారు జాము 4గంటల నుంచే దర్శనాలు, మహిళా భక్తులకు కార్తీక దీపాలు వెలిగించు కొనుటకు ప్రత్యేక స్థలం కేటాయిం చాలని చైర్మెన్ సూచించారు.ఈ నెల 17న నాగుల చవితి సందర్భంగా ఆల యం ప్రత్యేక కార్య క్రమాలు ఏర్పాటు చేసినట్లు చైర్మె న్ వివరిం చారు. అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు.

### అన్నమయ్య ప్రాజెక్టు వద్ద టిడిపి ధర్నా - కొట్టుకుపోయి రెండేళ్లు అవుతున్నా పట్టించుకోని ప్రభుత్వం

### రాజంపేట నియోజకవర్గ టిడిపి నేత గంటా నరహరి

**రాజంపేట అర్బన్, నవంబరు 13 ప్రభాతవార్త** వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కొట్టుకుపోతు న్నా దిక్కులేదని, ఊర్లకు ఊర్లు సర్వస్వం కోల్పోయినా పట్టించుకునే దిక్కులేదని జగన్‌సర్కార్ అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మా ణంపై తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని రాజంపేట నియోజకవర్గ టిడిపి నేత గంటా నరహరి ధ్వజమె త్తారు. ఆదివారం గంటా నరహరి ఆధ్వర్యంలో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులు ఆందోళన నిర్వహించారు. చెయ్యేరు ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద కళ్లకు గంతలు కట్టుకుని ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా మోకాళ్లపై ఇసుకలో కూర్చుకుని ధర్నా చేశారు.

వార్త

ఏ ఆలోచనా తట్టని సమయంలో ఒక చల్లని మాట పరిస్థితిని చక్కబరుస్తుంది.

-గోథే

# కప్పదాట్లు ఇంకెంత కాలం?

'ఏప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తు రది యెట్లన్నన్, దెప్పలుగ చెరువు నిండిన గప్పలు పదివేలు చేరు గదరా సుమతీ'. ఏనాడో అన్నాడు సుమతీ శతకకారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో కూడా ఈ సంప్రదాయం ఉందేమోకానీ దానిని దృష్టిలో ఉంచుకొని సుమతీశతకకారుడు అలా వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అది అద్దంపడుతున్నది. అదేమి దురదృష్టమోకానీ పార్టీ సిద్ధాంతాలను, అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను ప్రజలకు చెప్పిన మాటలను వదిలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చేస్తున్నారు. చొక్కాలు మార్చినంత సులభంగా పార్టీలను మార్చగలుగుతున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం.అసలు ప్రజాస్వామ్యానే అపహాస్యం చేసే పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. దాదాపు అన్ని పార్టీలు ఈ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాయి. ఈ ఫిరాయింపులను నిరోధించేందుకు ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి పార్టీలపరంగా పసుపుబియ్యం ప్రమాణాల ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆధారం చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి పార్టీ ఫిరాయింపులు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వారూవీరు అని కాదు. పేర్లు పెట్టి ఇబ్బంది పెట్టడం ఎందుకు కానీ ఒకనాడు ఉత్తర భారతంలోనే ఉన్న ఆయారాం,గాయారంలా సంప్రదాయం ఇప్పుడు మన రెండు తెలుగు రాష్ట్రాల్లో జోరందుకున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అదుపులేకుండాపోతున్నాయి. కేవలం పార్టీ ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇవ్వలేదనే ఏకైక కారణంగా ఈ ఫిరాయింపులు జరుగుతున్నాయి.వారితోపాటు వారి అనుచరులను కూడా ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాలకు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పార్టీలు మారుతున్న నేతలను చూసి ప్రజాస్వామ్యవాదులు విస్తుపోతున్నారు. తెలంగాణలో కూడా తక్కువగా ఏమీ లేవు. ఎన్నికల సందర్భంలోనే కాదు ఆ తర్వాత అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా అందులోకి మూకుమ్మడిగా పార్టీలు మారే సంప్రదాయం నెలకొంటున్నది. పార్టీ నేతలు కూడా దీనిని ప్రోత్సహిస్తున్నారు. అభివృద్ధికోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారంలో ఉన్న పార్టీలోకి మారుతున్నట్లు పైకి ఎన్ని మాటలు చెప్తున్నా ఎందుకు మారుతున్నారో, లోపాయికారీగా ఉన్న ఒప్పందాలు ఏమిటో గ్రహించలేని అమాయకులు కాదు ప్రజలు. కప్పదాట్లను చూస్తే ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. ఈ ఫిరాయింపులు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కాకపోవచ్చు. ఏనాటి నుంచో ఉన్న విషయం అందరికి తెలిసిందే. అయితే గతంలో పార్టీని అంతసులభంగా మార్చేవారు కాదు. ముందు,వెనుక ఆలోచించేవారు. ముఖ్యంగా తమను ఎన్నుకున్న ప్రజలకు, కార్యకర్తలకు ఎలా జవాబు చెప్పుకోవాలో అనే జంకు ఉండేది. అంతేకాదు ఆనాడు పార్టీ మారే నేతలు సిద్ధాంతాలపరంగా పార్టీని వదిలివెళ్లి మరో పార్టీలో చేరేవారు. గతంలో ఉన్న పార్టీ ద్వారా వచ్చిన పదవులకు రాజీనామా చేసి కొత్త పార్టీలో చేరి ఆ పార్టీ విధానాలతో మళ్లీ ప్రజల్లోకి వెళ్లేవారు. ఇందిరాకాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఈ సంప్రదాయం కొంతమేరకు పెరిగిందనే చెప్పొచ్చు. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో ఇందిరాకాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అంచనా వేయలేకపోయారు. అందరి ఊహలను తలకిందు చేస్తూ అనూహ్యంగా అధికారంలోకి రావడంతో ఆనాడే అధికార పార్టీలోకి వలసలు పెద్దఎత్తున ఆరంభమయ్యాయి. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం పిదప ఆ పరిస్థితులు ఊపందుకున్నాయి. ఎన్నికల ముందు తెలుగుదేశం ఒక డ్రామా కంపెనీఅని, తీవ్ర పదజాలాలతో విమర్శలు గుప్పించిన పెద్దలెందరో ఆ తర్వాత తెలుగుదేశం గూటిలోకి చేరుకున్నారు. తెలుగుదేశం ప్రారంభ సమయంలో ఉన్నవారి కంటే ఫిరాయింపులదారులదే పార్టీ అన్నట్టు క్రమేపీ తయారైంది. తలదూర్చే సందిస్తే గుడారాన్నంతా ఒంటె ఆక్రమించుకున్నట్టే ఈ ఫిరాయింపుదారులదే పైచేయి అయిపోతున్నది. టిఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత కూడా ఈసంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. వాస్తవంగా చూస్తే తెలుగు దేశంపార్టీలో ఉన్న ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు టిడిపి వదిలి తెలంగాణ ఉద్యమంలోకి వెళ్తున్న సమయంలో ఆ పార్టీ ద్వారా వచ్చిన డిప్యూటీ స్పీకర్ పదవితో సహా ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసి మళ్లీ అక్కడి నుంచే భారీ మెజార్టీతో గెలుపొందారు.ఆ తర్వాత ఆయన కూడా ఫిరాయింపులను ప్రోత్సహించారు. ఆయన ఒక్కరే కాదు పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ ఫిరాయింపులను ఆ నాయకులు భారీగానే ప్రోత్సహించారు. ప్రజావసరా లను,సమస్యలను గుర్తించి అవి పరిష్కరించి వారి హృద యాల్లో చోటు సంపాదించుకునే ప్రయత్నం చేయాలే తప్ప ఈ ఫిరాయింపులను ప్రోత్సహించడం ప్రజాస్వా మ్యంపై విశ్వాసం ఉన్న నాయకులు చేయగలిగిన పని కాదు. కొందరు నాయకులకు రాజకీయమే జీవనం. ఒక్కరోజు పదవిలేకుండా గడపలేని పరిస్థితి. కనీసం తమకు వెంటనే పదవి రాకపోయినా అధికారంలో ఉండే పార్టీలో ఉంటే కొంత మేరకైనా దర్పం ప్రదర్శించుకోవచ్చనే దురాశ కొందరి నాయకులను ఫిరాయింపులవైపు నడిపిస్తున్నది. ఇదొక విచిత్రమైన పరిస్థితి. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేస్తే తప్ప ఈ కప్పదాట్లను నియంత్రించలేం. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదు.

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

యజమానికి, నాయకుడికి మాటల్లో తేడా ఉంటుంది. యజమాని 'ఇక మీరు వెళ్లవచ్చు' అని అంటాడు. నాయకుడైతే 'ఇక మనం వెళదాం' అంటాడు.



జార్జ్‌షిన్

# ప్రజావాక్కు



## మోడీ ప్రధానా, ముఖ్యమంత్రా?

ఏదైనా రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి చెందిన నాయకులకే ఎక్కువ బాధ్యత ఉంటుంది. వారే ప్రచారం చేస్తుంటారు.అంతేకాని చీటికి మాటికి ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రిహోదాలో ఉన్నవ్యక్తి రాష్ట్రాలకు వెళ్లి తిరగడం ప్రచారం చేయడం, జరగదు. కానీ నరేంద్రమోడీచేస్తున్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేసున్నారు. ఆ మధ్య కర్ణాటకలో విస్తృతంగా పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని తానే అన్నట్టుగా ప్రసంగాలు చేశారు. ఇప్పుడు తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలోను అలానే ప్రచారం చేస్తున్నారు. తాను ఒక్కడే కాక తన మంత్రివర్గ సహచరులను బిజెపి పాలిత ముఖ్యమంత్రులను కూడా ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు పంపుతున్నారు. గతంలో పని చేసిన ఏ ప్రధాన మంత్రి ఇలా చేయలేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## స్కూల్ ఫీజుల భారం

**తెలంగాణ** రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు ప్రతిసంవత్సరం వారి ఇష్టానుసారంగా స్కూల్ ఫీజులను పెంచుతున్నారు. ప్రస్తుతం మనదేశంలో విద్యావిధానం మొత్తం వ్యాపారంగా మారింది. దీనిపై ప్రభుత్వ నియంత్రణ అనేది లేదు. పిల్లల తల్లిదండ్రులు పనిచేసి సంపాదించే సంపాదన మొత్తంవిద్యకే ఖర్చు చేయాల్సి వస్తోంది. దీనివల్ల దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. తీసుకుంటున్న ఫీజులకు అనుగుణంగానైనా అందరికీ నాణ్యమైన విద్యను అందించడం లేదు. ఎంతసేపు ఎక్కువ మార్కులు, మంచిర్యాంకుల వేటలోనే చదువులు కొనసాగుతున్నాయి. అందువల్ల పిల్లల్లో మానసిక ఒత్తిడి పెరిగి అనారోగ్యానికి గురవుతున్నారు. మరికొంత మంది విద్యార్థులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు అనుసరిస్తోన్న విధానాలే ఇందుకు కారణం.

-కూరపాటి సిరిచందన, లింగంపల్లి, జనగామ జిల్లా

## మహిళా బిల్లును అమలు పరచాలి

**కేంద్ర** ప్రభుత్వం, పార్లమెంట్‌లో మహిళా బిల్లు ఆమోదింపచేయడం శుభసూచకం. అలాగే అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు పెంచాలి. మహిళల అభ్యున్నతే మనదేశానికి రక్షణ. ఈ పార్లమెంట్ ఎలక్షన్ల నుంచే మహిళా రిజర్వేషన్ అమలు పరిస్తే బాగుంటుంది. ప్రధాని మోడీ, రాష్ట్రపతి ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## మెరుగైన వైద్యం అందించాలి

**పేద** ప్రజలందరికి ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో రెండు దశాబ్దాల క్రితమే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారు.ప్రభుత్వం ప్రతిసంవత్సరం దీనికోసం కొన్ని వేల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నా ఆశించినంత ఫలితం రావడం లేదు.ఎందుకంటే తెలంగాణరాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వైద్య సదుపాయాలు ఉండడం లేదు. రోగనిర్ధారణ చేసే సిటీ, ఎమ్ఆర్ఐ, వంటి సౌకర్యాలు లేక ప్రజలు మళ్లీ ప్రైవేట్ హాస్పిటళ్లను ఆశ్రయించాల్సి వస్తోంది. దీన్నే ఆసరాగా తీసుకొని ప్రైవేట్ హాస్పిటల్స్ వారు టెస్టుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులనువసూలు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ సమస్యలన్నీ తెలిసినా కూడా అన్ని పార్టీల రాజకీయ నాయకులందరూ ఉచిత పథకాల పేరుతో ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయమని అడగడం సిగ్గుచేటు. ప్రస్తుతం పెరిగిన వైద్య ఖర్చులకు సామాన్య ప్రజల సంపాదన మొత్తం వైద్యానికే వెచ్చించాల్సి వస్తోంది.

-నేరెళ్ల రవికుమార్, కొండాపూర్, జనగామ జిల్లా

## సర్వేలు చేపట్టాలి

**ఈ** నెల 30న తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు, 2024లో పార్లమెంటు నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం జాతీయ, ప్రాంతీయ, రాజకీయ పార్టీలు ఎవరికివారు సొంత సర్వేలతో మేమే అధికారంలోకి వస్తామని చెప్పుకుంటున్నాయి. కొన్ని ప్రైవేట్ సంస్థలు కూడా కొన్ని పద్ధతుల్లో సర్వేలు నిర్వహిస్తున్నాయి. పల్లె నుండి పట్నం వరకు, గల్లీ నుండి ఢిల్లీ వరకు పంచాయతీ నుండి పార్లమెంటు వరకు జరిగే ఎన్నికల కోసం ఓటర్ మహాశయుల మనోభావాలను మనసులోని ఆలోచనలను అభిప్రాయాలను ప్రజలను అడిగితెలుసుకోవాలి. ప్రజల సర్వేలు అసలు సిసలైన నిజమైన ఎన్నికల సర్వేలుగా పరిగణించాలి. .

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

## విర్రవీగడం మంచిదికాదు

**పెద్ద** సింహాన్ని చిన్న కుందేలు పిల్ల బోల్తా కొట్టిస్తుంది. బావిలో పడి చచ్చేలా చేస్తుంది. బలమైన వారిని ఓడించడానికి వారిని పతనం చేయడానికి కావలసింది బుద్ధి బలమని ఈ కథ నిరూపిస్తుంది. తాము బలమైన వారమని తమ చేతిలో అధికారం ఉన్నదని విర్రవీగుతున్న ప్రభుత్వాలకు కూడా ఏదో ఒకనాడు సింహానికి పట్టిన గతే పడుతుంది. కనుక అధికారంలో ఉన్ననేతలు విర్రవీగడం మంచిది కాదు.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గవర్నర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలి

రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంబించడం సరైనది కాదు. గవర్నర్లు ఆ అలసత్వాన్ని విడనాడాలి. గవర్నర్లు ఈ రకమైన సంస్కృతికి ముగింపుపలకాలి అని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం గమనార్హం. గవర్నర్ల వ్యవహారతీరుపై ఇంత హెచ్చుతీవ్రతతో ఈ రకంగా సుప్రీంకోర్టు ఘాటుగా ప్రతిస్పందించడాన్ని బట్టిచూస్తే ఆయా గవర్నర్ల రాజకీయ వ్యవహారాలను సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా అడుగు ముందుకుపడినట్లుగానే భావించవచ్చు. అందు వలన ఇకనైనను ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది.



జె.జె.సి.పి. బాబూరావు

స్వాతంత్ర్య భారతదేశంలో నాటి నుండి నేటి దాకా కొన్ని రాష్ట్రాల్లోని గవర్నర్లు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించడం తమ ఇష్టారాజ్యాంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనాలు సాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఒక రకంగా సమాంతర ప్రభుత్వాలని నడిపిస్తున్నారు. ఆ విధంగా వ్యవహరించే ఆయా గవర్నర్ల రాజకీయ ఆధిపత్య ధోరణులు ప్రజాస్వామ్యంలో ఏమాత్రం సహేతుకం కావు. అంతిమంగా గవర్నర్ల అప్రజాస్వామిక విధానాలు ప్రజాస్వామ్య మనుగడకు తీవ్ర ప్రతిబంధకాలుగా నిలువనుండడం విచారకరం. ఇలాంటి సంకుచిత పరిస్థితుల్లో గవర్నర్ల విధి విధానాలపై ఆడపాదడపా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. గవర్నర్లు తమ అధికారాన్ని ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు అనేక సందర్భాలలో వెలువెత్తుతూనే ఉన్నాయి. గవర్నర్ వ్యవస్థ రాజ్యాంగబద్ధమైనదే అయినను కూడా ఆయా గవర్నర్లు రాజ్యాంగానికి అతీతంగా ఆయా రాజకీయ పార్టీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలోని కొందరు గవర్నర్లు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ గవర్నర్ పదవికి తీవ్ర కళంకం తీసుకువస్తున్నారు అనే విషయాన్ని సకల ప్రజానీకం అడపాదడపా ఆవేదనను వెలిబుచ్చడాన్ని చాలా సునిశితంగా గమనించవచ్చు. గవర్నర్ల అప్రజాస్వామిక కళంక ఘటనలను పరిశీలిస్తే గతంలో తమిళనాడు రాష్ట్రంలో దాదాపు 20 బిల్లులను గవర్నర్ తొక్కిపెట్టిన క్రమంలో గవర్నర్ ఆర్.ఎన్. రవి, ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ మధ్య ఘర్షణలు మరింతగా చోటు చేసుకున్న పరిణామాలు సంభవించాయి. ఒక దశలో తమిళనాడు అసెంబ్లీ నుండి ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి సభ నుండి అర్థాంతరంగా నిష్క్రమించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చగా మిగిలింది. ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్‌కి, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అలాగే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి, గవర్నర్‌కి మధ్య సఖ్యత కొరవడింది. అదేవిధంగా కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్, తెలంగాణ గవర్నర్ తమిళిసై మొదలైన వారు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో వైరాలు కొని తెచ్చుకుంటున్నారు. ఇలా ఇంకా దేశంలోని అనేక రాష్ట్రాల్లో గవర్నర్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి విధేయులుగా వ్యవహరిస్తుండడం వల్ల తరుచూ వివాదాలు చెలరేగుతున్నాయి. తెలంగాణలో గత సంవత్సరం సెప్టెంబర్ నుండి పెండింగ్‌లో ఉన్న బిల్లుల్ని గవర్నర్ చాలా ఆలస్యంగా ఆమోదిస్తున్న వ్యవహారతీరుపై ఈ యేడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టుజోక్యం చేసుకోవడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ముఖ్యంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై అనుసరిస్తున్న నిరంకుశ అప్రజా



స్వామిక విధానాలని నిరసిస్తూ గతంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ చలో రాజ్‌భవన్‌కి పిలుపునిచ్చి ఏకంగా గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలని నినదిస్తూ పోరుబాట పట్టిన ఘటన ఇంకా తెంగాణ ప్రజల కళ్లముందు కదలాడుతూనే ఉన్నాయి. పంజాబ్ శాసనసభ ఆమోదించిన బిల్లుల్ని గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ ఏకంగా ఏడు కీలక బిల్లులకు ఆమోదం తెలుపకుండా కావాలని కాలయాపన చేస్తున్నారంటూ ఆమ్ ఆద్మీపార్టీ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పటిషన్ దాఖలు చేయగా దీనిపై కేసును విచారించిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని న్యాయమూర్తులు జె.బి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య బెంచ్ విచారణ జరిపిన సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం చాలా తీవ్రంగా స్పందించడాన్ని గమనించవచ్చు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాల నుంచి ఇదే విధమైన పిటిషన్స్ రావడం గమనార్హం. శాసనసభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపడంలో కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్ ఖాన్ ఎడతెగని జాప్యం చేయడం అందరికి విదితమే. ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం విషయంలోనూ ఆయా గవర్నర్లు అనుసరిస్తున్న వైఖరిని ఎత్తిచూపుతూ పశ్చిమబెంగాల్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో ఇప్పటికే పిటిషన్లు దాఖలు చేయడాన్ని సైతం స్పష్టంగా గమనించవచ్చు.ఈ ఘటనలను నిశితంగా పరిశీలిస్తే ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాల తలుపు తట్టేవరకూ గవర్నర్లు ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదుఅని చాలాస్పష్టంగా విదితమవుతుంది. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి మనం ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నాం. ఇలాంటి వ్యవహారాలను గవర్నర్లు, ముఖ్యమంత్రులే పరిష్కరించుకోవాలి. ప్రత్యేకంగా కోర్టుదాకా రావాల్సిన అవసరం ఎందుకొచ్చింది. అని ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ ప్రశ్నించడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. నిజానికి ఆయా గవర్నర్లు కావాలని సమస్యలు సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్నం కానేకావు. పైగా కోర్టులకు రావలసిన అవసరం ఎంత మాత్రం ఉండదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. గవర్నర్లు ప్రజలచేత ఎన్నుకోబడిన వారు కాదు అనేవిషయాన్ని వారు గుర్తెరిగి వ్యవహరిస్తే మంచిది. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తీర్మానాలను లేదా బిల్లులను గవర్నర్లు ఆమోదించి తీరాలి. లేదా సవరణలు అవసరం అని భావించిన పక్షంలో వాటిలో సవరణలను ప్రతిపాదించాలి. కానీ అవేమీ చేయకుండా నెలలతరబడి లేదా అనేక ఏళ్లతరబడి వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో పెడుతూ గవర్నర్లు కాలయాపన చేస్తుండడం ఇటీవలి కాలంలో హెచ్చుమీరుతుంది. ఈరకంగా రాష్ట్రశాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటివిషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంబించడం సరైనది కాదు. గవర్నర్లు ఆ అలసత్వాన్ని విడనాడాలి. గవర్నర్లు ఈ రకమైన సంస్కృతికి ముగింపుపలకాలి అని సుప్రీంకోర్టు ప్రత్యేకంగా పేర్కొనడం గమనార్హం.గవర్నర్ల వ్యవహారతీరుపై ఇంత హెచ్చు తీవ్రతతో ఈ రకంగా సుప్రీంకోర్టు ఘాటుగా ప్రతిస్పందించడాన్ని బట్టిచూస్తే ఆయాగవర్నర్ల రాజకీయ వ్యవహారాలను సమూలంగా ప్రక్షాళనచేసే దిశగా అడుగు ముందుకుపడినట్లుగానే భావించవచ్చు. అందువలన ఇకనైనను ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలి. ●

# బిసిల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం!



సాధం వెంకట్

ఏడ్లు ఎన్ని వచ్చాయన్నది కాదు, వడ్లు ఎన్ని పండయాన్నది లెక్క అన్నచందంగా ఉంది నేటి రాజకీయాల స్థితి. ఏమి చేసాం అన్నది కాదు బుల్లెట్ దిగిందా లేదా అనే పరిస్థితి నెలకొని ఉంది. రెండు రెండ్లు నాలుగు అన్నది ఎంత నిజమో ఈ దేశంలో బిసిలు 65శాతం దాకా ఉన్నది కూడా అంతే నిజం. రాజకీయంగా బిసి వర్గాలను పక్కనెట్టి పాలక కులాలు తమ రాజకీయ ప్రభను వెలిగించుకోవడం ఏ రకమైన సామాజిక న్యాయం? ఏరకమైన సహజ న్యాయం? చట్టబద్ధ న్యాయం బిసిల రాజ్యాధికారం చట్టుబండలు అవుతున్నవేళ బిసిసంఘాల పగటి వేషాలు, ప్రజలకు ఉండే సామాజిక ఆర్థిక వెనుకబాటుతనం శాపంగా మారుతున్నాయి. రాజ్యాధికారం కోసం బిసిలు కులాల సమూహాన్ని ఐక్యం చేయాలి. అధికారం, హక్కులు విధులు మీద చైతన్యం చేయాలి. వార్డు,గ్రామస్థాయి నుంచి రాష్ట్ర కార్యస్థానం దాకా బిసిలకు జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీ, ఓటు విలువ ఒక్కసారి ఓటువేసి వందసార్లు బిసిలు పాలక కులాల కాడ ఎందుకు చేతులు కట్టుకోవాలి? వివిధ వ్యవస్థలతో ప్రజాసంబంధాలు ఎలా ఉండాలి? ఇప్పుడు కల్పిస్తున్న హక్కులు లాక్కుంటే వస్తున్నవే' ఈ అరకొర అవకాశాలు పాలక కులాల వాళ్లు ముఖ్యమంత్రి కావడానికి బిసిలను ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి కల్పించే అవకాశాలే తప్ప మరొకటికాదు. ఎన్నికలే ధ్యేయంగా జిల్లాకు ఒకటి రెండు ఎమ్మెల్యే సీట్లు గెలుపించుకోవడం కోసం దృష్టిపెట్టడం, గెలవటం లేదా సమీప అభ్యర్థులుగా ఓడిపోవడం, బిసిలు గెలవటం కన్నా ఓడించడంలోనే బిసిల రాజకీయంగా చర్చకి వస్తారు. అప్పుడే రాజకీయ భవిష్యత్తు కూడా ఉంటుంది. రాష్ట్రం మొత్తం మీద 5.6లక్షలు ఓట్లు చీల్చడం,బిసిలనినాదం హైలైట్ కావడం కోసం వంద నుండి వెయ్యి నామినేషన్స్ చందాలతో అయినా వేసి, ఆ నామినేషన్స్‌తో రాజ్యాధికారాన్ని దేశం, ప్రపంచస్థాయిలో నిలబెట్టాలి. దానికి గ్రామపంచాయతీ కేంద్రం కావాలి. పగటి వేషాలు వేయని కాన్సీరామలాంటి బిసి నాయకులు నాయకత్వం ఉండాలి. ఐదు శాతం ఉన్న కులాలకు భయపడి 60శాతంటికెట్స్ ఇస్తున్నారు. 60 శాతం ఉన్న బిసిలకు ఐదు నుంచి 15 శాతం చట్ట సభల్లో పాలక కులాలు అవకాశం ఇస్తున్నాయి. ఇది ఉల్టా అయితేనే





వడ్డించే కాడ మనవాళ్లు ఉంటారు. దానికి ఏమి చేద్దాం? ఇప్పుడు చేసే దానికి వెయ్యి రెట్లు చేసినా తక్కువే. తెలంగాణ కల సాకారానికి 65 ఏళ్లు పట్టింది. మూడువేల మంది చనిపోయారు.బిసిల రాజ్యాధికార నినాదాన్ని భోజనాల కాడ, చాయ్ బిస్కెట్స్ ముచ్చటగా చేశారు. ఇదేవిధంగా ఉంటే ఈ కల సాకారానికి వందేళ్లు పట్టినా ఆశ్చర్యం లేదు.బిసిలు 125 కులాలు ఉన్నప్పటికీ ఐదు కులాల్లోనే 95శాతం జనాభా ఉంది. బిసిలలో ఐదారు కులాలు ఐక్యమైనా రాజ్యాధికారం బిసిలదే. కానీ కుర్చీ కాపాడుకునేవాడు, కుర్చీని కోరుకునేవాడు, బిసిలను ఎంబిసిలుగా విడదీసి కుట్రలకు బలవుతున్నారు. బిసిలంటేనే ఐక్యతలేదు.ఎంబిసిలుగా విడదీసే పాలకకులాల మాయలో బిసిలు పడొద్దు. పాలక కులాల సంఖ్య తక్కువ. వాటిని పెంచలేరు. అందువల్ల ఎక్కువఉన్న బిసిలను విడదీసే కుట్రలు పన్నుతున్నారు.స్వామికార్యం పేరుతో స్వకార్యం చేసుకుంటూ వేలాది కోట్లకు అధిపతులు అవుతున్నారు. ముగజీవులైన బిసిలు తాము ఏమీ కోల్పోతున్నామో తెలీకుండా సాంఘిక, సామాజిక, వెనుకబాటుకు గురై ఐక్యత లోపించడంవల్ల నిత్యం మోసానికి గురవుతున్నారు. అన్ని బిసిలు కులాలు ఐక్యంగాఉండి ఎవరు ఎంతో వారికిఅంతా అనే శాస్త్రియ విధానానికి, పవిత్రమైన ఆలోచనకు రావాలి. అలా జరగకపోతే బిసిలు నిరంతరం మోసపోతూనే ఉంటారు. పాలక కులాలు క్యాస్ట్,క్యాష్ ఉన్న కులాలకు ఓటు బ్యాంకు కోసం వాళ్లు ముఖ్యమంత్రి కావడం కోసం ఇలాంటివి చేస్తారు. ఎవరి కులం దామాషాలో వారికి వాటా దక్కనప్పుడు బిసి, ఎంబిసి అనే వైరుధ్యాలు ఎందుకు? ఇతర కులాలకు ఎంపి, ఎమ్మెల్యే టికెట్స్ ఇస్తున్నారంటే ఎవరి మీద సానుభూతితోకాదు. వాళ్ల జనసంఖ్య ఎక్కువ ఉన్నకులాలకు, పాలక కులాలకు ఓటు బ్యాంకుగా మార్చు కునేందుకు వీరి క్యాస్ట్, క్యాష్‌చూసి ఎన్నికల్లో సీట్లు ఇస్తారు. ఇచ్చినా ఎవరికివారి కుల దామాషా దక్కదు. పాలకుల ప్రయోజ నం కోసం మనం విడిపోయి కొట్లాడడం ఎందుకు అనే భావన బిసి మేధావుల్లో ఉంది. దాన్నిబుచిగా చూపించి ఆకులానికి,ఈ కులానికి సీట్లు వచ్చాయని రెచ్చగొడుతుంటారు. తాము ఏమీ కోల్పోతున్నారో తెలియని మూగజీవులు వైరివర్గాలుగా బిసిలు విడిపోవటం వల్ల రాజకీయంగా ఊహించని నష్టం జరుగుతుంది. ప్రజాస్వామ్యం గెలవాలంటే 60 శాతంపైగా ఉన్న బిసిలకు రాజ్యాధికారం దక్కాలి. ●

# ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు

దుంగ జయరాం

సమస్యలకి ఆత్మహత్యే పరిష్కారం అయితే ఏనాడో ఈ భూమిపై మానవ జాతి అంతరించిపోయి ఉండేది. ఆత్మహత్య చేసుకునే వారే కాదు ఆత్మహత్యలను ప్రోత్సహించే వారు కూడా చట్టం దృష్టిలో నేరస్తులే. పుట్టింది పూర్తి ఆయుష్షు వరకు బతకడానికేగాని మధ్యలో ప్రాణం తీసుకోవడానికి కాదు. సమస్యలకు ఎదురెళ్లి పోరాడాలి. కాని ఆత్మహత్య పరిష్కారం కాదు. కానీ ఆత్మహత్యలు ఆగడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం యేటా ప్రపంచవ్యాప్తంగా ఏడు లక్షలకుపైగానే బలవంతంగా వారి ప్రాణాలను తీసుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి గణాంకాలు పరిశీలిస్తే 15-29 ఏళ్ల మధ్య వయస్సుగల వారిలో మరణానికి కారణం ముఖ్యంగా ప్రేమ పెళ్లిళ్లు, చదువులో ఫెయిల్ కావడం, మద్యం మత్తుపదార్థాలకు బానిసకావడం, మోసపోవడం తదితర కారణాలుగా చెప్పొచ్చు. మొత్తం జనాభాలో ప్రతిసంవత్సరం సుమారుగా 1.3శాతం మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలలో 77శాతం అల్ప,మధ్య ఆదాయ దేశాలలో జరుగుతున్నాయి. మిగిలిన 23 శాతం అధిక ఆదాయ దేశాల్లో కొనసాగుతున్నాయి. మనదేశంలో నేషనల్ క్రైమ్‌రికార్డ్సు బ్యూరో ఆత్మహత్యలకు సంబంధించిన వివరాలను విడుదల చేసింది. 2022 ఆగస్టు నెలలో విడుదల చేసిన నివేదిక ప్రకారం మనదేశంలో యేటా ఒక లక్షకుపైగా ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2017 సంవత్సరంలో 1,29,887 మంది, 2018 సంవత్సరంలో 1,34,516 మంది, 2019 సంవత్సరంలో 1,39,123 మంది, 2020 సంవత్సరంలో 1,53,052 మంది, 2021 సంవత్సరంలో 1,64,033 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనిని బట్టి చూస్తే 2021వ సంవత్సరంలో నమోదైన ఆత్మహత్యలు మొదటి సంవత్సరం కంటే 7.2 శాతం ఎక్కువగా ఉంది. రాష్ట్రాలపరంగా చూస్తే అధికంగా ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రంగా మహారాష్ట్ర 22,207 (13.5శాతం) మందితో ప్రథమ స్థానంలో ఉంది. ఆ తరువాత స్థానాలలో తమిళనాడు 18,925 (11.5శాతం) మంది, మధ్యప్రదేశ్ 14,965 (9.1 శాతం) మంది, పశ్చిమ బెంగాల్‌లో 13,500 (8.2శాతం) మంది కర్ణాటకలో 13,056 (8.0 శాతం) మంది ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రాలుగా నిలుస్తున్నాయి. దేశం మొత్తం మీద ఈ ఐదు రాష్ట్రాలలోనే సుమారుగా 50.4 శాతం మంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా నివేదికలు తెలుపుతున్నాయి. మిగిలిన 49.6 శాతం మంది 23 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్నారు. గమనించవలసిన విషయం ఏమిటంటే దేశం మొత్తం మీద జనాభాలో 16.9శాతం మంది ఉత్తరప్రదేశ్‌లోనే ఉన్నారు. కానీ ఆత్మహత్యల శాతం 3.6 శాతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో 4.8శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 4.9 శాతం గుజరాత్‌లో 5.4 శాతం,కేరళలో 5.8శాతం, తెలంగాణలో 6.2 శాతం, మహారాష్ట్రలో 13.5 శాతం మిగిలిన రాష్ట్రాల్లో 19.0శాతంగా నమోదయ్యాయి. మన తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో 8,067 మంది, తెలంగాణలో 10,171 మంది



ఆత్మహత్య చేసుకున్నారు. కేంద్రపాలిత ప్రాంతాల్లో చూస్తే ఢిల్లీలో 2840 మంది ఆత్మహత్యలు చేసుకోవడంతో ప్రథమ స్థానంలో ఉంది. తరువాత పుదుచ్చేరి 504 మందితో తర్వాత స్థానంలో నిలిచింది. ఒక లక్ష మంది జనాభాలో ఎంత మంది ఆత్మహత్య చేసుకున్నారో ఆ సంఖ్యను ఆత్మహత్య రేటుగా పరిగణిస్తారు. దీని ప్రకారం చూసుకుంటే 2021వ సంవత్సరంలో మనదేశంలో ఈ రేటు 12గా ఉంది. అండమాన్ నికోబార్ అత్యధికంగా 39.7గా ఉంది. దాని తరువాత సిక్కిం 39.2, పుదుచ్చేరి 31.8, తెలంగాణ 26.9, కేరళ 26.9 ఆత్మహత్య రేట్లుగా ఉన్నాయి. ఈ రేట్లలో తెలంగాణ 7వస్థానంలో, ఆంధ్రప్రదేశ్‌లో 17వ స్థానంలో ఉన్నాయి. చిట్టచివరి రాష్ట్రంగా బీహార్ 0.7 రేటుతో ఉంది. లింగపరంగా చూస్తే 2021 సంవత్సరంలో 72.5 శాతం మంది పురుషులు, 27.4 శాతం మంది మహిళలున్నారు. ఇదే2020లో తీసుకుంటే పురుషులు 70.9 స్త్రీలు, 29.1 శాతంతో ఉన్నారు. ఎక్కువగా మహిళలు ఆత్మహత్య చేసుకోవడానికి కారణం కట్నకానుకల వేధింపులకు సంబంధించిన సమస్యలే. వయస్సుపరంగా చూస్తే 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్నవారు 34.5 శాతంగా30 నుండి 40సంవత్సరాల మధ్యఉన్నవారు 31.7శాతం ఉన్నారు.ఆ ఆత్మహత్యలకు కారణాలు చూసుకుంటే కుటుంబ సభ్యులతో 33.2శాతం, అనారోగ్య కారణాల వలన 18.6శాతం, మాదకద్రవ్యాలకు బానిస అయిన వారు 6.4 శాతం, వైవాహిక సమస్యలతో 4.8శాతం, ప్రేమకు సంబంధించిన వ్యవహారాలతో 4.6 శాతం దివాలా తీయడం, అప్పులు తీర్చలేనివారు 3.9 శాతం నిరుద్యోగంతో 2.2శాతం, నైపుణ్యం, వృత్తిపరమైన సమస్యలతో 1.6శాతం దగ్గరివారి మరణవేదన భరించలేక 1.2శాతం, పేదరికం వలన 1.1 శాతం, ఆస్తితగాదాల వల్ల 1.1శాతం, పరీక్షలలో తప్పినవారు 1.0శాతం, పరువుపోయిందని 0.5 శాతం, అక్రమ సంబంధాల వలన 0.4 శాతం, సంతానం లేదని 0.2 శాతం కారణాలు తెలియని సమస్యలతో 9.7శాతం, ఇతర సమస్యలతో 9.2 శాతం ఆత్మహత్యలు చేసుకున్నారు. సమస్యలతో బాధపడేవారిని గుర్తించి ముందుగా మిత్రులు, కుటుంబ సభ్యులు ధైర్యం ఇవ్వాలి. తల్లిదండ్రులు వారి పిల్లల చదువులలో ఒత్తిడిపెట్టరాదు. చదువంటే కేవలం ఐఐటిల్లో ఇంజినీర్లు, ఎయిమ్స్‌లో డాక్టర్లే కాదని గుర్తెరగాలి. విద్యార్థుల స్థాయి, ఇష్టాలను బట్టి ఇవి మారుతాయి. కుటుంబ సమస్యలు వచ్చినప్పుడు సమస్య పరిష్కారం కోసం పెద్దవారిని ఆశ్రయించాలి. వేధింపులకు గురవుతున్న మహిళలు ధైర్యంగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలి. ఇప్పుడు చట్టాలు కూడా గట్టిగానే ఉన్నాయి. అనారోగులకు వైద్యులు ధైర్యం చెప్పాలి. మేజర్లయితే ప్రేమికుల వివాహానికి పెద్దలు అడ్డుచెప్పకూడదు. అలాగే విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులు ఎంత కష్టబడి చదివిస్తున్నారో ఆలోచించాలి. మాదకద్రవ్యాలు తీసుకుంటున్న వారిని తల్లిదండ్రులు రేహాబిలిటేషన్ కేంద్రానికి తీసుకువెళ్లి వైద్యం చేయించాలి. సంతానం లేని వారు అనాథ పిల్లల్ని పెంచుకోవాలి. కళాశాలల్లో యూనివర్సిటీలతోపాటుగా సామాన్య ప్రజలకి అవగాహన కలిగించడానికి కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. చివరగా దేనికైనా చావు పరిష్కారం కాదని గుర్తెరగాలి. అప్పుడే ఆత్మహత్యలు లేని ప్రపంచాన్ని చూడగలం.●

14-11Pg5:Layout 1 1/1/02 6:01 AM Page 1



# ఢిల్లీలో మరింత పెరిగిన కాలుష్యం

## ఆ వరుసలోనే మరో రెండు నగరాలు కూడా..



**న్యూఢిల్లీ, నవంబర్ 13:** ఇప్పటికే కాలుష్య కోరల్లో చిక్కుకున్న దేశ రాజధాని ఢిల్లీని దీపావళి వేడుకలు మరింత కష్టాల్లోకి నెట్టాయి. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో కాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. తేలికపాటి వర్షంతో నగరంలో పరిస్థితి కాస్త మెరుగుపడిన విషయం తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి ఢిల్లీ వాసులు దీపావళి సందర్భంగా టపాసులు పేల్చడంతో రాజధాని ప్రాంతంలో మరోసారి దట్టమైన పొగ అలుముకుంది. దీంతో ఎక్యూఐ అత్యంత ప్రమాదకరస్థాయికి పెరిగింది. ఆదివారం రాత్రి ఏకంగా 680కి పెరిగినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, దీపావళి ఎఫెక్ట్‌తో దేశంలోని మరో రెండు నగరాలు కూడా ఢిల్లీ సరసన చేరాయి. ప్రపంచంలోనే 10 అత్యంత కాలుష్య నగరాల జాబితాను స్విస్ గ్రూప్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ తాజాగా విడుదల చేసింది. ఆ జాబితా ప్రకారం ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో దేశరాజధాని ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. ఇక మరో రెండు భారతీయ నగరాలు కూడా టాప్ 10లో నిలిచాయి. దీపావళి కారణంగా పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతా, మహారాష్ట్ర రాజధాని ముంబై నగరాలు కూడా తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్నాయి. సోమవారం ఉదయం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 420గా నమోదైంది. ఇది ప్రమాదకర కేటగిరీ కిందకి వస్తుంది. ఇక ఇదే జాబితాలో ఎయిర్ క్వాలీటి సూచిక 196తో కోల్‌కతా నాలుగో స్థానంలో ఉంది. ఎయిర్ క్వాలిటీ సూచిక 163తో ముంబై 8వ స్థానంలో నిలిచింది. ఎక్యూఐ సూచిక 400 నుంచి 500 మధ్య నమోదైతే వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉన్నట్లు. ఈ స్థాయిలో ఉండే వాయు కాలుష్యం ఆరోగ్యవంతమైన వ్యక్తులపై కూడా ప్రభావం చూపుతుంది. ఇప్పటికే ఏదైనా వ్యాధులతో బాధపడుతున్నవారికి ఇది అత్యంత ప్రమాదకరం. ఎయిర్ క్వాలిటీ సూచిక 150 నుంచి 200 మధ్య నమోదైతే అస్తమా, ఊపిరితిత్తులు, గుండె సమస్యలతో బాధపడుతున్న వారు అస్వస్థతకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఎక్యూఐ 0 నుంచి 50 మధ్య ఉంటే మాత్రమే పరిస్థితులు మెరుగ్గా ఉన్నట్లు. ఇదిలా ఉండగా దేశరాజధానిలో ఈ కాలుష్యం రాజకీయ విమర్శలకు దారితీసింది. ఆప్, బిజెపి ఒకదానిపై ఒకటి ఆరోపణలు చేసుకున్నాయి. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న వేళ ప్రజలు టపాసులు కాల్చేలా బిజెపి నేతలు రెచ్చగొట్టారని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా టపాసులు కాల్చడం కనిపించింది. గాలి నాణ్యత దిగజారి పోకూడదని ఢిల్లీ ప్రజలు కోరుకున్నారు. కానీ ప్రజలు టపాసులు కాల్చేలా బిజెపి రెచ్చగొట్టింది. ఇప్పుడు ఆ పార్టీ నేతల ప్రవర్తనకు ఢిల్లీ మూల్యం చెల్లిస్తోంది. టపాసులు కాల్చకపో యుంటే ఢిల్లీ వాతావరణం శుభ్రంగా ఉండేది అని ఆప్ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆప్ విమర్శలను బిజెపి ఖండించింది. ప్రజలు తక్కువమోతాదు ధ్వని ఉన్న టపాసులు మాత్రమే పేల్చారు. ప్రజలు దీపావళి జరుపుకోవడం పట్ల కాంగ్రెస్‌తో సహా కొన్ని పార్టీలకు ఇబ్బందిగా ఉంది. రెండు రోజుల క్రితం నగరంలో వర్షం కురిసింది. వర్షానికి ముందు వరకు వాయు నాణ్యత సూచీ ఎంతుంది? ఇప్పుడు ఎంతకు చేరింది? అని విమర్శలను తోసిపుచ్చింది. కొద్దిరోజుల క్రితం పోల్చుకుంటే ఎక్యూఐ మెరుగ్గానే ఉన్నట్లు చెప్పింది. గత వారాంతంలో ఢిల్లీలో మోసర్తు వర్షాలు కురవడంతో వాయు నాణ్యత సూచీ కాస్త మెరుగుపడింది. ఆదివారం సాయంత్రం ఎక్యూఐ 218గానే నమోదైంది. కాలుష్య పరిస్థితుల దృష్ట్యా ఢిల్లీలో టపాసులు వినియోగంపై సుప్రీం కోర్టు పూర్తి నిషేధం విధించినప్పటికీ చాలా చోట్ల అర్ధరాత్రి వరకు బాణసంచా మోత మోగింది. దీంతో సోమవారం ఉదయానికి ఢిల్లీలో గాలి నాణ్యత మళ్లీ క్షీణించింది. దాంతో నిషేధాన్ని అమలు చేయడంలో ఢిల్లీ అధికారులు విఫలమయ్యారని నెటిజన్లు దుయ్యబడుతున్నారు.



# కేబినెట్‌లో మార్పులు చేసిన బ్రిటన్ ప్రధాని

## ఇంటీరియర్ మంత్రి సుయెల్లా బ్రేవర్మన్‌పై వేటు

## ఆమె స్థానంలో జేమ్స్ క్లేవర్లీ నియామకం

## కొత్త విదేశాంగమంత్రిగా మాజీ ప్రధాని డేవిడ్ కామెరాన్

**లండన్, నవంబరు 13:** బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఆ దేశ హోమ్‌మంత్రి సెయెల్లా బ్రేవర్మన్‌ను పదవి నుంచి తొలగించారు. కొద్దిరోజుల క్రితం లండన్‌లో పాలస్తీనా మద్దతుదారులు చేపట్టిన ర్యాలీని నియంత్రించడంలో పోలీసుల తీరును విమర్శిస్తూ సుయెల్లా బ్రేవర్మన్ ఒక కథనాన్ని ప్రచురించారు. దీనిపై సర్వత్రా తీవ్ర విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఆమె ఇతరులను రెచ్చగొట్టేలా కథనాన్ని ప్రచురించారని, దానివల్లే పాలస్తీనా మద్దతుదారులు పెద్దఎత్తున లండన్ వీధుల్లోకి వచ్చారని,ఆమెను పదవి నుంచి తొలగించాలని డిమాండ్లు పెరిగాయి. ఈ నేపథ్యంలో బ్రేవర్మన్‌ను మంత్రి పదవి నుంచి తొలగిస్తూ సోమవారం ప్రధాని సునాక్ నిర్ణయం తీసుకున్నారు. బ్రిటన్ కేబినెట్‌లో సుయెల్లా సీనియర్ మంత్రి.గతంలో మాజీ ప్రధాని లిజ్‌ట్రస్ మంత్రివర్గంలోనూ ఆమె పనిచేశారు. అప్పట్లో లిజ్‌ట్రస్ ప్రభుత్వం గందరగోళ సమయాన్ని ఎదుర్కొంటోందని విమర్శలు చేశారు. అదే సమయంలో వలసల అంశంపై అధికారిక పత్రాలకు సంబంధించి నిబంధనలను ఉల్లంఘించినందుకు బాధ్యత వహిస్తూ..ఆమె తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం రిషి సునాక్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఆమెకు మద్దతుగా నిలిచి, ఇంటీరియర్ మంత్రిగా బాధ్యతలు అప్పగించారు. తాజా ఆమె ప్రచురించిన కథనం వివాదాస్పదం కావడంతో మరోసారి పదవి కోల్పోయారు. గతంలో ఆమె వలదారులపై చేసిన విమర్శలు తీవ్ర దుమారం రేపాయి.

**డేవిడ్ కామెరాన్‌కు విదేశాంగ శాఖ:** మరోవైపు, మంత్రివర్గంలో ప్రధాని రిషిసునాక్ కీలక మార్పులు చేశారు. సుయెల్లా బ్రేవర్మన్ స్థానంలో జేమ్స్



క్లేవర్లీకి హోంమంత్రిత్వ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు ఆయన విదేశాంగ మంత్రిగా ఉన్నారు. ఇక, విదేశాంగ శాఖ బాధ్యతలను మాజీ ప్రధాని డేవిడ్ కామెరాన్‌కు అప్పగించారు. కాగా.. ఓ మాజీ ప్రధాని, చట్టపసభల్లో లేని నేతకు ఇలా మంత్రివర్గంలో స్థానం కల్పించడం యుకె రాజకీయాల్లో అరుదైన సందర్భంగా, త్వరలోనే ఆయనను ఎగువ నామినేట్ చేయనున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం వెల్లడించింది. కామెరాన్ 2010 నుంచి 2016 వరకు బ్రిటన్ ప్రధానిగా వ్యవహరించిన విషయం తెలిసిందే.

# హామాస్ కమాండర్ అహ్మద్ సియామ్ హాతం



**గాజా,నవంబరు 13 :**గాజా ఆస్పత్రిలో వెయ్యి మందిని బందీచేసి హామాస్ ఉగ్రవాది, కమాండర్ అహ్మద్ సియామ్ హతమయ్యారు.ఫైటర్ జెట్ దాడిలో అతను ప్రాణాలు కోల్పోయినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. గాజాలో ఉన్న ప్రజలు తరలింపు ప్రక్రియను అహ్మద్ సియామ్ అడ్డుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ దళాలు పేర్కొన్నాయి. హామాస్ సీనియర్ కమాండర్ అహ్మద్ సియామ్‌ను హతమార్చినట్లు ఇజ్రయెల్ మిలిటరీ తెలిపింది. అయితే అతను సుమారు వెయ్యి మంది వ్యక్తుల్ని గాజా ఆస్రత్రిలో బంధించినట్లు తెలుస్తోంద. గాజాలో ఉన్న ప్రజల తరలింపు ప్రక్రియను అహ్మద్ సియామ్ అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ డిఫెన్స్ దళాలు పేర్కొన్నాయి. రంతిసి ఆస్పనరతిలో బందీలను దాచిపెట్టినట్లు ఐడీఎఫ్ తెలిపింది. హామాస్‌కు చెందిన నాసిర్ రద్వాన్ కంపెనీ కమాండరే అహ్మద్ సియామ్. గాజా సిటీలో ఉన్న అల్ బురాక్ స్కూల్‌లో దాచుకున్న సమయంలో జరిగిన ఫైటర్‌జెట్ దాడిలో సియామ్ హతమయ్యాడు. అతనితో పాటు హామాస్ ఆపరేటివ్స్ కూడా ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. షిన్ బెట్,మిలటరీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఐడీఎఫ్ ఆ దాడి చేసినట్లు తెలుస్తోంది. ద గివాటీ బ్రిగేడ్ టూప్స్ ఫైటర్ జెట్‌ను ఆపరేట్ చేశాయి.హామాస్ ఉగ్రవాదులు నక్కి ఉన్న ప్రాంతాన్ని పేల్చేశాయి.

## బందీల విడుదలకు హామాస్‌తో ఒప్పందానికి ఇజ్రాయెల్ ఓకే?



**జేరూసలెం,నవంబరు 13 :** హామాస్‌తో పోరు వేళ..బందీల విడుదలకోసం ఇజ్రాయెల్ ఒప్పందం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాటలను బట్టి ఈ విషయం వెల్లడవుతుంది. ఇజ్రాయెల్–హామాస్ మధ్య భీకర పోరు జరుగుతోంది. దాంతో గాజా పౌరుల బతుకు ఛిద్రమవుతోంది. ఇదే సమయంలో అంతర్జాతీయంగా పలు దేశాలు కాల్పుల విరమణ కోసం డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బందీలను విడిపించుకునేందుకు ఇజ్రాయెల్ కాస్త పట్టు సడలిస్తోందా? బందీల కోసం హామాస్‌తో ఒప్పందం దిశగా అడుగులు వేస్తోందా? అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒప్పందం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు సూచనప్రాయంగా వెల్లడించడమే ఇందుకు కారణం. బెంజమిన్ యూఎస్ మీడియాతో మాట్లాడుతూ. మేం ఆ ఒప్పందం చేసుకుంటాం. ఈ ఒప్పందం చేసుకుంటామంటూ ఎన్నో ఉహాగానాలు వినిపించాయి. కానీ మేం గాజలో భూతల దాడులు ప్రారంభించిన కొద్దిసేపటికే అంతా మారిపోయిందు్ణ అని వ్యాఖ్యానించారు. అయితే బందీలను విడిపించుకోవడానికి ఏదైనా ఒప్పందం జరిగే అవకాశం ఉంటుందా..? అని ప్రశ్నించగా.. ఉండొచ్చు్ణ అని ప్రధాని బదులిచ్చారు. దాని గురించి వివరాలు వెల్లడించడానికి మాత్రం నిరాకరించారు. నేను దాని గురించి ఎంత తక్కువ మాట్లాడినే.. అది కార్యరూపం దాల్చడానికి అన్ని అవకాశాలు ఉంటాయ్ణు అని తెలిపారు. అలాగే బందీలు విడుదల కాకుండా గాజాలో కాల్పుల విరమణ ఉండదని నెతన్యాహు స్పష్టం చేస్తున్నారు. హామాస్ చెరలో ఉన్నవారిని విడిపించేందుకు వీలైనన్నీ ప్రయత్నాలు చేస్తామని వెల్లడించారు. మరోవైపు..బందీల విడుదల కోసం సంప్రదింపులు జరుగుతున్నాయని,వాటి గురించి బయటకు ఎంత తక్కువగా చెప్తే, అంత మంచిదని శ్వేతసౌధ ప్రతినిధి జూన్ కిర్బీ అన్నారు. ఉత్తర గాజాలో ఉన్న పలు ఆసుపనరతులను ఐడీఎఫ్ దళాలు చుట్టుముట్టాయి.వీటిలో గాజాలో అతి పెద్దదైన ఆల్–షిపా, రెండో అతిపెద్దదైన ఆల్ ఖుద్స్ ఉన్నాయి. దీంతో ఆసుపత్రుల్లో వైద్యపరికరాలు, మందులసరఫరా కష్టతరం అవుతోంది. గాజా ప్రధాన ఆసుపరతి ఆల్ షిపా వద్ద భీకరంగా పోరు జరుగుతోంది. మరో పక్క తాము 20 మంది హామాస్ ఉగ్రవాదుల్ని బంధించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. దర్యాప్తు నిమిత్తం వారిని ఇజ్రాయె్ తరలించినటులన పేర్కొంది. భూతల దాడుల వల్ల తాము 44 మంది సైనికులన కోల్పోయినట్లు వెల్లడించింది.



# కాంగ్రెస్ పతనానికి కౌంట్‌డౌన్ షురూ

## ముంగేలి ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోడీ

**రాయ్‌పూర్, నవంబరు 13:** చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. తొలి దశ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అంతం ఖాయమైందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 17న మలి విడత పోలింగ్‌కు ముందు సోమవారం ముంగేలిలో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. కాంగ్రెస్ దౌర్భాగ్య పాలనకు చత్తీస్‌గఢ్ ప్రజలు చరమ గీతం పాడనున్నారని చెప్పారు. ఐదేళ్ల పాటు మిమ్మల్ని దోచుకున్న కాంగ్రెస్ పాలకులను సాగనంపే సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీని ప్రజలు ఇక ఎంతమాత్రం కోరుకోవడంలేదు. చత్తీస్‌గఢ్ సిఎం భూపేష్ బఘేల్ రాష్ట్రంలో అవినీతి పాలనతో కోట్లు దండుకున్నారని దుయ్యబట్టారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అవినీతి నేతలపై చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. చత్తీస్‌గఢ్ సిఎం తన నియోజకవర్గంలో ఓడిపోతారని మీడియా మిత్రులు తనకు చెప్పారని వివరించారు. మహదేవ్ బెట్టింగ్ యాప్ స్కామ్‌లో కాంగ్రెస్ నేతలకు సంబంధం ఉందని ప్రధాని మోడీ ఆరోపించారు. మహదేవ్ యాప్ స్కామ్‌లో రూ. 508 కోట్ల అవినీతి జరిగిందని, కేసులో పెద్ద మొత్తంలో నగదును దర్యాప్తు సంస్థలు స్వాధీనం చేసుకున్నాయని చెప్పారు. చత్తీస్‌గఢ్ సిఎంకు అత్యంత సన్నిహితుడు ఈ కేసులో జైలులో ఉన్నారని గుర్తు చేశారు. ఈ స్కామ్‌లో సిఎంకు ఎంత డబ్బు ముట్టింది, పార్టీ నేతలు ఎంత తీసుకున్నారు, ఢిల్లీకి ఎంత డబ్బు చేరిందనే వివరాలను కాంగ్రెస్ వెల్లడించాలని ప్రధాని మోడీ డిమాండ్ చేశారు.

# భారత్ విద్యార్థుల చూపు అమెరికా వైపే

## 35 శాతానికి పెరిగిన ప్రవేశాలు!



**లండన్, నవంబరు 13:** ఓపెన్ డోర్స్ నివేదిక ప్రకారం.. 2022–23 విద్యా సంవత్సరానికి అమెరికా యూనివర్సిటీల్లో చేరిన అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 12 శాతం పెరిగింది. అమెరికా యూనివర్సిటీల్లో ఉన్నత చదువుల కోసం విదేశీ విద్యార్థుల తాకిడి పెరుగుతోంది. తాజాగా అది కరోనా మహమ్మారి మునుపటి స్థితికి చేరుకున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఓపెన్ డోర్స్ అనే స్వచ్ఛంద సంస్థ గణాంకాల ప్రకారం 2022–23 విద్యా సంవత్సరానికి అమెరికా యూనివర్సిటీల్లో చేరిన అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 12 శాతం పెరిగింది. గత 40 యేళ్లలో ఈ స్థాయిలో పెరగడం ఇదే గరిష్టం. ఈ యేడాది విదేశీ విద్యార్థుల్లో భారత్ నుంచి వచ్చిన వారిలో 35 శాతం పెరుగుదల కనిపించడం గమనార్హం.

**భారత్ నుంచి భారీగా:** అమెరికా యూనివర్సిటీల్లో నమోదు చేసుకున్న విదేశీ విద్యార్థుల్లో చైనా అగ్రస్థానంలో కొనసాగుతోంది. చైనా నుంచి దాదాపు 2.9లక్షల మంది (27 శాతం) నమోదు చేసుకోగా రెండో స్థానంలో ఉన్న భారత్ నుంచి 2,69.000మంది (25 శాతం) అమెరికాలో ఉన్నత చదువుల కోసం వివిధ యూనివర్సిటీల్లో నమోదు చేసుకున్నారు. ఈ రెండు దేశాల నుంచే 53శాతం మంది ఉంటున్నారు. భారత్ నుంచి యేటా ఈ సంఖ్య క్రమంగా పెరుగుతుండగా.. చైనా నుంచి గత మూడేళ్లుగా తగ్గుముఖం పట్టినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. చైనా, భారత్‌ల తర్వాత దక్షిణ కొరియా, కెనడా, వియత్నాం, తైవాన్, నైజీరియా దేశాలు ఉన్నాయి. ఈ యేడాది మాత్రం బంగ్లాదేశ్ (28 శాతం), కొలంబియా, ఘనా (32శాతం), భారత్ (35శాతం), ఇటలీ,నేపాల్ (28శాతం), పాకిస్థాన్ (16శాతం), స్పెయిన్ నుంచి అమెరికా బాట పట్టిన విద్యార్థుల్లో భారీ పెరుగుదల కనిపించింది. అమెరికా గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో విదేశీ విద్యార్థులు ఎక్కువగా సైన్స్, టెక్నాలజీ, బిజినెస్ విభాగాల్లోనే నమోదు చేసుకుంటున్నారు. కొంతకాలంగా ఈ ప్రోగ్రామ్‌లలో 21 శాతం పెరుగుదల కనిపించగా. అండర్‌గ్రాడ్యుయేట్లలో ఒకశాతం పెరిగింది. గణితం, కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రామ్‌లలో చాలా పురోగతి కనిపిస్తోంది.ఈ తర్వాత ఇంజినీరింగ్, బిజినెస్ విభాగాలు ఉన్నాయి.ఇక అంతర్జాతీయ విద్యార్థులకు గమ్యస్థానంగా ఉన్న ఇలినోయ్, టెక్సాస్, మిషిగాన్‌లు సహా 24రాష్ట్రాల్లో చైనా కంటే భారతీయ విద్యార్థులే అధికంగా ఉండటం విశేషం.

కొవిడ్‌కంటే ముందు (2018)లో అమెరికా ఉన్నత విద్య కోసం నమోదు చేసుకునే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య (2015–16 నుంచి) యేటా సుమారు 11 లక్షలుగా ఉంటోంది. కొవిడ్ తర్వాత రెండేళ్లపాటు ఈ సంఖ్య తగ్గింది. తాజాగా క్రమంగా పెరుగుతూ ఈ యేడాది మళ్లీ 11 లక్షలకు చేరవయ్యింది. ఇలా విదేశీ విద్యార్థులను గణనీయంగా ఆకర్షిస్తున్నప్పటికీ.. స్థానిక విద్యార్థులను రప్పించడంలో అమెరికా ఉన్నత విద్యాసంస్థలు కష్టాలు పడుతున్నట్లు నివేదికలు చెబుతుండటం విశేషం. ఇలా విదేశాల్లో ఉన్నత చదువు కోసం ప్రయత్నించే అంతార్జాతీయ విద్యార్థులకు గత వందేళ్లుగా 'అమెరికా'నే గమ్యస్థానంగా ఉందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సిఇఒ అల్లాన్ ఇ.గుడ్‌మ్యాన్ పేర్కొన్నారు. విద్య విషయంలో భారత్‌తో అమెరికా బలమైన భాగస్వామ్యం కలిగి ఉందని.. ఇది మరింత బలోపేతం అవుతోందని విదేశాంగ శాఖ విద్యవిభాగానికి చెందిన మారియిఎన్ అభిప్రాయపడ్డారు.

# 'ఇక ప్రపంచం మౌనంగా ఉండదు'..

## గాజా ఆస్పత్రి పరిస్థితులపై డబ్ల్యూహెచ్ఒ ఆవేదన



**గాజా,నవంబరు 13 :** ఇజ్రాయెల్ –హామాస్ పోరు కారణంగా గాజాలోని ఆల్–షిఫా ఆస్పత్రిలో నెలకొన్న భయానక పరిస్థితులపై డబ్ల్యూహెచ్‌వో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని అత్యంత పిలుపునిచ్చింది. హామాస్ నెట్‌వర్క్ లక్ష్యంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న భీకర భూతల పోరులో గాజాలోని అతి పెద్ద ఆస్పత్రి అల్‌షిఫా వద్ద హృదయ విదారక పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఆస్పత్రి అల్‌షిఫా వద్ద హృదయ విదారక పరిస్థితులు నెలకొన్నాయి.ఈ ఆస్పత్రి కింద హామాస్ ప్రధాన కమాండ్ సెంటర్ ఉందని అనుమానిస్తున్నా ఇజ్రాయెల్ దళాలు చుట్టుముట్టాయి. దీంతో ఈ హాస్పిటల్‌లో విద్యుత్ సరఫరా ఆగిపోయింది. వైద్యపరికారాలు, మందుల సరఫరాకు కూడా తీవ్ర ఆటంకం ఏర్పడంతో రోగుల ప్రాణాలు కోల్పోతూన్నరు. ఈ పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం. వ్యక్తం చేసింది. ఇక ప్రపంచం మౌనంగా ఉండబోదని.. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని అత్యవసర పిలుపు నిచ్చింది. గాజాలోని అల్–షిఫా ఆస్పత్రి ఆరోగ్య నిపుణులను సప్రదించగలిగాం.అక్కడ పరిస్థితులు ప్రమాదకరంగా భయంకరంగా ఉన్నాయి. మూడు రోజులుగా విద్యుత్, నీటి సరఫరా లేదు. ఇంటర్నెట్ కనెక్షన్ కూడా అంతంత మాత్రంగానే ఉంది. దీనివల్ల ఆ ఆస్పత్రికి మేం అత్యవసర సాయం అందించలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో నిరంతరంగా కొనసాగుతున్న కాల్పులు, బాంబు దాడులు ఇప్పటికే సంక్లిష్టంగా ఉన్నపరిసితులను మరింత తీవ్రం చేశాయి. రోగుల మరణాలు గణనీయంగా పెరుగుతుండటం విచారకరం. ప్రస్తుతం ఆ ఆస్పనరతి.. ఎలాంటి వైద్యసేవలు అందంచలేకపోతుంది. ప్రజలకు సరక్షిత ప్రాంతాలుగా ఉండాల్సిన ఆస్పత్రుల్లో మరణాలు నిరాశ, నిస్పృహాలతతో కూడిన దృశ్యాలు కన్పిస్తున్నాయి. ఇక, ఈ ప్రపంచ మౌనంగా ఉండదు. కాల్పుల విరమణ.. తక్షణమే జరగాలి అని డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్ ఆధానమ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హామాస్ సొరంగాలను లక్ష్యయంగా చేసుకుని ఉత్తర గాజాలో చాలా దూరం చొచ్చుకొచ్చిన ఇజ్రాయెల్ దళాలు భీకర దడులు కొనసాగిస్తున్నాయి. ఐరాస మానవతా సంస్థ గణాంకాల ప్రకారం ఈ ప్రాంతంలోని 36 ఆస్పత్రుల్లో 20 హాస్పిటళ్లు ఇప్పుడుపనిచేయడం లేదు. మరోవైపు, నిరంతరంగా సాగుతున్న బాంబు దాడులతో ఉత్తర గాజాలో చాలామంది అల్‌షిఫా ఆసుపత్రి వద్ద ఆశ్రయం పొందుతూన్నారు. ఇప్పుడు ఆ ప్రాంతాన్ని ఐడీఎఫ్ చుట్టు ముట్టడంతో అనేకమంది సామాన్యపౌరులు అందులో చిక్కుకు పోయారని అంతర్జాతీయ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయతే, ఈ ఆస్పనరతిని హామాస్ తమ రక్షణ కవచంగా వాడుకుంటోందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది.

## తమిళనాడులోని ఆ ఏడు గ్రామాల్లో.. నిశ్శబ్ద దీపావళి



**చెన్నై,నవంబర్ 13:** తమిళనాడుఈ రోడ్‌లోని ఏడు గ్రామాల్లో ఏటా 'నిశ్శబ్ద' దీపావళి చేసుకుంటారు. దీపావళి పర్వదినంవేళ దివ్వెల వెలుగు లేకాదు. బాణసంచా మోత కూడా సాధారణమే కానీ తమిళనాడు ఈరోడ్ జిల్లాలోని ఆ ఏడు గ్రామాల్లో మాత్రం ఈ పండగను నిశ్శబ్దం చేసుకుంటారు. కేవలం దీపాలకే పరిమితమవుతారు. కారణం ఆ పల్లెలకు సమీపంలో ఓ పక్షుల సంరక్షణకేంద్రం ఉండటమే. దేశవిదేశాల నుంచి వలస వచ్చేవేలాది పక్షులు టపాలసుల శబ్దంతో ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందకు ఈజాగ్రత్తలు తీసుకుంటారు. దాదాపు 22 ఏళ్ల నుంచి ఈ పద్ధతినే పాటిస్తున్నారట. ఈ రోడు జిల్లాలోని సెల్లప్పంపాళయం, వడముగమ్ వెల్లోడ్, సెమ్మదంపాలయం, కరుక్కనకట్టు వాలాసు పుంగపొడి తదితర ఏడు గ్రామాలు ఈ రోడ్ జిల్లాలోని వెల్లోడ్ పక్షుల సంరక్షణ కేంద్రానికి సమీపంలో ఉంటాయి. అయితే .. అక్టోబరు నుంచి జనవరి మధ్యకాలంలో విదేశానికి చెందిన వేలాదిపక్షులు ఈ కేంద్రానికి వలసవచ్చి గుడ్డు పెట్టి పొదుగుతాయి. ఈ నేపథ్యంలో పక్షులకు అనువైన వాతావరణం కల్పించేందకు, వాటిని భయపెట్టకుండా ఉండేందకుగానూ పక్షుల కేంద్రానికి చుట్టుపక్కల నివసించే 900లకు పైగా కుటుంబాలు బాణసంచా పెల్చొద్దని నిర్ణయం తీసుకున్నాయి. గత 22 ఏళ్లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నాయి.దీపావళి పండుగ సందర్భంగా ఇక్కడ కుటుంబాలు తమ పిల్లలకు నూతనవస్త్రాలు కొనివ్వడమే గాకుండా. టపాకాయలకు బదులు కాకరపువ్వొత్తుల వంటివి మాత్రమే కాల్చేందుకు అనుమతిస్తాయని ఓ వార్తాసంస్త తెలిపింది. ఈ ఏడాది కూడా ఇక్కడి గ్రామస్థులు తమదైన రీతిలో దీపావళిని ఆనందంగా చేసుకుని తమ నిశ్శబ్ద సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది. దీంతో ఈ రెండు రోజుల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు నమోదు కాలేదని చెప్పింది.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల జిఒలో నిబంధనలు సడలించండి

## డిప్యూటీ సిఎం కొట్టుసత్యనారాయణకు తాడేపల్లిగూడెం జర్నలిస్టుల వినతి



**తాడేపల్లిగూడెం,నవంబర్13,ప్రభాతవార్త**

జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల జీవోలో తగిన మార్పులు చేయాలని తాడేపల్లిగూడెంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ కు విజ్ఞప్తి చేసారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయనను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేసారు. ఏపీయూడబ్ల్యూజే, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా ఇటీవల జర్నలిస్టులకు 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించడం పట్ల డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ కు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించడం జరిగింది. అక్రిడిటేషన్ నిబంధనలో సడలింపులు ఇవ్వాలని, జర్నలిస్టు పేరు మీద గాని, అతని భార్య పేరు మీద గాని ఆస్తి ఉంటే ఇంటి స్థలం రాదనే షరతును తీసివేయాలని, 60-40 నిష్పత్తిలో కాకుండా నామమాత్రపు ధరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ కు విన్నవించడం జరిగింది. ఈ మేరకు రెండు రోజులు క్రితం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి కి రాసిన లేఖ ప్రతిని డిప్యూటీ సీఎం కొట్టుకు అందజేసారు. దీనిపై ఆయన స్పందిస్తూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు వచ్చేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాలో కూడా పెడధోరణులు పెరిగిపోయాయని, ఎమ్మెల్యేలు, ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలతో బురద జల్లడమే కొన్ని మీడియా సంస్థలు పనిగా పెట్టుకున్నాయని, ఇది ఎంతమాత్రం తగదన్నారు. ఇటువంటి మీడియా సంస్థల వలన మీడియా విశ్వసనీయత కోల్పోయిందని, ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అయినప్పటికీ అర్హులైన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేసారు.

# కేదార గౌరీ వ్రతానికి కదలి వచ్చిన భక్తులు మహిళల మనోభావాలకు గుర్తింపు

**శ్రీకాళహస్తి,నవంబర్ 13 ప్రభాతవార్త**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పవిత్రమైన కేదార గౌరీ వ్రతానికి సోమవారం మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. అంతేకాక వ్రతం సోమవారం రావటంతో మహిళా భక్తులకు వరంగా మారింది, ఆలయాధికారులు ముందుజాగ్రత్తగా రాయల వారి మండపంలో ఏర్పాట్లు చేసారు. పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు కదలి తరంగాల్లా కదలి వచ్చారు. మొదటి పూజలు ఉదయం 7గంటలకే ప్రారంభించారు. ఆలయాధికారి కె వి సాగర్‌బాబు దంపతులు, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు హాజరయ్యారు.

**6వేల మంది వ్రత పూజలు:** ఈ సామూహిక కార్యక్రమాలకు సుమారు 6వేల మంది మహిళలు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చారు. వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా గతానుభవం ఉన్న ఎఇఒ ఏకే ధనపాల్ చక్కటి ప్రణాళికను రూపకల్పన చేసి ఆచరింపజేసారు. అమ్మవారి అలంకరణ అదరిపోయే విధంగా తీర్చి దిద్దారు. ఆలయ పౌరోహితులు, వేదపండితులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. దేవస్థానం ఏర్పాట్లను మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఆదివారం సాయంత్రం నుంచే ఆలయంలో మహిళలు నోములు నోచుకోవటం కనబడింది. అయితే అధికారులు ' మహిళల మనోభావాలను గుర్తించి అమ్మవారి వద్ద ప్రసాదాలు సమర్పించటానికి' అనుమతించి మన్ననలను పొందారు. అంతేకాక సోమవారం మహిళలు తట్టలు పట్టుకొని రాగా వారిని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఒ వికె సాగర్‌బాబులు ఆహ్వానించారు.

**20 ఏళ్ళ నుంచి సామూహిక వ్రతం:** ప్రతి ఏడాది వేలాది మంది మహిళలతో నిర్వహించే కేదార గౌరీ



విశేషాలంకరణలో అమ్మవారు

వ్రతాన్ని ఆలయంలో సుమారు 20 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నారు. గతంలో పట్టణానికి చెందిన మహిళలు, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు నోమునోచుకోవటానికి ఆలయానికి వచ్చే వారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయం ఎదుట అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి పసుపు దారాల్ని కట్టుకునే వారు. కాని మహిళా భక్తుల సంఖ్య పెరగటంతో ఈ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించాలని గతంలో ఉన్న ధర్మకర్తల మండలి చైర్మెన్ కొండుగారి శ్రీరామమూర్తి హయాంలో సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని సామూహికంగా నిర్వహించుటకు ప్రారంభించారు

**గ్రామాల నుంచి తరలి వచ్చిన మహిళా భక్తులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహిళలకు సంబంధించిన ఉత్సవం ' కేదారగౌరీ వ్రతం' ఈ వ్రతానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మందిభక్తులు వస్తారు. దీనికి గాను ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేసే వారు. ఏ ఏడాది ఏడాది మహిళా భక్తుల సంఖ్య పెరుగుతుంది. వచ్చిన కొందరు మహిళా భక్తులు ఆలయంలోనే ఎక్కడ బడితే అక్కడ ఏకాంతంగా కూర్చొని నోములు నోచుకున్నారు. అమ్మవారి ఆలయం వద్ద తట్టలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాటు చేసిన సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని మహిళలు ఆచరించి ఆలయ ఆవరణలో భక్తి భావాన్ని పునీతం చేసారు. వ్రతానికి సంబంధించి ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వినిపించగా ఆలయ అభిషేక గురుకుల్ రాజేష్ గురుకుల్ పూజలు నిర్వహించగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్, పూజలు జరిపారు. ఏర్పాట్లును ఆలయ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఒలు ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

# తాడేపల్లిగూడెంలో 23 కేజీల గంజాయి స్వాధీనం - ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**తాడేపల్లిగూడెం,నవంబర్13,ప్రభాతవార్త**

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో పోలీసులు 23 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని దానిని కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసారు. దీనికి సంబంధించి పట్టణ ఎస్.ఐ. కె.సుధాకర్ రెడ్డి సోమవారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా ఎస్.పి. యు.రవిప్రకాష్, తాడేపల్లిగూడెం డిఎస్పీ శరత్ రాజ్‌కుమార్‌ల ఆదేశాలతో టౌన్ సి.ఐ. ఎస్.ఎస్.వి.నాగరాజు కు వచ్చిన పక్కా సమాచారం మేరకు ఈ దాడి నిర్వహించారు. పట్టణ శివారున ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఆదివారం గంజాయి కలిగి అక్కడ తచ్చాడుతున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి తరలిస్తున్న షేక్ అక్బర్, ఒరుగంటి షాలేంరాజు అనే ఇద్దరు యువకులను గంజాయితో పట్టుకున్నారు. వారి నుంచి 23 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టుకు హాజరుపరచనున్నారు.

మత్తు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, తమ జీవితాలను సన్మార్గంలో తీర్చిదిద్దుకోవలసిన గురుతరమైన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ దాడిలో మరొక టౌన్ ఎస్.ఐ. గరగ జ్యోతిప్రసాద్, హెడ కానిస్టేబుల్ జి.శ్రీను, కానిస్టేబుల్స్ సి. శ్రీనివాసరావు, కె.రాజు, కె.మహేష్ లు ఉన్నారు.



# మొదటిఘాట్‌లో కొండను ఢీకొన్న కారు

**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలనుండి తిరుపతికి వెళుతున్న కారు అదుపుతప్పి మొదటిఘాట్‌లో చివరిమలుపు వద్ద గోడను ఢీకొంది. కారుడ్రైవర్ అతివేగం, అజాగ్రత్తకారణంగా జరిగిన ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురు తమిళనాడు భక్తులకి స్వల్పగాయాలయ్యాయి.

ప్రమాదం జరగడంతో ఘాట్‌లో ట్రాఫిక్ స్తంభించింది. క్షతగాత్రులను టిటిడి విజిలెన్స్ సిబ్బంది స్విమ్స్‌కు తరలించారు.

## కార్తీక శుద్ధ విదియ గాజుల అలంకారం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 13, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో 15న బుధవారం అమ్మవారికి గాజుల అలంకార వేడుక అత్యంత వైభవముగా నిర్వహించుటకు వైదిక కమిటి నిర్ణయించినందున శ్రీ అమ్మవారితో సహా ఆలయ ప్రాంగణము గాజుల అలంకారము వేడుక దీక్షాపూర్వకముగా నిర్వహించ బడుతుందని డిప్యూటీ కలెక్టర్ అండ్ ఆలయ ఈవో కెఎస్ రామారావు, ఏఈవో పి.చంద్రశేఖర్‌లు తెలిపారు.

# సీమలో రైల్వే డబ్లింగ్ పనులు పలు రైళ్ల రద్దు, మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 13 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని గుంటూరు-గుంతకల్లుల మధ్యడబ్లింగ్ రైలు మార్గం పనులు జరుగుతున్నందున, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ డోన్-నంద్యాల సెక్షన్‌లో తిరిగే పలు రైళ్ల రాకపోకలను రద్దు చేయడం తోపాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. డోన్-నంద్యాల సెక్షన్, డోన్-మల్కాపురం స్టేషన్‌ల మధ్య 12.84 కిలోమీటర్ల డబుల్ లైన్ రైలు మార్గం పనులను ఈ నెల 18 నుంచి 21 వరకు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించే ఈ ప్రీ-ఇంటర్ లాకింగ్, నాన్-ఇంటర్ లాకింగ్ సాంకేతిక పనుల ద్వారా నూతనంగానిర్మించిన ఈ డబుల్ లైన్ రైలు వర్గాన్ని రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయనున్నారు. గుంటూరు- కాచిగూడ-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 17251/52, హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329, మచిలీపట్నం నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

**ఈ నెల 19 న ఉంచి 21 వరకు రద్దు చేసి రైళ్లు :** గుంతకల్లు-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్ 07288 ప్రత్యేక ఎక్స ప్రెస్, డోన్-గుత్తి-డోన్‌ల మధ్య తిరిగే నెంబర్07289/90, డోన్-కర్నూలుల మ ధ్య తిరిగే నెంబర్ 07291, కర్నూలు-నంద్యాల-కర్నూలుల మధ్య తిరిగే నెంబర్ 07499/98, కర్నూలు-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07292, గుంటూరు- సికింద్రాబాద్-గుంటూరుల మ ధ్య తిరిగే నెంబర్ 17253/54, విజయవాడ-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 17330, గుంటూరు-డోన్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 18228/27, ఈ నెల 19న మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశారు.

**దారి మళ్లించిన రైళ్లు :** మచిలీపట్నం నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 17211, ఈ నెల 21న యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17212 కొండవీడు ఎక్స ప్రెస్ రైలు సర్వీసులను నంద్యాల, ఎర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్, ధర్మవరం మీదుగా మళ్లించారు. ఈ నెల 18, 21 తేదీల్లో రేణిగుంట నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 00761, ఈ నెల 19న, హజరత్ నిజాముద్దీన్ నుంచి రేణిగుంటకు బయల్దేరే 00762 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రేణిగుంట, గూడూరు, విజయవాడ, వరంగల్లు మీదుగా మళ్లించారు. యశ్వంతపూర్ నుంచి పూరి వెళ్లే నెంబర్ 22884 పూరి వీక్లీ గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్‌ను, ఎర్రగుంట్ల, గుత్తి ఫోర్ట్‌ల మీదుగా మళ్లించారు.

# పెట్రోలు పోసుకుని మహిళ ఆత్మహత్య

## కాపాడబోయిన భర్త మృతి, కుమారుడికి గాయాలు

### - పరామర్శించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కొత్తపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :** దీపావళి పండుగ వేళ అంతా ఆనందంలో ఉండగా ఆ ఇంట్లో మాత్రం విషాదం. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం అవిడి కట్లమ్మ కాలనీలో ఆదివారం రాత్రి పెదపూడి మంగాదేవి (42) అనే మహిళ పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఆమెతో పాటు కాపాడేందుకు ప్రయత్నం చేసిన భర్త ఆదినారాయణ మృతి చెందారు. కుమారుడు ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదినారాయణ సోమవారం మృతి చెందాడు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమని తెలుస్తోంది. స్థానికంగా వీరు లూజు పెట్రోల్ అమ్ముతారని స్థానికులు చెబుతున్నారు. కొత్తపేట ఎస్సై వి.మణికుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా అడిషనల్ ఎస్పి ఖాదర్ భాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రుల పరిస్థితిని వైద్యులను అడిగి తెల్సుకున్నారు. కొత్తపేట మండలం అవిడి గ్రామంలో భార్య భర్తలు పెదపూడి ఆదినారాయణ, పెదపూడి మంగాదేవిలు మృతి చెందడం పట్ల ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పెదపూడి మంగాదేవి, ఆదినారాయణ మృతదేహాలను పరిశీలించారు. గాయపడిన ప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెల్సుకున్నారు. అలాగే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఆదివారం రాత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. వివరాలను అడిగి తెల్సుకున్నారు.

# కెమికల్ ఫ్యాక్టరీని మూసివేయాలని స్థానికుల ఆందోళన

## - డిసెంబర్ 31 నాటికి మూసివేస్తామని హామీ

**జగ్గయ్యపేట, నవంబర్ 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేట గ్రామ శివార్లలోగల గ్రీన్‌టెక్ ఎన్విరో సొల్యూషన్ కెమికల్ ఫ్యాక్టరీ తక్షణమే మూసివేయాలని నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలు సోమవారం ఫ్యాక్టరీ ట్యాంకర్ లారీని అడ్డగించి ఆందోళన చేపట్టారు. గతంలో పలు మార్లు ఫ్యాక్టరీ మూసివేస్తామని చెప్తూ కాలం వెల్లదీస్తూ కాలుష్యాన్ని వెదజల్లటం ఆపకుండా కొనసాగిస్తున్నారని, ఆయుష్షు-ఆరోగ్యాలను హరిస్తున్న ఈ కాలుష్యాన్ని నివారించాలంటే నిబంధనలు పాటించని కెమికల్ ఫ్యాక్టరీని మూసివేయటమే మార్గమంటూ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు సైతం ప్రజలకు మద్దతుపలికాయి. ఆందోళన సమాచారం తెలుసుకున్న చిల్లకల్లు ఎస్ఐ కృష్ణబాబు వచ్చి గ్రామ ప్రజలతో మాట్లాడి ఫ్యాక్టరీ యాజమాన్యాంతో సెల్‌ఫోన్‌లో సంప్రదించారు. ఈనెల 20వ తేదీన గ్రామానికి వచ్చి, డిసెంబర్ 31 నాటికి ఫ్యాక్టరీని ఇక్కడి నుండి తరలిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని ఎస్ఐ తెలియజేస్తూ ఆందోళన విరమించాలని కోరారు. ఎస్ఐ ఇచ్చిన హామీతో ప్రజలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోట కృష్ణ, సోమోజు రామనాథం, షేక్ గౌస్‌మియా, దంతాల నరేంద్ర, జె వెంకట్రావు, బాలు, గ్రామస్తులు సుహాసిని, శ్రీలక్ష్మి, తిరపయ్య, సైదులు, ఎల్లయ్య, వెంకటరత్నం, బిజెపి నాయకులు, న్యాయవాది అన్నెపాక ప్రపుల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కాలుష్యాన్ని వెదజల్లుతున్న కెమికల్ ఫ్యాక్టరీని మూసివేయాలని ఆందోళన చేస్తున్న ప్రజలు

# వైఎస్సార్సీ ఆరోగ్యశ్రీ పథకం నూతన ప్రొసీజర్లు ప్యాకేజీ పెంచాలి

## - బకాయిలు 27లోపు చెల్లించాలి - ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి లేఖ

**విజయవాడ,నవంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్యశ్రీపథకం పరిధిలో నూతనంగా పెంచిన ప్రొసిజర్స్‌కు ఇస్తున్న ప్యాకేజీ పెంచాలని ఆ పరిధిలోని ప్రైవేటు హాస్పిటల్స్ కోరుతున్నాయి. ఆ మేరకు ప్రభుత్వానికి ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోషియేషన్ వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి ముద్దా తిరుమల కృష్ణబాబు లేఖ రాసినట్లు కీలక సమాచారం. ఆరోగ్యశ్రీ ఆస్పత్రులపై 92శాతం మంది ప్రజలు ఆధారపడుతున్నారని ఈ లేఖలో వివరించారు. ఆరోగ్యశ్రీ పరిధిలో తాజాగా పెంచిన ప్రొసిజర్లుతో కలిపి 3,200ల వైద్య సేవలు అమలు చేయాల్సివుందని పేర్కొన్నారు. గతంతో పోల్చుకుంటే చికిత్సల ధరలు 100శాతం కంటే ఎక్కువ పెరిగాయని లేఖలో వివరించారు. దీని వలన నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో తీవ్రమైన ఆర్థిక భారం పెరిగిందని లేఖలో వివరించారు.

ఈ అంశంపై పలు పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి వెళ్ళినా, పరిష్కరించే వైద్యఆరోగ్య స్పందించలేదని స్పష్టం చేసారు. దీనికి తోడు గత ఆరునెలలకు ప్రభుత్వంఆరోగ్యశ్రీ పరిధిలో రూ.1000 కోట్లు బకాయిలు ఉన్నాయని లేఖలో వివరించారు. ఇంత మొత్తంలో బకాయిలుండటం వలన అన్నింటి ఇబ్బంది పడుతున్నామని లేఖలో వివరించారు. ఈ పరిస్థితుల్లో తమ సేవలు కొనసాగించడం కష్టంగా ఉంటుందని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోషియేషన్ తన లేఖలో స్పష్టం చేసింది. ఈ నెల 27వలోపు తమకు నిధులు విడుదల చేసి సహకరించాలని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోషియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. నిధులు లేకుండా ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించలేమని వివరించింది.

# తల్లికి వందనం..ఆడబిడ్డ నిధి

>> ప్రతిపాదించగా ఆమోదించినట్టు తెలిపారు. దీన్ని జత చేశామన్నారు. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు, మరియు కౌలు రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థికసాయం కల్పించటం, హార్టికల్చర్ సాగుకు రాయితీలు ఇవ్వటం, పాడి రైతులకు నేరుగా ప్రోత్సాహకాలు కల్పించటం, ఇంటింటికీ మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి కుళాయి కనెక్షన్, బిసిలకు రక్షణ చట్టం ద్వారా బిసిలకు రక్షణ కల్పించి వారికి అన్నివిధాలా అండగా ఉండటం , సంపన్న ఆంధ్రప్రదేశ్ పథకం ద్వారా అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పన్నుల, ధరల భారాన్ని , విద్యుత్ చార్జీలను తగ్గిస్తూ మౌలిక వసతులను అభివృద్ధి పరచటం, రాష్ట్ర స్థూల ఉత్పత్తిని మెరుగుపరచే విధంగా చర్యలు తీసుకోవటం, పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులను చేస్తే పీ4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) . ఐదేళ్లలో కనీస రెట్టింపు ఆదాయం, అమరావతే రాజధానిగా ప్రకటిస్తూ ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాన్ని కొనసాగిస్తూ అన్ని ప్రాంతాల అభివృద్ధి, ఉచిత ఇసుక పథకాన్ని పునరుద్ధరిస్తూ, పేదల సొంతింటి కలను నెరవేర్చటం, భవన నిర్మాణ రంగాన్ని ఆదుకోవటం , కార్మికుల సంక్షేమం ద్వారా కనీస వేతనాలను పెంపొందించటం, వలసలను నివారించటం వంటి పథకాలను ఈ ప్రిలిమినరీ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇన్ క్లోజివ్ గ్రోత్ చాలా అవసరమని, పైస్థాయి నుంచి కిందిస్థాయి వరకు పేదరికాన్ని ఏ విధంగా నిర్మూలించాలి.. అదేదిశగా పయనిస్తామని తెలిపారు.. ఆర్థికపరమైన సహాయాన్ని అందిస్తామని, పేదరికం, అసమానతలు పెరు గుతూ పోతున్నాయని, వాటిని రూపుమాపాల్సి ఉందన్నారు. జనసేన తరపున ముత్తా శశిధర్ మాట్లాడుతూ, మంచి వాతావరణంలో టిడిపి-జనసేన మేనిఫోస్టో కమిటీ సమావేశం జరిగిందన్నారు.. వైనాట్ 175 అంటూ జగన్‌రెడ్డి చెబుతుంటే, ప్రజలు ఎందుకు వైకాపాకు 151 సీట్లు ఇచ్చామని నవ్వుకుంటున్నారని అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండానే, మేనిఫోస్టోని అమలు చేశామని ప్రజలను మోసగించటమే కాకుండా మేనిఫెస్టో విధానాన్నే అపహాస్యం చేస్తున్నారని అన్నారు.. మహానాడులో టిడిపి ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలతోపాటు గత నాలుగు సంవత్సరాలుగా జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రజా పోరాట్లో పాల్గొన్న సమయాల్లో కొన్నివర్గాల నుంచి, వైకాపా ప్రభుత్వంలో నష్టపోయిన బాధితులు, పేదప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు జనసేన కూడ ఆరు ప్రతిపాదనలు చెప్పటం జరిగిందన్నారు. సంపన్న ఆంధ్రప్రదేశ్- అమరావతే రాజధాని, ఉచిత ఇసుక ద్వారా పేదలకు ఇల్లు నిర్మించటంతోపాటు భవన నిర్మా ణ కార్మికులకు ఉపాధి కల్పించటం, జనసేన సౌభాగ్యపదం ద్వారా నిరుద్యోగ యువతను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేసి ఎక్కడికక్కడ ఉద్యోగాలు కల్పించటం, వ్యవ సాయాన్ని భాగ్యపథంగా తీసుకెళ్లటం ద్వారా రైతులు, కౌలు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చటమేనన్నారు.

# ఒక్కొక్కరి అంతుచూస్తాం - ఇసుకలో దోచుకున్నదంతా బయటికి తీస్తాం - మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

**అమరావతి, నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** భవన నిర్మాణ కార్మికులను ఆర్థాకలితో అలమటించేలా వైకాపా ప్రభుత్వం చేసిందని మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు మండిపడ్డారు.. సోమవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయనమీడియాతో మాట్లాడారు.. రాష్ట్రంలో సామాన్యుడికి ఇసుక అందుబాటులో లేకుండా పోయిందన్నారు. మద్యం, ఇసుక రెండు కళ్లుగా జగన్‌రెడ్డి భావిస్తున్నారని అన్నారు.. మద్యం, ఇసుకయే రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా మారిందన్నారు.. తాడేపల్లి ప్యాలెస్‌కు క్యాష్ వెళ్లాలంటే మద్యం, ఇసుక ఉండాలన్నారు. రాష్ట్రంలో ఇసుక కుంభకోణంలో అక్షరాలా 50వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు.. నాలుగున్నర సంవత్సరాల్లో ఒక ఏడాదిపాటు ఇసుక పాలసీని రాష్ట్రంలో లేకుండా నడిపారని దుయ్యబట్టారు.. ఈ ఒక్క ఏడాదితోపాటు సిఎం, మంత్రులు, వైకాపా ఎమ్మెల్యేలు ఇతర అధికారులు అడ్డగోలుగా



దోచుకున్నారని దుయ్యబట్టారు.. భవన నిర్మాణ రంగాన్ని కుదేలు చేశారని ఆరోపించారు.. దాదాపు 45 లక్షల భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారన్నారు. సంవత్సరం తర్వాత ఇసుక పాలసీ తెచ్చి జెపీ వెంచర్స్ అనే ఒక బినామీ కంపెనీని తెచ్చారని, ఆ సంస్థను అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా దోపిపీ చేశారన్నారు.. వైకపా నాయకుల అడ్డగోలు విధానలు, దోపిడీ భరించలేక జెపి వెంచర్స్ మధ్యలో టర్న్‌కీ అనే ఒక సంస్థను తీసుకొచ్చారన్నారు.. ఆ సంస్థ కూడా ఒక ఏడాదిపాటు ఒక సబ్‌కాంట్రాక్టు నిర్వహించి వారుకూడా పక్కకు తప్పుకున్నారని అన్నారు.. ప్రభుత్వం , ప్రభుత్వ పెద్దలు, మైనింగ్ డైరెక్టర్‌గా ఉన్న వెంకట్‌రెడ్డి , జగన్ ప్యాలెస్ సిబ్బంది ఏజెంట్లను పెట్టుకుని అడ్డగోలు దోపిడీకి తీరతీశారన్నారు. 40 వేల కోట్ల ఇసుకలో దోచిన వైనాన్ని చంద్రబాబు గతంలోనే ఎండగట్టటం జరిగిందన్నారు. జెపీ వెంచర్స్‌కు ఇచ్చిన కాంట్రాక్టు మే నెల 12వతేదీతో ముగిసిందని, ఒప్పంద పత్రాలు కూడ మేం ఆ రోజు చూశామన్నారు.. ఒప్పందం మగిసి 6 నెలలు అవుతోందన్నారు.. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలన్నీ నిలిపివేయాలని మార్చి నెలలో నేషనల్‌ట్రిబ్యునల్ నుంచి ఆదేశాలు వచ్చాయని తెలిపారు.. ఇసుక అనుమతుల్ని కూడ రద్దుచేసిందన్నారు. స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్టు అసిస్టెంట్ అథారిటీ అనుమతులన్నీ రద్దు చేశామని తెలిపారు. వెంకటరెడ్డి తన ఇంటినే ఆఫీసుగా మార్చిఇసుకతో డబ్బుకొల్లగొడుతున్నారాన్నరు.

# క్రికెట్ బెట్టింగ్‌లో అప్పులపాలై సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**రొంపిచర్ల (పల్నాడుజిల్లా),నవంబర్13 ప్రభాతవార్త :** మండలంలోని అలవాల గ్రామానికి చెందిన బి గంగిరెడ్డి (34) బలవన్మరణానికి పాల్పడ్డారు. పూర్తి వివరాలు గ్రామస్తులు తెలిపారు. గంగిరెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు ఏడాది క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం ఐదు నెలల పసిపాప ఉంది. గంగిరెడ్డి క్రికెట్ బెట్టింగ్ ఆడే వాడని చెప్పుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అధిక వడ్డీలతో అప్పులపాలయ్యారని అంటున్నారు. క్రమంగా ఆయనపై వత్తిడి పెరగటంతో ఆర్థికంగా మానసికంగా కుంగిపోయారు. చివరకు పల్నాడు జిల్లాలోని సాతులూరు వద్ద రైలు పట్టాలపై తనువు చాలించారు. మృత దేహాన్ని రైల్వే పోలీస్‌లు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.





# రంగులు మార్చే నైపుణ్యం పురంధేశ్వరి సొంతం

## బీజేపీలో ఎన్నాళ్లు ఉంటారో చెప్పగలరా? : ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్టీఆర్ పెద్ద కూతురిగా పుట్టి ఆయన్నే వెన్నుపోటు పొడిచి , ఆయన వ్యతిరేక కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవి అనుభవించి అనంతరం బీజేపీలో చేరి, ఆపార్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలి పదవి చేపట్టిన పురంధేశ్వరి రాజకీయ రంగులు మార్చడంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని రాజ్యసభ సభ్యురాలు వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా సోమవారం పలు అంశాలపై ఆయన ప్రస్తావించారు.మరిది చంద్రబాబు కోసం, అది కూడా తెలంగాణాలో కాంగ్రెస్‌తో జతకట్టిన బావ సారూప్య పార్టీ తేదీపా కోసం ఆమె ఏపీ బీజేపీ అధ్యక్షురాలుగా కొమ్ముకాస్తున్నారన్నారు. ఇన్ని రంగులు మార్చగల ఆమె నైపుణ్యాన్ని ఏమని పిలవాలో తెలియడం లేదన్నారు.కాంగ్రెస్ నుంచి బయటకు ఎందుకు వచ్చారో. బీజేపీలో ఎందుకు చేరారో అన్న ఏ ప్రశ్నకు ఆమె వద్ద సమాధానం లేదని, కనీసం ఇప్పుడున్న బీజేపీలో నైనా ఎంతకాలం ఉంటారో ధైర్యంగా చెప్పగలరా ఆయన ప్రశ్నించారు. పురంధేశ్వరీ సెలెక్టివ్ అటెన్షన్ అనే మానసిక భ్రాంతిలో ఉన్నట్లు అనిపిస్తోందన్నారు. తనకు కావాల్సిన వాటినే నమ్ముతున్నారని, కళ్ల ముందు వాస్తవం స్పష్టంగా కనిపిస్తున్నా పట్టించుకోవడం మిగతా 11లో

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు సమక్షంలో

# వైసీపీ చేరిన 16 కుటుంబాలు



10లో

## చాములమదుం స్మశానం ...

# కనిపిస్తున్న శవాల ఖననం...

చాములమదుం హిందూ స్మశానాన్ని గాలికొదిలేసిన జీవిఎంసి... కాలుతున్న శవాలను చూస్తునే ప్రయాణాలు.. విఐపి.. నేవీ... ప్రముఖులంతా ఈ మార్గంలోనే ప్రయాణాలు... శవాల కంపుతో కాన్వెంట్ జంక్షన్..



11లో

# ఎయిర్‌పోర్టులో ఎంపీ జీవీఎల్ నరసింహారావుకి ఘన స్వాగతం

## -తుంగ్లాం చుట్టుపక్కల గ్రామస్తులు ఎయిర్‌పోర్టు నుంచి భారీ కార్లు ర్యాలీ



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

రెండు దశాబ్ధల కాలంగా తుంగ్లాం గ్రామస్తులు చుట్టు పక్కల ప్రజలు ఎదురుచూస్తున్న గేటు అతి త్వరలోనే తెరుచుకోనుంది బిహెచ్ఎల్ కంపెనీకి భూములు ఇచ్చిన ప్రజలకు రహదారి ఇవ్వడం కనీస బాధ్యతలుగా పరిగణించాలి సంక్రాంతి లోపు తుంగ్లాం గేటు పూర్తిగా తెరుచుకొని ప్రజలకు అందుబాటులో వస్తుంది ఇలాంటి దీర్ఘకాల సమస్యలు అన్నింటిని కేంద్రంతో మాట్లాడి అతి త్వరలోనే పరిష్కరానికి కృషి చేస్తాం అని ఎంపీ జివిఎల్ నరసింహారావు హామీ ఇచ్చారు.

# ఎయు వీసీ రేసులో పూర్వ ఆచార్యులు

విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర విశ్వకళా పరిషత్ వైస్‌ఛాన్సలర్ పదవి కోసం పలువురు మాజీ ఆచార్యులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది మాజీ ఆచార్యులు అధికార పార్టీ నాయకులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రస్తుతవైస్‌ఛాన్సలర్ ఆచార్య ప్రసాద్ రెడ్డి పదవీ కాలం ఈనెలాఖరుకు ముగియనున్నది. ఇప్పటికే ప్రభుత్వం వైస్‌ఛాన్సలర్ నియామకంపై నోటిఫికేషన్ విడుదల చేయడంతోపాటు సెర్చ్ కమిటీని కూడా నియమించింది. సెర్చ్ కమిటీలో ప్రభుత్వం తరపునుంచి ఎపీపీఎస్‌సీ మాజీ ఛైర్మన్ పూర్వ ఆచార్యులు వెంకటరామిరెడ్డి, యూనివర్శిటీ మిగతా 11లో

బడుగు, దళిత వర్గాల మధ్య తీవ్ర పోటీ! -ఆచార్య ప్రసాద్ రెడ్డికే మళ్లీ అవకాశం? -మరో పదిరోజుల్లో సెర్చి కమిటీ సమావేశం

# దీపావళిని ఘనంగా జరుపుకున్న గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

దీపావళీ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం దీపావళీ పండుగను ఘనంగా కుటుంబ సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు.

# రాష్ట్ర ప్రజలకు దీపావళీ శుభాకాంక్షలు తెలిపిన కాయల





విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు ఆంధ్రప్రదేశ్ మారి టైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి, కాయల సురారెడ్డి, కుటుంబంతో కుమారుడు రవి కృష్ణ రెడ్డితో మనువడుతో దీపావళీ పండుగ జరుపుకుంటూ ప్రజలందరికీ దీపావళీ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ ఆర్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు దీపావళీ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన కార్తీకమాస

# మహోత్సవ గోడపత్రికలు ఆవిష్కరించిన కెకె రాజు



11లో

# 16న మైనారిటీస్ కమిషన్ ఉత్తరాంధ్ర పర్యటన

విశాఖసిటీ, నవంబర్ 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ కమిషన్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ సభ్యులు ఈ నెల 16 న విశాఖపట్నం నగరానికి వస్తున్నారు. విశాఖపట్నం కలెక్టరు కార్యాలయం ప్రాంగణంలోని సమావేశ మందిరంలో 16న ఉదయం 10 నుంచి సాయంత్రం 2 గంటల వరకు ప్రజల నుంచి వినతులను నేరుగా స్వీకరిస్తారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీస్ కమిషన్‌ఛైర్మన్ డాక్టర్ కె,ఇక్బాల్ అహ్మద్ ఖాన్, వైస్‌ఛైర్మన్ ఆదిపి జాషువా డేనియల్, సభ్యులు సయ్యద్ హిదయతుల్లా, షేక్ సైఫుల్లా జితెందర్‌జీత్ సింగ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. మైనారిటీ కమిషన్ పరిధిలోకి ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పాసిలు పాల్గొంటారు. వారికున్న సమస్యలను కమిషన్‌కు రాతపూర్వకంగా నేరుగా అందజేయవచ్చును. ఉత్తరాంధ్ర ప్రాంత విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మాన్యం జిల్లాల మైనారిటీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహమ్మద ఖాన్ ఒక ప్రకటనలో కోరారు.

# సంక్రాంతి లోగా తుంగ్లాం గేటు సమస్య పరిష్కరిస్తా

## ఎంపీ జీవీఎల్ నరసింహారావు హామీ



10లో

# 15న అరకులోయకు రాష్ట్ర గవర్నర్ రాక



10లో

# పంచరాత్ర మహోత్సవాలు ప్రారంభం

## భూలోకమాంబను దర్శించుకున్న ఆడారి ఆనంద్



10లో

# ట్రాఫిక్ నిబంధనలను గౌరవిద్దాం...



## ప్రమాదాల నివారణకు సహకరించండి... : జిల్లా ఎస్పీ మురళీకృష్ణ సూచన

విశాఖపట్నం, నవంబర్ 14, ప్రభాతవార్త

13 జాతీయ రహదారిపై వాహనాలు నడిపే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తూ నిబంధనలను పాటిస్తూ పోలీస్ సిబ్బందికి సహకరిస్తే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించిన వారు అవుతారని మిగతా 10లో

# 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



సింహాచలం నవంబరు 13 ప్రభాతవార్త

స్థానిక 98వార్డు అడవివరం శాఖ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహణకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రంధాలయ అధికారి ఎన్.వి.నరసింహం తెలిపారు. ఈ సందర్భంగా విధ్యార్ధులకు మహిళలకు ,యువ కులకు ,వివిధ పోటీలను నిర్వహి స్తామని చెప్పారు. ఈనెల 14న బాలల దినోత్సవంతో ప్రారంభమ వుతాయన్నారు. 15న గ్ర:దాలయ ఉద్యమ నేతల సంస్మరణ కార్యక్రమం ,16న యువతకు ఉద్యోగ అవకాశాలు పై యువజన సదస్సు ,పేరిట అవగాహన కల్పించట జరుగును అలాగే 17న సాహిత్య సమావేశం ,18న పుస్తక ప్రదర్శన ,సభ్యత్వ సేకరణ 19న అంతార్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధకారత పై అవగాహన సదస్సు,అలాగే విధ్యార్ధులకు వివిధ పోటీలు నిర్వహణ ,20న గ్రంధాలయవారోత్సవాలు ముగింపు వారోత్సవాలు సందర్భంగా నిర్వహజంచిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందని గ్రంధాలయ అధికారి ఎన్.వి.నరసింహం ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధిని విధ్యార్ధులు పాఠకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే గ్రంధాలయ వారోత్సవాలు సందర్భంగా ధరావత్తు సభ్యులకు చేర్చుకోనడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే దాతల ద్వారా పుస్తకాలు ను స్వీకరణనిమిత్తం పుస్తక హుండీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.గతంలో గ్రంధాలయ నుంచి సభ్యులు ఇళ్లకు తీసుకెళ్ళి దీర్ఘకాలంగా తిరిగి గ్రంధాయలానికి ఇవ్వని పుస్తకాలుపై అపరాధ రుసుము మినహా యింపు ఇస్తామని ,అటువంటి పుసత్కాలను తిరిగి గ్రంధాలయనికి అందజేయాలని నరసింహం కోరారు.

# 13వ వార్డులో యద్ధేచ్ఛగా కబ్జాలు

## ఆలయం పేరుతో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలం ప్రభుత్వ గోడను బద్దలు కొట్టిన...

## చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు తీరుపై స్థానికులు ఆగ్రహం





ఆరిలోవ, నవంబర్ 13, ప్రభాతవార్త

ఖాళీ స్థలం కనిపిస్తే చాలు.. ఆక్రమదారులు దర్జాగా కబ్జా చేసి పక్క నిర్మాణాలు చేసేస్తూ ఉండటం ఈ మధ్య కాలంలో సర్వసాధారణంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వా భూములు కాపాడే దిశగా ప్రతి వార్డులో పదులు సంఖ్యల్లో సచివాలయాలు ఏర్పాటు చేసిన అక్రమ దారులను అపే ప్రయత్నంలో మాత్రం విఫలం అయ్యరనే చెప్పవచ్చు. కొన్ని వార్డుల్లో అయితే సచివాలయం సెక్రటరీలే కబ్జాదారులకు అండగా ఉండి మరి కబ్జాలకు సహకరిస్తున్నారని ప్రజలు నుండి ఆరోపణలు లేకపోలేవు. జోన్-2 పరిధిలోగల స్థానిక 13వ వార్డులో యద్ధేచ్ఛగా కబ్జాలు, ఆక్రమణలు జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు కెన్నెత్తి చూడకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆరిలోవకాలనీ లాస్ట్ బస్టాప్, సెక్టర్ – 5లో ఉన్న ఆలయం ప్రక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి పక్కా నిర్మాణా నికి కొందరు స్కేచ్ వేశారు. గతంలో అదే ఆలయానికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో కమర్షియల్ షాపులు కట్టి నేడు అద్దెలు వసూలు చేస్తున్నారు. అదే తరహాలో ఇప్పుడు ఆలయం పేరుతో పక్కా ప్లాన్ వేసి ప్రభుత్వ భూమిని అక్రమించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టేశారు. ప్రభుత్వ ప్రహిరీ గోడ విరకొట్టి మరి.... ఆరిలోవ ఆఖరి బస్టాండ్ వద్ద ఓ వ్యక్తి ఏకంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రహారీ గోడను బద్దలు కొట్టి షాపులు నిర్మాణం చేస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం ఆశ్యర్యాన్ని కలిగిస్తుంది. అయితే వార్డులో పేరుగాంచిన స్థానిక ప్రజాప్రతినిధి అండదండలు పుష్కలంగా ఉండడం కారణంగానే కబ్జాదారులు రెచ్చిపోతున్నారని, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తుడడంతో వార్డులో యద్ధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని గ్రామ సంఘం నాయకులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డులో జరుగుతున్న కబ్జాలను పరిశీలించి కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూములు ప్రభుత్వ ఆధీనంలో తీసుకోని రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

# 29వ వార్డును అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తున్న కార్పొరేటర్ వురుకూటి



జగదాంబ,నవంబర్ 13,ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం 29వ వార్డు కార్పొరేటర్ వురికూటి నారాయణ వార్డుఓ పలు ప్రాంతాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహనరెడ్డి నేనున్నాను అనే నినాదంతో రాష్ట్రాన్ని ప్రగతిపథం వైపు ఎలా నడిపిస్తున్నారో ఆయన శయనరవన్ లో భాగస్వామ్యం తాను కూడా వార్డుఅభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నానన్నారు. సోమవారం స్థానిక సూర్యనగర్ ప్రకాష్‌రావుపేట ప్రాంతాల్లో పర్యటించి అక్కడ స్థానికుల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి జీవిఎంసి అధికారులదృష్టికి తీసుకువెళ్లి సమస్యలపరిష్కారం గావించారు.అలాగే వార్డులో స్మార్ట్ సిటీ పనులుపుట్‌పాత్, సోలార్‌లైట్లు వార్డు మొత్తం వేసి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.జివిఎంసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి సహకారంతో వార్డును మరింత ముందుకు తీసుకువెళ్లి విధంగాచర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు , కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

# గరికపాటికి సాహిత్యకళా భారతి బిరుదు 4 రోజుల ప్రవచనాలు



విశాఖసిటీ నవంబర్ 13, ప్రభాతవార్త

ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి నరసింహారావుకి సాహిత్య కళా భారతి బిరుదు తో ఘనంగా సత్కరించనున్నామని విశాఖ మ్యూజిక్ ,డాన్స్ అకాడమీ అధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు వెల్లడించారు. ఆయన పిఠాపురం కాలనీ లో గల కళా భారతి లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్తిక మాసం తొలి రోజే సాహిత్య కార్యక్రమం తలపెట్టాము అన్నారు. కళాభారతి లో మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు బిరుదు ప్రధాన కార్యక్రమం జరుగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి ఎల్వి. సుబ్రహ్మణ్యం, అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా స్టడీస్ పూర్వ విభాగాధిపతి డాక్టర్ జి.ఇందిక తదితర ప్రముఖులు పాల్గొంటారు అన్నారు. ఒక్క తెలుగులోనే అవధాన ప్రక్రియ వుందని గురుచేసారు. సంస్థ కార్యదర్శి డాక్టర్ జి.ఆర్.కె.ప్రసాద్ (రాంబాబు) మాట్లాడుతూ ఈ బిరుదు గతంలో మల్లాది చంద్రశేఖర్ ,శంకర రఘునాధశర్మ, వోలేటి పార్వతీశం, వేదుల సుబ్రహ్మణ్యం లకు ప్రధానం చేశామని గుర్తు చేశారు. నాలుగు రోజుల పాటు కార్తీక దీపం మహత్యం లో భాగంగా ఆశావహం కాశీఖండం అంశంపై ప్రవచనాలు వుంటాయని అన్నారు. ప్రవచనాలు ద్వారా కార్తీక దీప విశిష్టత తెలియజేశారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# చెక్కపై శిల్పిదార్లరవి శిల్పకళాచాతుర్యం

## నవంబర్ 14 శుభాకాంక్షలు



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

నవంబర్ 14 చిల్డ్రన్సుడే పురస్కరించుకుని చిన్నపిల్లలు ఆటలు ఆడుతున్నరూపకాన్ని శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లుగా చెక్కపై మలచిన నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు ప్రాంత శిల్పకళాకారుడు దా ర్లరవి శిల్పకళాచాతుర్యంపట్ల అంతా అభినందించారు. ఈరూపాన్ని చెక్కేందుకు తనకు 1గంట సమయం పట్టి నట్లు శిల్పి దార్లరవి ఈసం ధర్భంగా తెలియచేసారు. నవంబర్ 14 చిల్డ్రన్సుడే పురస్కరించుకుని చిన్నపిల్లలు ఆటలు ఆడుతు న్నరూపకాన్ని శుభా కాంక్షలు తెలియ చేస్తున్నట్లుగా చెక్కపై మలచిన నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు ప్రాంత శిల్పకళాకారుడు దా ర్ల రవి శిల్పకళాచా తుర్యంపట్ల అంతా అభినందించారు. ఈరూపాన్ని చెక్కేందుకు తనకు 1గంట సమయం పట్టి నట్లు శిల్పి దార్లరవి ఈసం ధర్భంగా తెలి యచేసారు.

ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టపరచడం చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– ఇంటర్ లేదా డిగ్రీ
– స్థానికంగా నివాసం
– ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# బిషప్ మరియదాస్ క్రికెట్ టోర్నమెంట్ ..

## జ్ఞానాపురంలో పోస్టర్ ఆవిష్కరించిన సెయింట్ పీటర్స్ కాథడ్రల్ పారిష్ ప్రీస్ట్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్

జ్ఞానాపురం , నవంబరు, 13 , ప్రభాతవార్త

జ్ఞానాపురంలో క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆర్సిఎం విశాఖ ఛాన్సలర్, సెయింట్ పీటర్స్ కాథడ్రల్ పారిష్ ప్రీస్ట్ ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్, దక్షిణ నియోజకవర్గ వైసీపి నాయకులు, జీవియంసి కోఆప్సన్ సభ్యురాలు యాంద్రపు ఫాతిమారాణి ఆవిష్కరించారు. శనివారం ఉదయం సెయింట్ పీటర్స్ చర్చి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఫాదర్ ప్రకాష్ మాట్లాడుతూ దివంగత బిషప్ కాగితపు మరియదాసు జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడం ద్వారా కాగితపు మరియదాసుకు ఎంతో గౌరవం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని దక్షిణ నియోజకవర్గం బ్రహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, 41వ వార్డు సీనియర్ నాయకులు యాంద్రపు నిఖిలేష్ రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్‌ను నవంబరు 29వ తేదీ నుంచి డిసెంబరు 4వ తేదీ వరకు జ్ఞానాపురం మైదానంలో నిర్వహించనున్నట్లు యాంద్రపు రాజ్‌కుమార్ తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడా బృందాలు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ముందుగా వచ్చిన 12 టీంలకు మాత్రమే అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 180 మంది ఆటగాళ్ళకు అవకాశాలు కల్పించనున్నట్లు రాజ్‌కుమార్ తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమంలో అఖిల భారత్ కథోలిక్ యూనియన్ అధ్యక్షులు బూర శేషుబాబు, ప్రధాన కార్యదర్శి స్వామినాధన్, కార్యదర్శి బేత జోషప్, పీపీసి అధ్యక్షులు యర్రా అమర్‌దీప్, కార్యవర్గ సభ్యులు సబ్బవరపు రాజేష్‌బాబు, పొలమరశెట్టి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి కార్తీకమాస పూజలు ప్రారంభం



రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల అన్ని శివాలయాల్లో కార్తీకమాస పూజలు మంగళవారం పాడ్యమి నుండి ప్రారంభం కానున్నాయి. కార్తీకమాసం శివ కేశవులకు అత్యంత ప్రీతికరమైన పవిత్రమాసంగా చెప్పవచ్చు. కార్తీక మాసమంతా నెలరోజులు పాటు దేవుని వద్ద దీపాన్ని వెలగించి పూజలు చేసి రోజుకొక అద్యాయం వంతున కార్తీకమాస చరిత్రను చదవడం శుభప్రదమని పడితులు అంటున్నారు. మండలంలో రాజవొమ్మంగి, కిర్రాబు, లబ్బర్తి, అమ్మిరేకుల, గొబ్బిలమడుగు, వాతంగి, ఓగిపాలెం, జెడ్డంగి గ్రామాల్లో శివాలయాలు ఉన్నాయి. జెడ్డంగి గ్రామ ఏకరాతి గృహలో మడేరు వాగు ప్రక్కన కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయంలో కార్తీకమాస మంతా ప్రతీ రోజూ తెల్లవారుజామున 3గంటల నుండి ఆరుగంటలు వరకూ ప్రత్యేక పూజలు, అభిషేకాలను నిర్వహించడం జరుగుతుందని పండితులు పుల్లాబట్ల ఆంజనేయశర్మ (అంజిబాబు పంతులు) తెలిపారు. ఆలయం వద్ద ప్రతీ రోజూసాయంత్రం 6 గంటలకు ఆకాశదీప కార్యక్రమం జరుగు తుందన్నారు. దేవాలయాల్లో ద్వజస్థంబానికి ఆకాశదీపాన్ని వ్రేలాడదీస్తుంటారు. చిన్న చిన్న పంధ్రాలు చేసిన ఒగుంర్రని ఇత్తడిపాత్రలో నూనె పోసిఈదీపాన్ని వెలిగిస్తారు. తాగు సాయంతో ఈపాత్రను పైకి పంపించి, ద్వజస్థంభంపై భాగాన వేలాడదీస్తారు. ఈదీపాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ధసంఖ్యలో ఆలయాలకు వెళుతూ వుంటారు. ఆకాశ దీపం దూరంగా ఉన్న మానవులు దర్శించడానికి కాదని, ఆకాశమార్గన ప్రయాణించే పితృదేవతల కోసమని శాస్త్రం చెబుతోంది. కార్తీక శుద్ధపాడ్యమి నుండి పితృ దేవతలంతా ఆకాశమార్గాన తమతమ లోకాలకు ప్రయాణం చేస్తుంటారని పండితులు అంటున్నారు. ఈసమయంలో వారికి త్రోవసరిగ్గా కన్పించడం కోసం ఆలయాల్లో ఆకాశదీపాన్ని వెలిగిస్తుంటారని పండితులు వెల్లడిస్తున్నారు. కార్తీకమా సంలో శివమాలలు, భవానీ మండల దీక్షలను చేపడతారు. ఈదీక్షలుల్లో ఉల్లి, మద్యం, మాంసం, దూమపానంకు స్వస్తి చెప్పి తెల్లవారు జామున, సూర్యాస్తమయం తదుపరి చన్నీటి వాగు స్నానం చేసి పూజలు చేసారు. ఒక పూట బోజన, రెండో పూట అల్పాహారం తీసుకొంటూ, చాపపై నిద్రించాలి. ప్రతీ రోజూ మూడు పూటలు స్నానాన్ని చేస్తారు. పదార్ధాలను తినే ముందు దేవుడు ఇచ్చినట్లుగా భావించి దేవునికి ముందుగా సమర్పించి అప్పుడు తీసుకుంటారు. చెడుమాట్లాడటం, అబద్ధాలను చెప్పడం, కోపం ప్రదర్శించడం దీక్షకు విరుద్ధం. చేపట్టిన దీక్ష దేవుని యొక్క పేరుతో రోజంతా కన్పించిన ప్రతీ ఒక్కరినీ సంబోదిస్తూ నెలరోజులు ఒంటరి జీవనాన్ని సాగిస్తుం టారు. మనిషి సత్ప్రవర్తనతో జీవితం కొనసాగటానికి దీక్షలు ఎంతో దోహదపడాయని అంటారు.

# ఇంటింటా మానమ్మకం నువ్వే జగన్



రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొ మ్మంగి కన్నయ్యపేటలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కనిగిరి దుర్గా పసాద్ ఇంటింటా తిరిగి అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఆంధ్రకు జగన్మోహన్‌రెడ్డి ఎందుకావాలో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కనిగిరి దుర్గాప్రసాద్, వలంటీరు పాల్గొన్నారు.

# బోనంగిపాలెం..బూసిలిపాలెం

# గ్రామాలకు మధ్య రహదారి పనులు



రాజవొమ్మంగి, నవంబరు 13, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజ కవర్గం రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ బోనంగిపాలెం.. బూసిలిపాలెం గ్రామాల మధ్య ఉపాధి హామీ పధకంలో 3కి.మీ మట్టిరోడ్డు పనులు జరుగుతు న్నాయి. రూ.9లక్షలు అంచనా వ్యయంతో పనులు సాగు తున్నాయి. ఈపనులను పంచా యతీ పరిధి లో గల చీడిపాలెం, గడుఓకుర్తి, గొబ్బిలమడుగు, బూసిలిపాలెం, బోనంగిపాలెం గ్రామా లకు చెందిన ఉపాధి హామీ వేతనదారులు పనిచేస్తున్నారు. బూసిలిపాలెం..బోనంగిపాలెం గ్రామాల మధ్య 5 కి.మీ గ్రావెల్ రహదారి సౌకర్యంకు సహాకారం అందించాలని జిల్లాకలెక్టర్‌కు అర్జీని ఇచ్చినట్లు గడుఓకుర్తి పంచా యితీ సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, య ర్రంశెట్టి వీరబాబు, పొత్తూరి బేబీకుమారి, బూసరి రాంబాబు, వీర వెంకట సత్యనారాయణ, సచివా లయ కన్వీనర్లు చలుమర్తి రమేష్‌బాబు, యర్రంశెట్టి స్వామిరెడ్డి, ఉపాధిహామీ వేతనదారులు పాల్గొన్నారు.

# బాదితులను పరామర్శించిన

## జనసేన నాయకురాలు అంగులూరిలక్ష్మీశివకుమారి



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం బంగారమ్మపేట గ్రామంలో సూరాడఅప్పారావు భూలోకమ్మ దంపతులు నివాసం ఉంటున్న పూరి గుడిశె ప్రమాదవశాత్తూ పూర్తిగా దగ్ధం చెందింది. ఈసమాచారం తెలుసుకున్న జనసేన నాయ కురాలు మాజీఎమ్మెల్సీ అంగులూరిలక్ష్మీ శివకుమారి జనసేన సీనియర్‌నాయకులు ఆపార్టీ రధసారధి గెడ్డంబుజ్జి ఆదేశాలమేరకు బాదితులను పరామర్శించి వారికి బియ్యం దుప్పట్లు చీరలు పంపిణీచేసారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు యగదాసు నానాజీ, నల్లల రత్నాజీ, పల్లాఅనీల్, ఏసు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపమాక ఆలయానికి రానున్న శ్రీవేంకటేశ్వర వైభవరథం



నక్కపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

అనకాపల్లిజిల్లా నక్కపల్లిమండలం ఉపమాక గ్రామంఅలో గరుడాద్రి పర్వతంపై స్వయంవ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీకల్కివేంకటేశ్వ రస్వామివారి ఆలయానికి మంగళవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానంవారి శ్రీవేంకటేశ్వ రవైభవరథం వస్తున్నట్లు ఆలయప్రధాన అర్చకులు గొట్టుముక్కల వర్నపసాదా చార్యులు తెలిపారు. సెప్టెంబర్ 25వతేదీన తిరుమల తిరుపతి దేవస్థానం అలాగే విజన్ ట్రస్టు హైదరాబాద్‌వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభం అయిన ఈరథయా త్రలో భాగంగా ఆంధ్రప్రసాద్ అలాగే తెలంగాణా రాష్ట్రాలలోగల సుమారు 250 వేంకటేశ్వరస్వామి వారి ఆలయాలను సందర్శిస్తూ యాత్ర నిర్వహించి చివరగా తిరుమల కొండపై చేరుకునే విధంగా ఈయాత్రను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీనిలో భాగంగా మంగళవారం ఉదయం 9గంటలకు ఉపమాక శ్రీకల్కి వేంకటేశ్వరస్వామివారి సన్నిదికి రథం రానున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రథంలో ఉన్న స్వామివారి మూర్తులకు ప్రత్యేకపూజలు నిర్వహించిన తరువాత ఎస్‌రాయవరం, అనకాపల్లి గ్రామాలలో గల వేంకటేశ్వరస్వామి వారి ఆలయాలకు ప్రచారరథం వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాలలో ఉన్న స్వామివారి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా కోరారు.

# కిక్ బాక్సింగ్ విజేతలకు అభినందనలు తెలిపిన కె ఎన్ ఆర్

గాజువాక నవంబర్13,ప్రభాతవార్త

ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన కిక్ బాక్సింగ్ క్రీడాకారులను గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్, కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కర్ణంరెడ్డి నర్సింగరావు అభినందించారు. సోమవారం గాజువాక పాతకర్నవానిపాలెం బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి కె ఎన్ ఆర్ చేతులమీదుగా సర్టిఫికేట్లను బహుకరించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ గెలుపొందిన వారు వచ్చేనెల రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ క్రీడాకారులుగా దేశానికి పేరుతేవాలని ఆకాంక్షించారు. ఈ కారక్రమంలో కోచ్‌లు శరత్, హారిష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో పరిమ(ళ)ళించిన బాలిక-జాతీయ పోటీలకు ఎంపిక



గాజువాక నవంబర్ 13, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల 67వ పాఠశాలల కరాటే పోటీ ల్లో అండర్ 19 బాలికల విభాగంలో విద్యార్థిని పరిమళ ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపికైంది. 64కేజీల విభాగంలో ఆమె ఈ ప్రతిభ సాదించిందని సోటోకాన్ కరాటే స్పోర్ట్స్ కరాటే డో కోచ్ నారాయణ మూర్తి తెలిపారు. సోమవారం దయాల్ నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెకు సర్టిపికేట్, బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఒమ్మి ఈశ్వరి పాల్గొని పరిమళకు మెడల్ ను బహుకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 9,10,11వ తేదీల్లో పార్వతీపురం ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో జరిగిన అంతర్ జిల్లాల పాఠశాలలో పోటీలలో పరిమళ ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపిక కావడం గాజువాకకు గర్వకారణం అని అన్నారు. కోచ్ నారాయణమూర్తి మాట్లాడుతూ పట్టుదలతో ప్రాక్టీస్ చేసి అంతర్ జిల్లాల పోటీలలో ప్రతిభ సాధించిందని, ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే ఎవరికన్నా విజయం వరిస్తుందని అన్నారు. మరింత ఉత్తమ ప్రతిభ కనబర్జి అంతర్జాతీయంగా పేరుతేవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం పరిమళను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోషియోషన్ కమిటీ ప్రతినిధలు దానయ్య, గ్రామ పెద్దలు దుర్గా ప్రసాద్, మిడతని వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# కణితి రోడ్ విస్తరణలో భూములు కోల్పోయినవారికి తక్షణమే టి డి ఆర్ మంజూరు చేయాలి



గాజువాక నవంబర్13,ప్రభాతవార్త

జోన్-6 గాజువాక పరిధి జీవీయంసీ 66,73వ వార్డుల మధ్య నున్న కణితి ప్రధాన రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న స్థల యాజమానులకు తక్షణమే ట్రాన్సఫర్‌బుల్ డవల్మెంట్ రైట్స్ మంజూరు చేయాలని గాజువాక తెదేపా తరపున కోరుతున్నామని నియోజకవర్గం సమన్వ యకర్త ప్రసా దులు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం తెదేపా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెదేపా హయాంలో మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మార్కెట్ రోడ్డు విస్తర ణలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్న విషయాన్ని జీవీయంసీ అధికారులు గమనించాలని కోరారు. కాని నేడు అటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. దశాబ్దాల క్రితం రైతుల వద్ద నుంచి భూములు కొనుక్కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని అన్నారు. అనంతరం 301జీఓ ద్వారా ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి క్రమబద్దీకరించుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీయంసీ అధికారులు దృష్టి సారించి భూము లు కోల్పోయిన వారికి తగిన న్యాయం చేయాలని, వెంటనే టిడిఆర్‌లను మంజూరు చేయాలని కోరారు.

# క్షతగాత్రునికి అండగా కార్పోరేటర్ గుండపు నాగేశ్వరావు



ములగాడ నవంబర్ 13, ప్రభాత వార్త

రోడ్డు ప్రమాదానికి గురైన జీవీయంసీ 40వ వార్డు వైకాపా గృహసారధి పెంట్లా బాలకృష్ణకు వార్డు కార్పోరేటర్ గుండపు నాగేశ్వరరావు అండగా నిలిచారు. ఆర్థిక చేయూతతో పాటు, నిత్యవసర సరుకులను అందజేసారు. సోమవారం బాధితుని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మాట్లాడు తూ జీవీయంసీ 40వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఏకేసి కాలనీ సచివాలయం-1 గృహసారధి బాక్రిష్ణగత మంగళవారం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స అనంతరం ఇంటికే పరిమితమయ్యాడని, దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలకృష్ణకు తనవంతు సహకారాన్ని అందించినట్లు తెలిపారు. వైకాపా కోసం ఆహర్నిసలు కష్టబడుతున్న ఆయనకు ఇంత పెద్ద కష్టం రావడం దురదృష్టకరం అని అన్నారు. త్వరగా కోలుకోవాలని, తిరిగి ప్రజా జీవనంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జీవన్, వార్డు వైకాపా అధ్యక్షులు వరపల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ పరివర్తన'లో పోలీసుదాడి..!

## రత్నంపేటలో 2500లీటర్ల బెల్లంపులుపు ధ్వంసం



కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

మండలంలోని రత్నంపేట శివారులో సోమవారం నాటుసారాతయారీ కేంద్రాలపై కొయ్యూరు పోలీసు లు దాడులు నిర్వహించి 2500లీటర్ల నాటుసారా తయారీపులుపును ధ్వంసంచేసారు. ఈమేరకు కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. ముందస్తు సమాచారంమేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు ఆధ్వర్యంలో రత్నంపేటశివారు తమసిబ్బందితో కలిసి బట్టీలను గుర్తించినట్టు ఎస్ఐ తెలిపారు. తయారీకీ సిద్ధంచేసిన పులుపుతోపాటు వంటసామాగ్రి పూర్తిగా ధ్వంసంచేసినట్టు తెలిపారు. రత్నంపేట గ్రామంలో నాటుసారా తయారికి పాల్పడేవారిని గుర్తించామని, వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆపరేషన్ పరివర్తనలో భాగంగా మండలంలో సారా నిర్మూలనకై ప్రత్యేకచేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు.

# 'చంద్రనన్న'వైపే ప్రజానీకం..వైసిపి ఇంటికెళ్లడం తథ్యం!

## చిట్టింపాడు 'బాబుషూరిటి,భవిష్యత్ గ్యారంటి'లో మాజీఎమ్మెల్యే ఈశ్వరి



కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

రాష్ట్రప్రజలు ప్రస్థుత పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడునే సిఎంకావాలని కోరుకుంటున్నారని, వైసిపి 2024ఎన్నికల్లో ఇంటికెళ్లడం తథ్యమని మాజీఎమ్మెల్యే, టిడిపిపాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని చిట్టింపా డులో 'బాబుషూరిటి,భవిష్యత్ గ్యారంటి' కార్యక్ర మం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆమె ఇంటింటికివెళ్లి బాబుషూరిటి, భవిష్యత్ గ్యారంటి కోసం, అలాగే టిడిపి మేనిఫెస్టో కోసం వివరించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ-దేశంలో భవిష్యత్‌కు గ్యారంటి ఇస్తున్నది ఒక్క చంద్రబాబు మాత్రమేనన్నారు. బాబుతోనే రాష్ట్రప్రజలకు గ్యారంటి ఉందని ఆమె అన్నారు. ఏఒక్క హామీ నెరవేర్చని జగన్‌కు రానున్న ఎన్నికల్లో ఓటుఅడిగే నైతికహక్కు లేదన్నారు. యువతకోసం స్కిల్‌డెవలప్‌మెంటు పెట్టిన చంద్రబాబుపై లేనిపోని నిందులుమోపి, అతనిని జైల్లోపెట్టి అతని ఆరోగ్యం క్షీణించేలా చేసారన్నారు. వైసిపిపాలనలో వెతికిగా అభివృద్ధి కనబడదని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలని ఆమె కోరారు. వైసిపిపాలనలో పంచాయితీలు నిధులు పక్కదోపట్టి సర్పంచులు నిర్వీర్యమయ్యారని, పంచాయితీలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజీలు నిర్మించలేని వైసిపి ఎందుకన్నారు. సంక్షేమం అందరికీ అనిచెప్పి కోతలు విధించారని, ప్రతిపక్షాలపై వివక్ష చూపుతున్నారని, టిడిపి అధికారంలోనికి వస్తే అందరికీ అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో అందిస్తామన్నారు. ప్రజాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబుపై రోజుకొకకేసు పెడుతూ వేధిస్తున్నారని, ఇది రాష్ట్రప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపిమండలాధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, కొర్రురామమూర్తి, స్వామినాయుడు, గర్రంగిరాజేశ్వరి, పుష్పలత, కొర్రుపుల్లయ్య, వజ్రపురమణ,చాపలప్రసాద్, కబ్బిడి కుమారి, కె,వరలక్ష్మి, ఆదిలక్ష్మి, వారాకొండలరావు, డి.రమణమ్మ, పూర్ణదేవి, చెక్కచంటిబాబు, రమేష్ తదితరనేతలు పాల్గొన్నారు. సీనియర్‌టిడిపినేత ఏలూరురత్నంను పరామర్శించిన గిడ్డిఈశ్వరి : ఇటీవల ద్విచక్రవాహన రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న టిడిపినేత ఏలూరు రత్నంను సోమ వారం మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి, మండలటిడిపినేతలతో కలిసి కొండగోకిరి గ్రామంవెళ్లి పరామర్శిం చారు. ప్రమాదం జరిగినతీరును, చికిత్స అందుతున్న విధానాన్ని అడిగితెలుసుకుని, ధైర్యం చెప్పారు

# ముకుడుపల్లిలో నవనిర్మాణసమితి రక్షితమంచినీరు



కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, ముకుడుపల్లిలో నవనిర్మాణసమితి ఆధ్వర్యంలో నిర్మించిన రక్షితమంచినీటిపథకాన్ని సోమవారం సర్పంచ్ సాగినముత్యాలమ్మ, తనయుడు వార్డుమెంబరు సాగినసంజీవ్, నవనిర్మాణసమితి ప్రతినిధులు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీమతి వంతలకుమారి, వంతమర్రి గ్రామపెద్దలు వంతలనారాయణ, బాలన్న, గ్రామవాలంటీర్ సాగినరమణ, సంస్థమేనేజర్ ఎం.వీరనాయుడు, సూపర్‌వైజర్ ఎల్.కృష్ణ, కమిటిసభ్యులు నాగేష్, ప్రసాద్, రమేష్, బుజ్జిబాబు, వెంకట్, సత్యనారాయణ, ముకుడుపల్లి గ్రామపెద్దలు, యువతీయు వకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..

## ప్రజల సమస్యలు పరిష్కారించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కె కె రాజు

విశాఖపట్నం నవంబర్ 13, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్య లు పరిష్క రించే దిశగా విశాఖ ఉత్తర నియోజ కవర్గ సమన్వయ కర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సోమవారం విశాఖ ఉత్తర నియోజ కవర్గ పార్టీ కార్యా లయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్య లను కె కె రాజు కి స్వయం గా వచ్చి విన్నవించారు వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దర ఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరించారు మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## బ్యూరోక్రాట్స్ చట్టానికి లోబడి పనిచేయాలి



అగనంపూడి, నవంబర్ 13, ప్రభాతవార్త

అఖిలభారత సర్వీసుకు చెందిన బ్యూరో క్రాట్లు నిబంధనలు కట్టుబాట్లు చట్టాన్ని అతిక్రమించి ముఖ్య మంత్రి మెప్పుకోసం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కొంతమంది కట్టు బానిసలుగా మారిపోతున్నారని భవి ష్యత్తులో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత తప్పుడు పనులకు ప్రోత్స హించిన వారందరికీ శిక్ష తప్పదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్ జగన్‌రెడ్డి పరిపాలనలో బ్యూరోక్రాట్లపై మండిపడ్డారు. నిబంధనలను గుర్తించలేని వ్యక్తి ప్రధాన కార్యదర్శి జోహార్ రెడ్డి పదవిలో కొనసాగించడం ఔచిత్యం ఏమిటని నాగజగదీష్ ప్రశ్నించారు. అధికార దర్పానికి చిప్పొంగా ఉండలేని అధికారులు ఒక రాజకీయ పార్టీకి బానిసలుగా వ్యవహరించడం ఏంటని గ్రామసచివాలయాలు మండల స్థాయి కార్యాల యంలో వద్ద వైసీపీ జెండాలు ప్రభుత్వ సిబ్బం దితో ఆవిష్కరించడం ఏమిటని 50సంవత్సరాలు స్వతంత్ర ఆంధ్ర ప్రదేశ్ లో ఏ విధంగా ఏ రాజకీయ పార్టీ కూడా వ్యవహరించలేదని కేవలం వైసీపీ పార్టీ మాత్రమే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని సభ్య సమాజం సిగ్గుపడే విధంగా జగన్‌రెడ్డి తీరు ఉందని రాష్ట్ర గవర్నర్ చూసి చూడనట్టుగా వ్యవహరించడం ఏమాత్రం న్యాయంగా లేదని అన్నారు. ప్రభుత్వ సిబ్బందితో వైసీపీజెండాలను ఎగిరి వేయించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని జిల్లా కలెక్టర్లను ఏ మని ఏ పేరాలి? ఇది ఎంతవరకు సబబు ముఖ్యమంత్రికి ఆయన కుటుంబానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అరెస్టు చేస్తున్న పోలీసులకు వైసీపీ నాయకులు వారి అక్కసులు కూడా స్వాధీనం చేసు కుంటామని సాక్షాత్తు వైసీపీ ఏజెంట్ అయిన సిఐడి చీఫ్ సంజయ్ హెచ్చరించడం తన పరిధి దాటి వ్యవహరించడం దేనికి సంకేతం ఇస్తుందని, ఏపీ భారత రాజ్యాంగం అమలు జరుగుతున్నట్లు లేదని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమానికి వారధిగా చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి 7లక్షల కోట్లు అప్పుతీసుకు వచ్చిన రెండున్న లక్షల కోట్లు మాత్రమే సంక్షేమా నికి కేటాయించిన పెద్దమనిషి మిగతా 5లక్షల కోట్లతో కొత్తగా ఒక ప్రాజెక్టు కట్టలేదని రోడ్లకు మరమ్మత్తులు చేయలేదని నిర్మాణ రంగాన్ని కుదేలు చేశారని రైతుల దుస్థితి చెప్ప నవసరం లేదని నిరుద్యోగులకు ఉపాధి కల్పించలే కపోయారని, 27లక్షల గృహాల నిర్మిస్తామని చెప్పి గాలికి వదిలేసారని మిగతా 5 లక్షల కోట్లు ఎవరి ఖాతాలో జమ అయ్యే జగన్‌రెడ్డి ఒక్క విషయంలో రికార్డు నెలకొల్పారని ఐదేండ్ల రాజకీయ ప్రత్యర్థులపై 60వేల కేసులు పెట్టి దేశంలోనే రికార్డు నెలకొల్పేరని ఎద్దువా చేశారు. బ్యూరోక్రాట్లు అసమర్థతను ఆలుసుగా తీసుకొని కింద అధికారులు రెచ్చి పోతున్నారని అందుకు ఉదాహరణ దొంగ ఓట్ల నమోదులో రాష్ట్రంలో 27లక్షలు ఓట్లు ఒకే డోర్ నెంబర్‌తో నమోదుతున్న ఎన్నికల కమిషన్ గాని ర్రాష్ట్ర ఎన్నికల అధికారి గాని జిల్లా అధికారి యం త్రాంగం కాని చోద్యం చూస్తున్నారు. తప్పుఓటరు లిస్ట్ అవకతవకలపై చర్యలు తీసుకోవ డంలో విఫలమయ్యారని జగన్రెడ్డి ఓటమి భయంతో దొంగ ఓట్లనే నమ్ముకొని అధికారిన్ని దుర్వి ని యోగం చేస్తూ అదికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని విరుచుకుపడ్డారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ అధికారి ప్రతినిధి కడిమిశెట్టి నరసింగరావు పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.

## అన్నసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్



విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త

పోర్టు ఆసుపత్రి సమీపంలో ఎరుమేలి అయ్యప్ప అన్నసమారాధన ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములను అన్నసమా రాధన కార్య క్రమం గత కొంతకాలంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఎమ్మెల్సీ వంశీకృష్ణయాదవ్ అన్నసమారాధన కార్యక్రమంఒ పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు వంశీ ని పూర్ణ కుంభంతో స్వాగతం పలికి అయ్యప్ప స్వామి వారి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం అయ్యప్ప స్వామి లకు కాసేపు వడ్డించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ మానవ సేవయే మాధవ సేవల అని దీక్షలో వున్న స్వాములకు సేవ చేయడం గొప్పవరం గా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ఎరుమేలి ట్రస్ట్ సభ్యులు నిర్వహకులు భక్తులు పాల్గొన్నారు.

## 85వ వార్డు లో బాబు షూరిటీ కార్యక్రమం నిర్వహన

విశాఖపట్నం, నవంబర్ 13, ప్రభాతవార్త



బాబు షూరిటీ కార్యక్రమాన్ని 85వ వార్డు లో పినమడక గ్రామంలో 85వవార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. అలాగే ఇంటింటికి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేస్తూ గ్యారెంటీ బాండ్లను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో విందుల రాజు, గుర్రం నూక రాజు, భంధం ధనబాబు, అందడిబోయిన మంగరాజు, గురుమూర్తి, బోయన్న ఇల్లపు ఈశ్వరరావు, డొక్కా రమేష్, మొల్లికోటి ముచ్చురాజు, మేడి శెట్టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఆకాశదీపం



విశాఖపట్నం నవంబర్ 13, ప్రభాతవార్త

బురుజుపేట వన్‌టౌన్ నందు వేంచేసిన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా ప్రారంభించు ఆకాశ దీపం కార్యక్రమం నిర్వహించుట జరిగినది సాయంత్రం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయం ఆగు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం అంబికాబాగ్ నందు కార్తీక మాసం సందర్భంగా ప్రారంభించు ఆకాశదీపం కార్యక్రమం నిర్వహించుటం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు, ఎం ధనలత, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం ఆలయ సహాయ కార్యనిర్వహణాధికిరి కె తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

## జగనన్న ప్రగతి పదం పోస్టర్ విడుదల

విశాఖసిటీ నవంబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి వింగ్ ఆధ్వర్యంలో జగనన్న విడుదలచేశారు. రానున్న రోజుల్లో కూడా జగనన్న ముఖ్యమంత్రి గానే ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటూన్నారని విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు తెలిపారు. వైసీపీ కోసం తిరిగి గట్టిగా ప్రజలలోకి తీసుకొని వెళ్ళాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో , ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్, రాష్ట్ర అదనపు కార్యదర్శి రవిరెడ్డి, సీని యర్ నాయ కులు అక్కరమాని వెంకట్రావు, ఐటి వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లు మధు సంపత్ రవికాంత్ , గిరిధర్, రాష్ట్ర కార్య దర్శి జగదీష్, జిల్లా ఐటి అధ్యక్షులు బొండ ఉమ, జోనల్ ఇంచార్జ్ జగదీష్ మెంబెర్స్ రమేశ్, శ్రీనివాస్, సూరి బాబు, నరేష్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.


వార్త

# రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ — ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## సంక్షేమానికి,సమాజసేవకు బ్రాండ్ అంబాసిడర్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి

జగదాంబ, నవంబర్ 13, ప్రభాతవార్త



ఎవరైనా సేవ చేయా లంటే డబ్బు సంపాదిం చడానికి అమెరికావెళ్ళి స్థిరపడతారు, కాని అమెరికా నుంచి విజయవాడ వచ్చి సేవచేయ డానికి విజయవాడకు విచ్చేసి సేవాకార్య క్రమాలు చేపడుతున్న కట్టెపోగు సంపత్‌కుమార్‌ను ఇటీవల రెండోసారి నియమితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రక్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ అభినందించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోనిసంపత్ ఎస్టేట్ ఆవరణలో ఘనంగా జరిగిన కృతజ్ఞత స్తుతి ఆరాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తనకుక్రైస్తవ సమాజానికి సేవచేయడానికి రెండోసారి ఈ పదవిలో నియమించినందుకు సిఎం జగన్మోహనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కట్టెపోగు సంపత్‌కుమార్ తన ఎస్టేట్లోని పదవ వంతు భాగాన్ని దేవునికి సమర్పించడం ఇతరులక ఎంతో ఆదర్శమన్నారు. ఆయనిచ్చిన 10 సెంట్ల భూమిలో దేవుని మందిరాన్ని నిర్మిస్తానని చెప్పడం ఎంతో గొప్ప విషయమన్నారు. అంతేకాకుడా దేవుడు చెప్పిన మాటలను క్రమం తప్పకుండా అనుసరిస్తున్న తీరును అభినందించరు. ఆయన బైబిల్‌లో చెప్పినట్టు 'నిన్ను వలె నీ పొరుగువారిని ప్రేమించుము' అనే మాటలను నిజం చేస్తూ క్రైస్తవ సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఆయన చేస్తున్న సేవాకార్యక్ర మాలకు సహకరిస్తున్న ఆయన సతీమణి, కుటుంబ సభ్యులను కొనియాడారు. నీతిమంతుని జ్ఞాపకం చేసుకొనుట ఆశీరా ్వదకరమన్న మాటను మనం ఆచరించాలని సూచించారు. సంక్షేమానికి,సమాజసేవకు బ్రాండ్ అంబాసిడర్ సిఎం జగన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులుగా బిషప్ రక్షణానందం మాట్లా డుతూ క్రైస్తవుంటేనే కృతజ్ఞత కల్గి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసప్ సర్జన్ రాజు, బిషప్ విశ్వప్రసాద్ బిషప్ సుందర్‌సింగ్, బిషప్ కృపావరం, బిషప్ మో జెస్, రెవరెండ్ రమేష్‌బాబు, బీరారాజు, అబ్రహాం,సుధాకర్,జీవన్ పాల్గొన్నారు.

## నేటి నుండి జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు, నాటక పుస్తకాల ప్రదర్శన

జగదాంబ, నవంబర్ 13,ప్రభాతవార్త

జాతీయ గ్రంధాలయ వారోత్స వాలు సందర్భంగా ఈనెల 14వ తేదీనుండి 20వ తేదీ వరకు నాటకాల పుస్తకాల సాహిత్య పుస్తక ప్రదర్శన విశాఖపట్నం ద్వారకానగర్,వైభవ్‌జ్యూయలర్స్ ఎదురుగా గల ఆర్టీసి షాపింగ్ కాంప్లెక్స్‌లో భారతదేశ నాటక రంగ చరిత్రలో తొలి నాటక గ్రంధాలయ-రంగసాయి నాటక గ్రంధాలయంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ నాటకాల పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని గ్రంథాలయ వ్యవస్థాపకుడు బాదంగీర్‌సాయి, కన్వీనర్ నాగనబోయిన నాగేశ్వరరావు మీడియాకు తెలియచేసారు. విశాఖ ప్రజలు, నాటక అభిమానులు, బాలబాలికలు, విదార్థిని విద్యార్థులు ప్రతీ ఒక్కరు విచ్చేసి గ్రంథాలయ వారోత్స వాలను విజయవంతం చేయాలని కరారు.

## దీపావళి ఆనందాలను పంచుకున్న వివేకానంద ఆశ్రమ వాసులు

జగదాంబ, నవంబర్ 13, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద సంస్థ ఆశ్రమంలో గల ఆశ్రమ వాసులు దీపా వళిని సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు మధ్య ఆనంద సంతో షాలతో జరుపుకున్నారు. ఆశ్రమ వాసులకోసం దీపావళికి ముందురోజే బాణాసం చు లను కొనుగోలుచేసి వారందరి సంతోషాలకు కారణమయ్యారు.ఈ సందర్భంగా కాకం పువ్వొత్తులు, పటాసులు కాల్చి వృద్ధులు సంతోషించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వైయస జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రికావాలి

### టెక్కలి వైసీపీ నాయకులు గురునాధ్‌యాదవ్ పాదయాత్ర



విశాఖసిటీ నవంబర్ 13, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వేడుకుంటూ శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు గురునాథ్ యాదవ్ పాదయాత్ర చేపట్టారు, అందులో భాగంగా సోమవారం విశాఖ ఎండాడలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. విశాఖజిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, శాసనమండలి సభ్యులు వంశీకృష్ణశ్రీనివాస్‌యాదవ్, పాఈర్ట నాయకులు అక్కరమాని వెంకటరావు, రవిరెడ్డి వారిని సాధరంగా ఆహ్వానించి జగన్‌మెహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ చేస్తున్న యాత్ర విజయవంతం కావాలని ఆశీస్తూ గురునాద్ యాదవ్‌ని సత్కరించారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ నాలుగేళ్ల పరిపాలనలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా అమలు చేశారన్నారు. అర్హులైన అక్క చెల్లెమ్మలకు , అన్నదమ్ములకు, అవ్వాతాతలకు పాదదర్శకంగా లంచాలకు ,విపక్షతకు తావులేకుండా సంక్షేమ ఫలాలు , ఫించన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పథకాల ద్వారా అర్హులైన పేదలందరీ డిబిడి,నాన్‌డిబిడి ద్వారా అందించిన లబ్ది ఆనందదాయకం అన్నారు. గత ప్రభుత్వపాలన నేడు జగనన్న సూరిపాలన వ్యత్యాసం చూసుకోవాలని ప్రతీ పేదవారికి అన్నీ సంక్షేమ ఫలాలు అందించాలనే సదుద్దేశ్యంతో ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని హర ్షం వ్యక్తం చేశారు. ఇటువంటి నాయకుడు మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజల ఆశీస్సులతో పాటు ఆ వేంకటేశ్వరస్వామి దీవెనలు మెండుగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ పాదయాత్ర చేపట్టినట్లు గురునాథ్ యాదవ్ చెప్పారు. పాదయాత్ర చేసినవారిలో కే.మల్లేశు,పి.సాయి, కర్రీ జగదీష్, కే.నవీన్‌ఉన్నారు.

## టీడీపీ నాయకులు పై తప్పుడు ఆరోపణలు

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్



విశాఖసిటీ నవంబర్ 13, ప్రభాతవార్త

టీడీపీ నేత కిలారు రాజేష్‌పై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎం.వి.ప్రణవ్‌గోపాల్ తెలిపారు. వైసీపీ కక్ష సాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తూన్నాం మని అన్నారు. కిలారు రాజేష్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారే తప్ప ఆరోపణలపై ఒక్క ఆధారం కూడా చూపించలేకపోయారని ఆయన తెలియజేశారు. హైదరాబాద్‌లో రాజీవ్ ని దుండగులు వెంబడించడం వెనుక ఉన్న కుట్రను బయటపెట్టాలని ఆయన తెలిపారు. ఈ కుట్ర తాడేపల్లి ప్యాలస్ కనుసన్నల్లోనే జరిగిందని ఆయన ఆరోపించారు. రాజేష్‌కి ఏమైన జరిగితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. గత నాలుగన్న ఏళ్లుగా టీడీపీ నేతలను అక్రమకేసులు, తప్పుడు ఆరోప ణలతో మానసిక వేదనకు గురిచేస్తూన్నా రని వచ్చేది టీడీపీ ప్రభుత్వమే అని ఇంతకు పదిరేట్లు క్షోభ అనుభవిస్తారని ఆయన హెచ్చరించారు.


IN THE COURT OF THE HON'BLE I-ADDL.DISTRICT JUDGE, AT : MALKAJGIRI, MEDCHAL DIST
O.S.NO: 1207 OF 2022

Between:
KOLA PENTAIAH ...Plaintiff
AND
S.SATHYANARAYANA & OTHERS ...Defendants

To
SMT. GUMMA UMA DEVI, W/o. P.Gopala Krishna, Age 70 years, Occ: Rtd. Employee, R/o. B.No.71, Zinc Quarters, Visakhapatnam, Andhra Pradesh-530015.

Take Notice that the above suit is filed against you for Suit for recovery of possession and Declaration of Title and declare the defendants documents as null and void with the consequential relief of Perpetual Injunction in respect of agricultural land admeasuring Ac.2-05 Guntas (out Ac.3-13½ Guntas) in Sy. No.149/1/1/1/A, situated at Cheeryal Village & Grampanchayat, Keesara Mandal, Medchal District.

That after service of summons from the Hon'ble Court, it was reported by the Nazarat that summons were returned with an endorsement "there is no such quarters existing", as such the Hon'ble Court ordered for this paper publication.

To take notice that, the matter is posted on dated 28-11-2023 for your appearance. You are here by informed to appear in the Court at 10:30 AM on that day either in person or through your counsel. Failing which the matter would be decided in your absence and will be heard ex-parte.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- R.Vinod Kumar, K.Rajini Ganesh
Advocates
Office: H.No: 1-4-80/195A, First Floor, SBO Colony, Hi-Tension Road, Sainikpuri, Medchal-Malkajgiri District-094, Cell: 9948098480.


## కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఐఎఫ్ఆర్ఎఫ్ హర్షం

జగదాంబ, నవంబర్ 13, ప్రభాతవార్త

గతనెలరోజులుగా ఇజ్రాయిల్, పాలస్తీనాపై దాడి చేస్తు మారణహోమానికి ఎంతో మంది పాలస్తీనీయులు చనిపోయారు. అన్ని అంత ర్జాతీయ చట్టాలను,మానవ హక్కులను కాలరాస్తున్నది.. ఈ నేపథ్యంలో కాల్పుల విరమణ పాటించాలని, పౌరులదరికీ రక్షణ కల్పించాలని ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తు ఐక్య రాజ్యసమితి తెచ్చిన తీర్మాణానికి అనుకూ లంగా భారత్ ఓటు వేసింది. ఆ విధంగా ఆలీనోద్యమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. హింస...తీవ్రవాదాన్ని... ఉగ్రవాదా నికి భారత్ వ్యతిరేకమని తెలియచేసింది. గతంలో భారత్ ఈ అంశంపై తటస్త వైఖరి అవలంబించి ప్రతిపక్షాల, పౌరసమాజం .మా నవ హక్కుల కార్యకర్తల విమర్శలకు గురిఅయ్యింది. ఈ చర్యపట్ల ఇంటర్నేషనల్ అసోసియే షన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ (ఐఎఫ్ఆర్ఎఫ్) తమ హర్షాన్ని తెలిపిందని చైర్మన్ నరవప్రకాశరావు తెలిపారు.

## జన నివాసాల మధ్య చెత్త నిల్వాలు ఉంచరాదు

### -అగనంపూడి అఖిలపక్షాల డిమాండ్



అగనంపూడి, నవంబర్ 13, ప్రభాతవార్త

జీవీఎంసీ 85వ వార్డు దిబ్బలపాలెం బొర్రమాంబ ఆలయము ప్రక్కన ఉన్న స్కాప్ దుకాణం దీపావళి సందర్భంగా తారాజువ్వలు పడి మంటల్లో దగ్ధమైనది సదురు సంఘటన సందర్శించిన అగనంపూడి అఖిలపక్ష నాయకులు ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారా యణ పాల్గొని మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న అగనంపూడి నేడు కాలుష్యానికి కేరాఫ్ అడ్రస్‌గా తయారయింది. జననివాసాల మధ్యలో ఇష్టను సారంగా స్క్రాప్ దుకాణాలు పెట్టి ఎక్కు వగా ప్లాస్టిక ముఖ్యంగా ఫార్మా సిటీ నుంచి వచ్చే కెమికల్ వ్యర్థాలు స్టాక్ ఉంచటం వల్ల సాధారణంగా ఆ పరిస్థితి ప్రాం తాల్లో పొల్యూషన్ ఎక్కువగా అయినది రాత్రి జరిగిన మంటల్లో విపరీతమైన విషవా యు వులు చెలరేగి చిన్నపిల్లలు వృద్ధులు చాలా ఇబ్బంది పడ్డారు. . జననివాసాల మధ్య స్క్రాప్ షాపులకు పర్మిష న్స్ ఇవ్వకూడదని డిమాండ్ చేస్తుశారు. స్క్రాప్ షాపు యాజ మాని సత్తిబాబు ని అఖిల పక్ష నాయకులు నిలదీ యగా గ్రామ పెద్దలు సమక్షం లో రెండు వారాల్లో ఇచ్చట ఉన్న రెండు స్క్రాప్ తీసివే స్తానని చెప్పడం జరిగింది. ఐఎన్‌టి యుసి నాయకులు నెదిరెడ్ల హరినాథ్ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో వైఎస్ఆర్సిపీ నాయ కులు ఎల్వీ రమణ కొలిపాక అప్పారావు, టిడిపి నాయకులు తలారి వెంకటరమణ, మొల్లి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు, చిన్నఅబ్బాయి ఉరుకూటి అప్పలరాజు, టిఎన్టియుసి నాయకులు శిరంశెట్టి బాబ్జి, ఈపీఎస కన్వీనర్ విందుల వరహాలు నిర్వాసిత నాయకులు విందుల మోహనరావు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
ఆశీలమెట్ట బ్రాంచ్, ప్లాట్ నెం.103, డి.నెం.47-7-41, 4వ లేన్, ద్వారకానగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0891-2754240, 2703643, ఇ-మెయిల్ : asilme@bankofbaroda.com

**స్వాధీనతా ప్రకటన**
(రూల్ 8(1) మరియు (2) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలమెట్ట బ్రాంచ్, విశాఖపట్నం** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **తేది.31.07.2023 నాటికి రూ.66,09,799/- (అక్షరాల అరవై ఆరు లక్షల తొమ్మిది వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) (తేది.31.07.2023 వరకు వడ్డీతో సహా)** + భవిష్య వడ్డీ + ఇతర ఛార్జీలు ఏమైనా ఉన్నచో నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత : శ్రీ వాసుపల్లి యల్లాజీ రావు,** నివాసం 14-15-93, భీమునిపట్నం, విశాఖపట్నం-531163. **సహ-ఋణగ్రహీత : శ్రీ వాసుపల్లి ధర్మ తేజ, తండ్రి. యల్లాజీ రావు,** నివాసం 14-15-93, భీమునిపట్నం, విశాఖపట్నం-531163 **(ఖాతా నెం.12700400000316 & 12700600003920)** వారిని కోరుతూ **తేది.01.08.2023 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత మరియు సాదారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి రూల్ 8తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.09.11.2023 న స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **తేది.31.07.2023 నాటికి రూ.66,09,799/- (అక్షరాల అరవై ఆరు లక్షల తొమ్మిది వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) (తేది.31.07.2023 వరకు వడ్డీతో సహా)** + భవిష్య వడ్డీ + ఇతర ఛార్జీలు ఏమైనా ఉన్నచో తిరిగి చెల్లించే వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలమెట్ట బ్రాంచ్, విశాఖపట్నం** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

**స్థిరాస్తి వివరములు**
విశాఖపట్నం, జివిఎమ్‌సి పరిధిలోని భీమునిపట్నం మండలం, భీమునిపట్నం ఎస్.ఆర్.ఓ., అసెస్‌మెంట్ నెం.1089008241, పట్టా నెం.27, డి.నెం.10-39-1 దగ్గర, బ్లాక్‌నెం.39, వార్డు నెం.39, ఎమ్ఇ స్కూల్ దగ్గర, సంగవలస గ్రామం యొక్క సర్వే నెం.125/13 ప్రకారం 1694 చ॥గ॥లు లేదా 1422.96 చ॥మీ॥లు విస్తీర్ణంలోని మొత్తం షెడ్యూల్ ఖాళీ రిజిష్టర్డ్ స్థలం. **హద్దులు : ఉత్తరం :** వడికల గురువులు గారికి చెందిన భూమి, **తూర్పు :** వడికల రఘు గారికి చెందిన ఆస్తి, గెడ్డ భాగం, **దక్షిణం :** నీటి గెడ్డ, **పడమర :** మున్సిపల్ రోడ్డు.

తేది : 09.11.2023 సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



इंडियन बैंक **ఇండియన్ బ్యాంక్**
అనకాపల్లి శాఖ
2-2, గోగులరాజు కాంప్లెక్స్, చోడవరం బస్టాప్ ఎదురుగా, అనకాపల్లి - 531 001, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్:08924-222584.

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, అనకాపల్లి శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.14-12-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, అనకాపల్లి శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.08-11-2023 నాటికి రూ.2,05,19,936/- (అక్షరాల రెండు కోట్ల ఐదు లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1.** మెస్సర్స్ ఆదిత్యాయిని నాన్ ఓవెన్ బ్యాగ్స్, **ప్రొప్రయిటర్ : శ్రీ బి. కనకరాజు,** తండ్రి : వెంకటరావు, డి.నెం.4-61, శారద నగర్, మెయిన్ రోడ్డు, అనకాపల్లి - 531001. **2. శ్రీ సిహెచ్. రఘునాధరావు,** తండ్రి : అప్పల నరసింహరాజు, 31-19-1/9, మాస్టర్స్ ప్లాజా, 303, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530 046.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, కొత్తూరు గ్రామం, తుమ్మలపాల శివారు, 13వ వీధి, శారద నగర్, కొత్త ఎస్.నెం.603/1ఎ, పాత ఎస్.నెం.630/1, పట్టా నెం.160, డి.నెం.5-69 వద్ద 120.16 చ॥గ॥ల విస్తీర్ణం గల ఫ్యాక్టరీ భూమి మరియు 3042 చ॥అ॥లు క్రింది, మొదటి, రెండు మరియు మూడు అంతస్తులతో (3 ఫ్లోర్స్) మెషినరీతో గల భవనం యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు : తూర్పు :** కసిరెడ్డి సూర్య ప్రకాశరావు, మళ్ళ రామారావు, మళ్ళ సూకరత్నం మరియు వీరమాచనేని జయప్రద గార్ల ఆస్తి కొరకు గల ఉమ్మడి గోడ, **దక్షిణం :** కొణతాల నూకాలమ్మ గారికి చెందిన స్థలం, **పడమర :** ద్వారపు రెడ్డి రవీంద్రనాధ్ గారి ఇల్లు, **ఉత్తరం :** కసిరెడ్డి సూర్య ప్రకాశరావు, మళ్ళ రామారావు, మళ్ళ సూకరత్నం మరియు వీరమాచనేని జయప్రద గార్ల ఆస్తి కొరకు గల ఉమ్మడి గోడ. <br> **ఆస్తి ఐడి నెం.: IDIB3192245836** | రూ. 34.30 లక్షలు (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే) | రూ. 3.43 లక్షలు (అక్షరాల మూడు లక్షల నలభై మూడు వేల రూపాయలు మాత్రమే) | **14-12-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.13.12.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : అనకాపల్లి సం/- అధీకృత అధికారి,
తేది : 10-11-2023 ఇండియన్ బ్యాంక్



इंडियन बैंक **ఇండియన్ బ్యాంక్**
గాజువాక శాఖ
2-1-16, వి.వి. కృష్ణ ప్లాజా, ఎన్‌హెచ్-5, బిహెచ్‌పివి ఎదురుగా, రామ్‌నగర్, మింది రోడ్డు, విశాఖపట్నం. ఫోన్ : 0891-2700200

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.14-12-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, గాజువాక శాఖ, విశాఖపట్నం**కు బకాయి మొత్తం **ది.08-11-2023 నాటికి రూ.5,22,667/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల అరవై ఏడు రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1.** మెస్సర్స్ ఈజీ కాపీ సొల్యూషన్స్, **ప్రొప్రయిటర్ : శ్రీ షేక్ మదీనా బాషా,** ద్వారకా నగర్, 5వ లైన్, విశాఖపట్నం - 530016. **2. శ్రీ షేక్ మదీనా బాషా (ఏకైక ప్రొప్రయిటర్),** తండ్రి : షేక్ అబ్దుల్ గఫర్, ద్వారకా నగర్, 5వ లైన్, విశాఖపట్నం - 530016. **3. శ్రీ షేక్ మదీనా బాషా (నివాస చిరునామా),** తండ్రి : షేక్ అబ్దుల్ గఫర్, డోర్ నెం.16-135, ప్రియదర్శి కాలనీ, సెక్టార్-5, అరిలోవ, విశాఖపట్నం - 530040. **4. శ్రీ షేక్ అబ్దుల్ గఫర్ (హామీదారు),** తండ్రి : షేక్ అలీ, డోర్ నెం.16-135, ప్రియదర్శి కాలనీ, సెక్టార్-5, అరిలోవ, విశాఖపట్నం - 530040.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **తనఖా ఆస్తులు :** ద్వారకా నగర్ రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, జివిఎమ్‌సి ఏరియా పరిధిలో, అల్లిపురం వార్డు, బ్లాక్ నెం.23, టి.ఎస్.నెం.653, ప్లాట్ నెం.74 సి లోని 500.5/9 చ॥గ॥లు లేదా 418.526 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 7 చ॥గ॥లు లేదా 5.85 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలో భారత్ టవర్స్ క్రింది అంతస్తు నందు 305 చ॥అ॥ల (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా) విస్తీర్ణంతో గల షాప్ నెం.12 ఆస్తి. **హద్దులు : తూర్పు :** శ్రీమతి కె. వెంకట రత్నమ్మ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** ఇంటి డి.నెం.47-7-25తో గల శ్రీమతి సిహెచ్. సుశీల గారికి చెందిన ఆస్తి, **పడమర :** శ్రీమతి కె. బేబీ సరోజ గారి ఫ్లాట్ నెం.73 సి, **ఉత్తరం :** 40 అ॥ల రోడ్డు. **షాప్ నెం.12 హద్దులు : తూర్పు :** షాప్ నెం.13, **దక్షిణం :** ఇంటి డి.నెం.47-7-25తో గల శ్రీమతి సిహెచ్. సుశీల గారికి చెందిన ఆస్తి, **పడమర :** షాప్ నెం.11, **ఉత్తరం :** షాప్ నెం.17. <br> **ఆస్తి ఐడి నెం.: IDIB3145590934** | రూ. 20,86,000/- (అక్షరాల ఇరవై లక్షల ఎనభై ఆరు వేల రూపాయలు మాత్రమే) | రూ. 2,09,000/- (అక్షరాల రెండు లక్షల తొమ్మిది వేల రూపాయలు మాత్రమే) | **14-12-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనదానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనదానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించదానికి చివరి తేది మరియు సమయం : ది.13.12.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com/auction/home/ibapi**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తునప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : గాజువాక సం/- అధీకృత అధికారి,
తేది : 10-11-2023 ఇండియన్ బ్యాంక్

# ట్రాఫిక్ నిబంధనలను గౌరవిద్దాం...

## ప్రమాదాల నివారణకు సహకరించండి.... వాహనదారులకు జిల్లా ఎస్పీ మురళీకృష్ణ సూచన ...

నక్కపల్లి/ఎస్ రాయవరం, నవంబరు 13, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై వాహనాలు నడిపే వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తూ ఆ నిబంధనలను పాటిస్తూ పోలీస్ సిబ్బందికి సహ కరిస్తే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించిన వారు అవుతారని అలాంటప్పుడు రోడ్డు ప్రమాదాలు నివారణకు సాధ్యమవు తుందని జిల్లా పోలీసు అధికారి కె.వి.మురళీకృష్ణ సూచిం చారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఆయన సోమవారం సాయంత్రం నక్కపల్లి, ఎస్.రాయ వరం మండలం అడ్డురోడ్డులోని నక్కపల్లి సర్కిల్ కార్యాలయంను సందర్శించి రోడ్డు ప్రమాదాల నివారణపై సిబ్బందితో మాట్లాడారు. ముందుగా నక్కపల్లి పోలీస్ స్టేషన్‌లో పలు నేరాలకు సంబంధించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు పలు నేరాలకు సంబంధించి ఏ విధంగా వ్యవహరించాలి అనేదానిపై ఎస్సై విభూషణరావుతోపాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు అడ్డరోడ్ సర్కిల్ కార్యాలయానికి వచ్చిన జిల్లా ఎస్పీ మురళీకృష్ణ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రాణం చాలా విలువైనదని ఆ ప్రాణాన్ని రక్షించుకునేం దుకు జాతీయ రహదారిపై ప్రయాణం చేసేటప్పుడు పలు జాగ్రత్తలతో వేగవంతమైన ప్రయాణాన్ని మానుకొని గమ్య స్థానానికి చేరుకునేందుకు కొద్ది ముందుగా బయలుదేరి వెళ్లే ప్రదేశానికి జాగ్రత్తగా చేరుకుంటే మనం బాగుంటాం మనపై ఆధారపడే కుటుంబాలు కూడా బాగుంటాయని వాహన దారులకు పిలుపునిచ్చారు. ప్రధానంగా డ్రైవింగ్ మీద అవగాహన లేని పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని కోరారు. జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు ఆయా సర్కిల్ పరిధిలోని ఉన్న సిబ్బందికి నివారణకు సంబంధించి ఎప్పటికప్పుడు కాన్ఫరెన్స్ ద్వారా ప్రతిరోజు సూచనలిస్తున్నామన్నారు. జిల్లాలో గత ఏడాది అక్టోబర్ నుండి ఈ ఏడాది అక్టోబర్ వరకు ప్రమాదాలు పెద్దగా జరగకుండా నివారించగలిగామని దానికి కారణం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ట్రాఫిక్ నిబంధనలను కఠిన తరం చేయడమేనని అన్నారు. జిల్లాలో ప్రతిరోజు ప్రమాదాల నివారణలో భాగంగా చేపట్టే తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రయివ్ కేసుల్లో 70% కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు. జాతీయ రహదారిపై నేరాలు నియంత్రణకు అవసరమైన చోట్ల సిసి కెమెరాల ఏర్పాటుకు ఆదేశాలు ఇచ్చామని, ఇప్పటికే చాలా చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆ విధంగా సీసీ కెమెరాలు ఉండడం వలన ఇటీవల నక్కపల్లిలో జరిగిన పింఛను సొమ్ము స్వాహాపై నక్కపల్లి సర్కిల్ సిఐతో పాటు అప్పట్లో పనిచేసిన ఎస్ఐ, సర్కిల్ ఎస్సైలు చూపించిన శ్రద్ధ అత్యంత వేగంగా రికవరీ చేసే విషయం లోను ముద్దాయిలు పట్టుకున్న విషయంలో వారు చూపించిన చొరవ అభినందనీయమన్నారు. ఇటువంటి ఎన్నో కేసులు జిల్లా పరిధిలో సకాలంలో పూర్తి చేయగలుగుతున్నామని, దానికి ప్రధాన కారణం బాధ్యతగా పనిచేసే సిబ్బంది ఉండటమే అన్నారు. ఇప్పటికే జిల్లాలోని తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఆ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణను పటిష్టపరిచామన్నారు. ప్రధాన సెంటర్ల వద్ద స్టాఫర్స్ ఏర్పాటుచేసి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాట్లు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని అలా సహకరించినప్పుడే ప్రమాదాల నివారణ తోపాటు పలు నేరాలు జరక్కుండా సహకరించిన వాళ్ళము అవుతామని, సమాజానికి ప్రతి ఒక్కరం ఉపయోగపడే వారిగా కృషి చేయాలని ఎస్పీ కోరారు. జాతీయ రహదారి వెంబడి ఉన్న దాబాలు, రెస్టారెంట్లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని అందుకు సంబంధించి నిబంధనలు పాటించకపోతే సీజ్ చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. యువత చెడు మార్గం పట్టకుండా తల్లిదండ్రుల ఆశయాలు అనుగుణంగా మంచి జీవితాన్ని నిర్మించు కునేందుకు గ్రామాల్లో చదువుతున్న కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నామని అందుకు ఇప్పటికే జిల్లాలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. పాయకరావుపేట నియోజక వర్గ పరిధిలో ఉన్న యువతకి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. జిల్లాలో స్పందన ద్వారా అనేకమైన సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని ఇప్పటికే చాలా ఫిర్యాదులపై ఇరుపక్షాలకి కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో స్నేహపూర్వకమైన వాతావరణం ఉన్నప్పుడు ఆ గ్రామంలో నేరాలకు చోటు ఉండదని ఆ విధంగా ప్రతి ఒక్కరు మనస్పర్ధలకు పోయి తగాదాలకు పాల్పడవద్దని సూచించారు. రానున్న కాలంలో అన్ని గ్రామాల్లో చట్టాల పట్ల అవగాహన కలిగేటట్లు యువకు లతోపాటు ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు. నక్కపల్లి సర్కిల్ పరిధిలో సిబ్బందిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. ఆయనతోపాటు నక్కపల్లి సిఐ అప్పన్న బాబు, నక్కపల్లి ఎస్ఐ విభూషణరావులు ఉన్నారు.

# ఉపమాక వెంకన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ మురళీకృష్ణ



నక్కపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

జిల్లా పోలీసు అధికారి కెవి మురళీకృష్ణ శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని సోమ వారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ప్రధాన పురోహితులు గొట్టు ముక్కల ప్రసాదా చార్యులు ఆధ్వర్యంలో పలువురు పురోహితులు గోత్రనామాలతో పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి చిత్రపటాన్ని ఆశీర్వాదం అనంతరం అంద జేశారు. ముందుగా ఆలయంలో ప్రదక్షణ నిర్వహిం చారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయ చరిత్రను పురోహితులు ఆయనకు వివరించారు. స్వామి వారిని దర్శించుకోవడం గొప్ప భాగ్యమని ఆయన అన్నారు. ఆయనతోపాటు దర్శించుకున్న వారిలో నక్కపల్లి సర్కిల్ సీఐ అప్పన్న నక్కపల్లి ఎస్సై ఏ విభూషణరావులు ఉన్నారు.

# 15న అరకులోయకు రాష్ట్ర గవర్నర్ రాక

## పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఐటీడీఏ పీవో

అరకులోయ, నవంబర్ 13, ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ బుధవారం నాడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అరకులోయలో పర్యటిస్తారని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ స్పష్టం చేశారు. ఈ మేరకు పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ సోమవారం అరకులోయలో పర్యటించి గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ భారత ప్రధాని ఈ నెల 15వ తేదీన జార్ఖండ్ రాష్ట్రంలో ప్రారంభించనున్న కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ ప్రారంభిస్తారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై మూడు వాహనాలు ఏజెన్సీ మండలాలు పంచాయతీలలో పర్యటిస్తాయని చెప్పారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలపై కార్నివాల్ నిర్వహిస్తున్నామని చెప్పారు. జన జాతీయ గౌరవ దివస్, దీక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాలను అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వీఎస్ ప్రభాకర్, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ, ఉపసంచాలకులు ఐ.కొండలరావు, మ్యూజియం క్యూరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# పంచరాత్ర మహోత్సవాలు ప్రారంభం

యలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తులసి నగర్ పాత వీధిలో వేంచేసి ఉన్న భూలోకమాంబ సుబ్రహ్మణ్య స్వాముల పంచరాత్ర మహోత్సవములు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఉత్తరాంధ్రలోనే ప్రసిద్ధిగాంచిన ఈ ఉత్సవాలు విద్యుత్ దీపాలంకరణతో ఎలమంచిలి స్టేట్ బ్యాంక్ నుండి మార్కెట్ సెంటర్ వరకు తులసీ నగర్ పాతవీధుల్లో భారీ విద్యుత్ దీపాలంకరణ చేశారు. ఈ ఉత్సవాలు ఆలయ ధర్మకర్త విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త బెజవాడ నాగేశ్వరరావు, ఎంపీపీ బోదుపు గోవింద్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపావళి రోజు నుండి నాగుల చవితి వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామని నాగుల చవితి రోజున ప్రత్యేక స్టేజ్ ప్రోగ్రాములతో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. మల్ల కొండబాబు జానకిరామ్, నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వుండాలి

యస్.రాయవరం, నవంబరు 13, ప్రభాతవార్త

అపరిచిత వ్యక్తులు పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ పి ప్రసాదరావు సూచించారు. సోమవారం సాయంత్రం ఆయన పత్రికలకు ఇచ్చిన సమాచారం మేరకు ఈమధ్య చెడ్డీ గ్యాంగ్ పేరుతో ఒక ముఠా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నేరాలకు పాల్ప డుతున్నారన్నారు. కొద్దిరోజుల క్రితం తిరుపతిలో కూడా ఈ ముఠా కదలికలు సిసి ఫుటేజ్‌లో కనిపించడం జరిగిందని, మన జిల్లాలో కూడా ఈ ముఠా నేరాలు పాల్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా రాత్రి పూట ఇళ్లకు వేసే తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడడం ఈ ముఠా ప్రత్యేకత అన్నారు. కాబట్టి ఈ చెడ్డి గ్యాంగ్ ముఠాపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాత్రి వేళల్లో ఎవరన్నా అపరిచితులు తలుపులు కొడితే ఒకవేళ పడిపోయే చెక్ చేసుకోవాలన్నారు. ఇళ్లకి తాళాలు వేసి క్యాంప్ వెళ్లే వారు పోలీసులకు ఈ సమాచారం తెలిపితే బీట్ కానిస్టేబుల్ ని పంపి రాత్రి వేళల్లో నేరాలు జరుగకుండా చూడటానికి వీలు పడుతుందన్నారు. అదే విధంగా కొత్తగా, అనుమానాస్పదముగా ఎవరన్నా కనిపిస్తే వెంటనే 9440796107 లేదా 100 నంబర్ కి కాల్ చెయ్యాలని తెలిపారు. అన్నివేళల పోలీస్ సిబ్బంది మీకు అందుబాటులో ఉంటారని, ముఖ్యంగా హైవే ఆనుకుని ఉన్న గ్రామాలు ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలియచేస్తున్నామన్నారు.

# సంక్రాంతి లోగా తుంగ్లాం గేటు సమస్య పరిష్కరిస్తా : ఎంపి జీవీఎల్ నరసింహారావు హామీ

గాజువాక,నవంబర్ 13,ప్రభాతవార్త

ఎన్నో ఏళ్లుగా పరిష్కారంకాని తుంగ్లాం గేటు సమస్యను ఢిల్లీ బిజెపి పెద్దలు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి దీనిపై ఈ నెల ఆఖరులోగా సమస్య పరిష్కారానికి హామీ తీసుకొని మొదటిసారిగా ఢిల్లీ నుంచి విశాఖ వచ్చిన ఎంపి జీవీఎల్‌కు విశాఖ విమానాశ్రయంలో సోమవారం స్థానిక 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి, బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో తుంగ్లాం ప్రజలు (ప్రాంత నాలుగు గ్రామాల ప్రజలు భారీగా తరలి వెళ్లి శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపి జీవీఎల్ మాట్లాడుతూ బీహెచ్.ఈ.ఎల్ కర్మాగారం కోసం భూములిచ్చిన రైతులకు దారి ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. గేట్ సమస్య పరిష్కారం కాక ఎన్నో ఏళ్లుగా తుంగలం ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,త్వరలోనే పరిష్కారం కాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించి తుంగ్లాం ప్రజల కళ్లల్లో ఆనందం నింపుతానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పప్పు రాజారావు, బాల రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, చిరంజీవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి సంబరాలు...



నక్కపల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త

దీపావళి పండుగ సందర్భంగా మండలంలోని ప్రజలు కుటుంబ సభ్యుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన కస్తూరిబా గాంధీ పాఠశాల అబ్దుల్ కలాం గురుకుల పాఠశాలలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రమిదలు వెలిగించి దీపారాధన చేశారు. బాలికలు దీపావళి సంబరాల్లో ప్రిన్సిపాల్ సువర్ణ ఆధ్వర్యంలో ఆనందంగా గడిపారు. మండలంలోని ముందుగా ఎస్సై ఏ.విభూషణరావు ఆధ్వర్యంలో దీపావళి పండగ సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలుపై అవగాహన కల్పించడంతో ఎక్కడ ఎటువంటి అవాంఛ నీయమైన సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ప్రజలు దీపావళి పండుగను జరుపుకున్నారు.

# ప్రజల సొమ్మును దోచుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి : మాజీ ఎమ్మెల్యే పల్లా

గాజువాక, నవంబర్ 13, ప్రభాతవార్త



4 సంవత్సరాల8 నెలల కాలంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అరాచక పాలనకు బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొత్త గాజువాక జంక్షన్ గణేష్ నగర్ వద్ద భవిష్యత్తు గ్యారెంటీబి బాబు షూరిటీ కార్యక్రమాన్ని ప్రారంభించి,ప్రజలకు తెలుగుదేశం పార్టీ– జనసేన మేనిఫెస్టోని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన గొప్పల కోసం ఆంధ్రప్రదేశ్లో అప్పుల పాలు చేశారని అన్నారు. సంపద సృష్టించకుండా ఈత కాయంతిస్తూ..... తాటికాయంత ప్రజల సొమ్మును, విద్యుత్ చార్జీలు. నిత్యావసర వస్తువుల ధరలు, నాసిరకం మద్యం అమ్ముతూ దోచుకు తింటున్నరని అన్నారు. రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగు నెలలు ఇంటికి వెళ్ళిపోవడం కాయం అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదులశ్రీనివాస్. 67వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 67వార్డ్ టిడిపి నాయకులు కె. సింహాచలం, ఆడారి రాము, నర్సుపల్లి నాగేశ్వరరావు, కమలాకర్, ఎన్. వాసు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలలో రాణించాలి : కెఎన్ ఆర్

గాజువాక, నవంబర్ 13, ప్రభాతవార్త



గాజువాక బీసీ రోడ్డు మార్వెల్ స్కూల్ మైదానంలో పిల్లల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఏ.ఎన్.ఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మొదటి రెండవ తృతీయ స్థానంలో గెలుపొందిన టీంలకు మెడల్సు ట్రోఫీలను నరసింగరావు చేతుమీదుగా అందజేసి అభినందించారు. యువత క్రీడలలో రాణించాలని, దేశానికి అంతర్జాతీయంగా పేరు తేవాలని కోరారు. బాలు ట్రస్టు తరపున వాలీబాల్ నెట్‌ను అంద జేసారు. నాయకులు ఏఎన్.ఆర్, రవికుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపురం శాఖ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



ములగాడ, నవంబర్ 13,ప్రభాతవార్త

ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ తెలిపారు. సోమవారం మల్కాపురం శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రంథాల యాధికారి వి.అజయ్ కుమార్ మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం 10 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ, బాలల దినోత్సవం బాలలకు దేశభక్తి గేయాలలో పోటీలు నిర్వహిస్తామని, 15వ తేదీ ఉదయం 10 గంటలకు పుస్తక ప్రదర్శన ఉంటుందని, ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, 5,6,7తరగతుల విద్యార్థులకు జూనియర్ కేటగిరీలోనూ, 8, 9,10, ఇంటర్, డిగ్రీ తరగతుల విద్యార్థులకు సీనియర్ కేటగిరిలోనూ వ్యాసరచన పోటీలు ఉంటాయని అని తెలిపారు. 16వ తేదీ ఉదయం 10 గంటలకు గ్రంథాలయ ఉద్యమంపై ప్రసంగాలు, విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు,17వ తేదీ ఉదయం 10 గంటలకు మహిళలు చట్టాలు అనే అంశంపై ప్రముఖ న్యాయవాది జి.కె.వి రాజు ప్రసంగం, అనంతరం కవి సమ్మేళనం, 18వ తేదీ ఉదయం 10 గంటలకు విద్యార్థులకు క్విజ్ పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 19వ తేదీ ఉదయం 10 గంటలకు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు– చైతన్యం అనే అంశంపై సెమినార్, 20వ తేదీ ఉదయం 10 గంటలకు ముగింపు ఉత్సవం, బహుమతుల ప్రదానం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రముఖులు హాజరవుతారని అంతా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, ప్రముఖ పాత్రికేయులు ఎస్. చలపతిరావు. కె.సత్తిరాజు, టి.శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన విందు వినోద ఉత్సవం

గాజువాక, నవంబర్ 13, ప్రభాతవార్త



హెూలీ క్రాస్ చర్చ్ గాజువాక విచారణ కర్త ఫాదర్ అర్జి ప్రకాష్ ఆధ్వర్యంలో విన్సెంట్ డిపోల్ పేరు మీదగా ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం జరిగింది. క్రీ.శే. రెవడా ఫాదర్, తోమాస్ చురకల్, దేవుని సన్నిధిలో నిద్రించిన రోజు కనుక ఫాదర్‌పై మనకున్న అభిమానం, గౌరవం మన చేతల ద్వారా చూపుదాం. తద్వారా వచ్చే ఫండ్‌ను పేద పిల్లల చదువు నిమిత్తం స్కాలర్షిప్‌ను ఫాదర్ చురకల్ పేరు మీదగా పేద పిల్లలకి సహాయం చేద్దాం. ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే పునీత మదర్ తెరీసా మాటలను నిజం చేద్దాం, సహకరిద్దాం తద్వారా దేవుని ఆశీస్సులు పొందుదాం అని గాజువాక విచారణ కర్త ఫాదర్ అర్జీ ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ క్యాంపస్ నిర్వహించి మరియమ్మ తల్లి చీరలు వేలం పాట, ఫుడ్ సెక్షన్, గేమ్స్, చేనేత వస్తువులు, తదితర స్టాల్స్, ద్వారా క్రైస్తవ విశ్వాసులకు, పండగ వాతావరణం నెలకొన్నది. హెూలీ క్రాస్ క్యాథలిక్ చర్చ్ గాజువాక విచారణ యూత్ కమిటీ, పేద పిల్లల సహాయార్థం కొసం, చేస్తున్న కార్యక్రమంకు ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# 61వ వార్డులో బాబు ష్యూరిటీ.... భవిష్యత్తు గ్యారంటీ

ములగాడ, నవంబర్ 13, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జివిఎంసి 61 వ వార్డు మల్కాపురం గాంధీజీ వీధిలో బాబు ష్యూరిటీ.... భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొని ఆయన చేతుల మీదుగా మహిళలకు భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ పారదర్శక పాలన, అభివృద్ధి, సంక్షేమం, తెదేపాతోనే సాధ్యమని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, నెరవేర్చునట్లు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. రానున్న ఎన్నికలలో తెదేపాకు మద్దతుగా నిలిచి అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు.వార్డ్ ప్రెసిడెంట్ మజ్జి సోమేశ్, జింక్ ఆంజనేయ స్వామి మాజీ ట్రస్టీ, తెదేపా జిల్లా నాయకులు కాకి పోలిరెడ్డి, ముఖ్య నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేస్తా



## నియోజకవర్గ వైసిపి ఎన్నికల ప్రతినిధి నల్లల రామకృష్ణ

పాయకరావుపేట రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త

పేట అసెంబ్లీ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఓటర్ల సవరణ, మార్పులు,చేర్పులు వలసలకు సంబంధించి పూర్తిస్థాయిలో ఓటర్ల జాబితా రూపకల్పనకు శక్తివంచన లేకుండా తనంత కృషి చేస్తానని నియోజకవర్గ వైసిపి ఎన్నికల ప్రతినిధిగా నూతనంగా నియమితులైన నల్లల రామకృష్ణ హామీ ఇచ్చారు. పట్టణంలో గల వై జంక్షన్ వద్ద సోమవారం కార్యాలయాన్ని ఆరంభించిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.నియోజకవర్గ ఎన్నికల ప్రతినిధిగా తనను సిఫార్సు చేసిన స్థానిక శాసనసభ్యులు గొల్ల బాబురావు సహా వైఎస్ఆర్సిపి అధినాయకత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పెద్దలు అప్పగించిన బాధ్యతను తూ.చ తప్పకుండా నిర్వర్తిస్తానని రామకృష్ణ హామీ ఇచ్చారు.అసెంబ్లీ నియోజకవర్గంలో తాజాగా చేపట్టిన ఓటర్ల జాబితా రూపకల్పనకు విస్తృత కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో గల నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు,పార్టీ పెద్దల సూచనలు, సలహాల మేరకు ఓటర్ల జాబితా నిఖార్సిగా రూపొందించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో బూత్ కమిటీలు ఏర్పాటు ఈనెల15వ తేదీకల్లా ఆయా మండలాల నుంచి బూత్ కమిటీల జాబితాను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సిపి గెలుపు కోసం పార్టీ సీన్లు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు ఏళ్ల ఎనిమిది నెలలు కాలంలో కులం,మతం, ప్రాంతాలకతీతంగా పార్టీ అనేటువంటి వేదము లేకుండా ప్రతీ ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని నియోజకవర్గ వైసిపి ఎన్నికల ప్రతినిధి నల్లల రామకృష్ణ అన్నారు.

# కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ జీవీఎల్‌కు ఘన స్వాగతం



గాజువాక, నవంబర్ 13, ప్రభాతవార్త

తుంగలం గేటు పరిష్కారం కోసం ఢిల్లీ వెళ్లి ఢిల్లీ పెద్దలతో మాట్లాడి తిరిగి వచ్చిన బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహరావుకు సోమవారం విశాఖ విమానాశ్రయంలో 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. 69వ వార్డు నుంచి భారీగా తరలి వెళ్ళిన వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి యువసేన ఎంపీ జీవీఎల్‌కు పుష్పగుచ్ఛానిచ్చి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాకి గోవింద రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ తుంగలం గేటు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న బిజెపి ఎంపీ జీవీఎల్‌కు 69వ వార్డు ప్రజలు ముఖ్యంగా తుంగ్లం ప్రజలు ఎంపీ జీవీఎల్‌కు రుణపడి ఉంటారని అన్నారు. ఇప్పటివరకు అనేకమంది నేతలు మాటలతోనే సరిపెట్టారని, నేడు చేతలతో చేసి చూపించిన బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావుకే దక్కుతుంది అన్నారు. తుంగ్లాం ప్రజల తరపున ఎంపీ జీవీఎల్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాకి గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగలం ప్రజలు, కాకి గోవింద్ రెడ్డి యువసేన, తదితరులు పాల్గొన్నారు.

# నేడు అరట్లకోట్లలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



## మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు

పాయకరావుపేట, నవంబర్ 13,ప్రభాతవార్త

మండలంలోని అరట్లకోటలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కట్టా శ్రీను సహా ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తారని మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు సోమవారం ఒక పర్యటనలో తెలియజేశారు. రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత చేతుల మీదుగా ఆరంభించే ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఇందులో బిపి, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి ఉచిత పరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నందున ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా కంటి సమస్య ఉన్నవాళ్లు తమ సమస్యను బట్టి కళ్ళజోళ్ళు పడే వారికి కళ్ళద్దాలు సహా ఆపరేషన్ పడే వారికి ఉచిత శస్త్ర చికిత్సలతో పాటు కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేస్తారని టిడిపి అధ్యక్షులు చిట్టిబాబు తెలియ జేశారు. టిడిపి ఆధ్వర్యంలో అరట్లకోటలో గ్రామంలో భారీ ఎత్తున నిర్వహించే ఉచిత వైద్య శిబిరానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ గ్రామాల నుండి అనారోగ్య సమస్యలు ఉన్నవారిని వైద్య శిబిరానికి తీసుకు వచ్చి పరీక్షలు చేయించాలని మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు.

# రెండు రోజులు భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాలు

## జాతీయ ఆదివాసి సదస్సు : ఆదివాసీ జెఏసి

పాడేరు,నవంబర్13,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి ఆధ్వర్యంలో ఆదివాసీ గౌరవ దినోత్సవం – భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి సందర్భంగా నవంబర్ 14, 15న ఏఎస్ఆర్ జిల్లా కేంద్రం పాడేరులో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ ఆదివాసి సదస్సు మరియు సాంస్కృతిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ బాబురావు నాయుడు మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా ఐక్యరాజ్యసమితి, ఆదివాసి సమస్యల శాశ్వత ఫోరం సభ్యులు పూల్మన్ చౌదరి (నేపాల్)గౌరవ అతిధిగా మహారాష్ట్ర చందాగాడ్ (చంద్రపూర్) గోండ్ రాజా వీరేంద్ర షా ఆత్రం హాజరుకానున్నారని, అలానే దేశవ్యాప్తంగా ఉన్న వివిధ జాతీయ ఆదివాసి సంఘాల ప్రతినిధులు, ఆదిమ జాతుల ప్రతినిధులు, తెలుగు రాష్ట్రాల నుండి ఆదివాసీ సంఘాలు మరియు ఆదిమ జాతుల ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి కేంద్ర కమిటి సభ్యులు మడావి నెహ్రూ,రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి, జిల్లా కన్వీనర్ రామరావుదొర, జెఏసి నాయకులు రాజేష్,శివ,సురేష్, మాధవరావు, కిరసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తిక మాసోత్సవాలను ఆకాశ దీపారధనతో ప్రారంభం

## హాజరైన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు



పాడేరు,నవంబర్13,ప్రభాతవార్త

పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని పాడేరులో అతి పురాతన శివక్షేత్రం శ్రీ ఉమానీల కంఠేశ్వరస్వామి వారి ఆలయంలోకార్తిక మాసోత్సవాలను ఆకాశతో దీపారధనతో పాడేరు శాసన సభ్యులు, ఆలయ చైర్మన్ కొట్టగల్లి బాగ్యలక్ష్మి, డా.తమర్బ నరసింహరావు దంపుతులు సోమవారం రాత్రి ప్రారంభించారు. ఆలయధర్మకర్త కొట్టగల్లి సింహాచలం నాయుడు, కొట్టగుల్లి సుబ్బురావు, దంపతులు ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు, కొట్టగుల్లి రామరావు, రమేష్ నాయుడు, పోతురాజు, కోశాధికారి దేశిరి బాయిరావు, పలాసి బాలన్న, నిజాలను కొనశివ, దాసరి నాగు, రామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

# గుడివాడ అనాధ ఆశ్రమం పిల్లలతో ఘనంగా దీపావళి



పాడేరు,నవంబర్13,ప్రభాతవార్త

పాడేరు మండలం మేజర్ పంచాయతీ గుడివాడ గ్రామంలో అనాధ ఆశ్రమం పిల్లలు 80 మందితో దీపావళి పండుగ సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాడేరు వెటర్నరీ డాక్టర్ కొందూరు సురేష్, కొందూరి శివకుమారి, స్కూల్ అసిస్టెంట్ భీమ్ నాయుడు, కొట్టగుల్లి మోహన్, గడుతూరి తిరపతి, కొందూరి సాయి తనీష్, కొందూరి జ్యోతిత శ్రీ స్కూల్ యాజ్మాన్యం పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ నుండి వైసిపి లోకి కొనసాగుతున్న వలసల పరంపర

# డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు సమక్షంలో వైసీపీలో చేరిన 16 కుటుంబాలు

మాడుగుల, నవంబర్13, ప్రభాతవార్త

కమ్యూనిస్టు పార్టీ సిపిఎంకు మండలంలోని వాలబు పంచాయతీ పూలగరువు, రామన్న పాలెం శివారు గ్రామానికి చెందిన 16 కుటుంబాలు కూడా సిపిఎం పార్టీకి షాక్ ఇచ్చాయి. ఇప్పటికే కోటపల్లి గ్రామానికి చెందిన 17 కుటుంబాలు ఇటీవల వైసిపిలో చేరిన విషయం తెలిసినదే. తాజాగా వారి బాటలోనే మిగిలిన రెండు గ్రామల సిపిఎం కార్యకర్తలు వైసిపి పార్టీలో చేరారు. పూల గరువు నుండి 11 కుటుంబాలు, రామన్న పాలెం నుండి 05 కుటుంబాల సిపిఎం నాయకులు సోమవారం తారువ క్యాంపు కార్యాలయంలో మంత్రి బూడి ముత్యాల నాయుడు సమక్షంలో చేరారు. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో అనే దానికి నిదర్శనంగా మండలంలో అభివృద్ధి పనులు సాగిస్తున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుని గిరిజన గ్రామాల ప్రజలు కొనియాడారు. పూల గరువుకు చెందిన దుప్పు దాసు, ఇరటా ఈశ్వర్ రావు, కాదల దేవా, తాతబాబు, నాయుడు, సోమల గంగమ్మ, సాయికుమార్, జయలమ్మా, మహాలక్ష్మీ, రామన్న పాలెంకు చెందిన తామర్ల శంకర్రావు, చిన్నారావు, భీమన్న దొర, చదల భీమరాజు, సన్యాసిరావు తదితరులు జరుగుతున్న పనులను స్వయంగా చూస్తున్నామని, ఇప్పటి వరకు తమకు ఉన్న అపోహాలు తొలగిపోయాయని, అందుకే మంచి నాయకత్వం వైపు అడుగులు వేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బూరె బాబురావు,జెడ్పీటీసీ కర్రి సత్యం,యువ విభాగం అధ్యక్షులు కర్రి సూరి నాయుడు, వాలాబు వైఎస్సార్సీపీ నాయుకుడు పోడెల నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

# 14 నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



మాడుగుల నవంబర్ 13, ప్రభాతవార్త

చీడికాడ శాఖా గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించ నున్నట్లు గ్రంథాలయ అధికారిని ఎంఎస్ఎల్ జోగేశ్వరి సోమవారం తెలిపారు. వారోత్సవాల సందర్భంగా మండలంలో గల ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు 20వ తేదీ ముగింపు రోజు బహుమతి ప్రదానం చేయబడినని తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో దీపావళి పండుగ



చోడవరం/మాడుగుల, నవంబర్ 13, ప్రభాతవార్త

దీపావళి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మాడుగుల చోడవరం నియోజవర్గల్లా గల అన్నిచోట్ల ఈ పండుగను ఉత్సాహంగా ఆనందంగా జరుపుకున్నారు. అమావాస్య మధ్యాహ్నం ప్రవేశించినప్పటికీ రాత్రి పండుగ కావడంతో అందరూ ముందుగానే ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి ఇంట పని ఉంది చేసే దీపాలతో, లక్ష్మీదేవి పూజలతో ఆనందంగా జరుపుకున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు స్వగ్రామమైన తారువాలో కుటుంబ సభ్యులతో దీపావళి పండుగ నిర్వహించుకున్నారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తన కుటుంబ సభ్యులతో దివ్య కొట్టి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. అయితే ఈ ఏడాది మందు గుండు సామాగ్రి ధరలు కాస్త పెరిగినప్పటికీ ప్రజలు మాత్రం ఉన్నంతలోనే సామాగ్రి కొనుగోలు చేసుకుని పండగ జరుపుకున్నారు. ముఖ్యంగా చిన్నారులు యువకులు మహిళలు మరింత ఆనందంగా మందకొండ సామాగ్రి కాల్చితూ టపాసులు పేల్చుతూ ఆనందంగా గడిపారు. చిన్న చిన్న సంఘటనలు అక్కడక్కడ చోటు చేసుకున్నాయి తప్ప చెప్పుకోదగ్గ ప్రమాదాలు లేకపోవడంతో ఇటు ప్రజలు అధికారులు ఓప్పించుకున్నారు. మొత్తం మీద దీపావళి పండుగను అందరూ ఆనందంగా జరుపుకున్నారు.

## రంగులు మార్చే నైపుణ్యం పురంధేశ్వరి సొంతం

7వ పేజీ తరువాయి...

లేదన్నారు. పచ్చపార్టీ చేస్తున్న ఆరోపణలు నిర్ధారించుకోకుండా రిపీట్ చేయడం సెలెక్టివ్ అటెన్షన్ లక్షణమేనని అన్నారు. చంద్రబాబుపై లిక్కర్‌స్కాం ఆధారాలు పురంధేశ్వరీ సీఐడీకి అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల దృష్టి మళ్లించడానికి తప్పుడు సమాచారంతో తమపై బురద జల్లడం సరికాదన్నారు. వాస్తవాలు బయటపడాలంటే సాక్షిగా తన వాంగూల్మం ఇచ్చి నిందితులకు శిక్ష పడేలా చేయాలన్నారు. అనుకూల మీడియా పెద్దలు, సొంత సామాజిక వర్గ హితులు, ఇతర పార్టీల్లోని స్లీపర్ సెల్స్ ప్రయోజనాల కోసమే తెలంగాణాలో టీడీపీ పోటీ నుంచి తప్పుకుందన్నారు. ఈవిధానాన్ని జెండా పీకేయడం అని ఎందుకు అనకూడదో బాకా మీడియా క్లారిటీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ఏపీలో కూడా మిత్రపక్షాలకు సీట్లు పంచాల్సి ఉండడంతో టీడీపీ 100 స్థానాల్లో కూడా పోటీచేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు.

## ఎయు వీసీ రేసులో పూర్వ ఆచార్యులు

7వ పేజీ తరువాయి...

నామినీగా పద్మావతి యూనివర్శిటీ మాజీ వైస్‌ఛాన్సలర్ రత్నకుమారి, యుజీసీ నామినీగా ఉస్మానియా యూనివర్శిటీ మాజీ వీసీ, సత్యనారాయణలను నియమించారు. ఈ సెర్చి కమిటీ కూడా మరో పదిరోజుల్లో సమావేశం కానున్నది. సెర్చి కమిటీ సమావేశమై వీసీ నియామకంపై చర్చించి ప్రభుత్వానికి వెంటనే నివేదిక అందించనున్నది. కొత్త వీసీ నియామకం కూడా ఈనెల 25 కి పూర్తి చేయాలని ఉద్దేశ్యంలో సెర్చి కమిటీ ఉందని అధికార వర్గాల సమాచారం. వీసీ కోసం 70 నుంచి 100 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో మాజీ ఆచార్యులు ఎక్కువ మంది ఉన్నారు. ఉత్తరా ంధ్ర బీసీలకు చెందిన వారికి ఇవ్వాలని బడుగు వర్గాలు పట్టుపడుతున్నాయి. అలాగే, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని ఆయా సామాజిక వర్గాల నాయకులు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నారు. అయితే, ప్రస్తుత వీసీ ప్రసాద్ రెడ్డి కొనసాగించే అవకాశాలు ఉన్నాయని యూనివర్శిటీ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. ఇప్పటికే ఆచార్య ప్రసాద్ రెడ్డి వీసీ పదవి చేపట్టి నాలుగున్నరేళ్లు పూర్తి కావస్తోంది. ఎని న్నికల సమయం కావడంతో, ప్రభుత్వం ఏమైనా కొత్త వారికి ఇచ్చే అవకాశం ఉందని తెలిసింది. అలాగైతే బీసీ, ఎస్సీ, ఎస్టీలలో ఎవరికీ ఇవ్వాలని అనే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. ఇదీ ఇలా ఉండగా, ప్రస్తుత వీసీ ప్రసాద్ రెడ్డికి మళ్లీ ఇవ్వలేని పక్షంలో మాజీ రిజిస్ట్రార్ కృష్ణమోహన్, పూర్వ ఆచార్యులు, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ విశ్వేశ్వరరావు, రెక్టార్ ప్రొఫెసర్ సమత, ప్రొఫెసర్ శోభశ్రీ లు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

## చాములమదుం స్మశానం ...

జ్ఞానాపురం, నవంబరు, 13, ప్రభాతవార్త

ఎవడి చావు వాడు చావండి ... మెరుగులు దిద్దం ... వెలుగులు ఇవ్వం ... ఇదండి ఏటా వేలాది మంది శవాలకు ఖననం చేస్తున్న జీవియంసి మరుభూమి వ్యధ. వార్డు 41 పరిధి జ్ఞానాపురం హిందూ స్మశానం కోసం ఎంత చెప్పుకున్నా తక్కువే. దక్షిణ నియోజకవర్గం పరిధిలోని పాత పట్టణం నుంచి రెల్లివీది, మహారాణిపేట, గొల్లవీది , రంగరాజువీది, డాబాగార్డెన్స్, కొబ్బరితోట, జ్ఞానాపురం ఇలా అనేక ప్రాంతాల్లో సుమారు రెండున్నర లక్షల మంది నివసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ఎవరు మరణించినా జ్ఞానాపురం (చాములమదుం) స్మసానానికి తీసుకురావాల్సి ఉంది. సాధారణ మరణాలతో పాటు ఆసుపత్రుల్లో మరణించినవారు, ప్రమాద మరణాలు, అనాథ మరణాలు ఇలా అనేక మంది చనిపోయిన వారిని ఇక్కడే ఖననం చేస్తుంటారు. రోజు సుమారు 10 నుంచి 15 శవాలకు పైగానే ఇక్కడ ఖననం చేస్తున్నారు. వీటిలో కొన్నింటిని కాల్చు, మరికొన్ని పాన్పుల ద్వారా ఖననం చేస్తున్నారు. కాన్వెంట్ జంక్షన్‌కు అతి చేరువలో ఉన్న ఈ స్మశానం ప్రస్తుతం జుగుప్సాకరంగా మారింది. ఖననం చేస్తున్న తీరు రోడ్డున పోయే వారికి కనిపిస్తోంది. స్మశానానికి గోడలు కూడా నిర్మించలేని దురావస్థకు చేరడం దురదృష్టం. దక్షిణ నియోజకవర్గం పరిదిలో 14 మంది కార్పోరేటర్లు ఉన్నారు. ఈ స్మశానంపై ఏ కార్పోరేటర్ దృష్టి సారించడం లేదు. స్మశానాన్ని అందంగా తీర్చిదిద్దాలని కొన్నేళ్ల క్రితం స్మశానం చుట్టు గోడలు కట్టకుండా సగం, సగం గోడలు నిర్మించి వాటిపై అందమైన పైపులు అమర్చారు. ప్రస్తుతం ఈ పైపులన్నీ తుప్పు పట్టి అధ్వానంగా మారాయి. స్మశానంలో తుప్పలు పెరుగుతున్నాయి. పాన్పు చేయడానికి అవకాశాలు లేకుండా పోయింది. ఖననం చేసేందుకు ఏర్పాటు చేసిన దిమ్మలు మినహా స్మశానంలో ఎలాంటి సౌఖర్యాలు లేని పరిస్థితి. చివరకు స్మశానం బోర్డు కూడా కూలిపోయింది. బోర్డు ఏర్పాటుకు చేసిన స్థంబాలు తప్పుపట్టి ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితి. కాన్వెంట్ నుంచి అనేక పరిశ్రమలకు లక్షలాది మంది ఉద్యోగులు స్మశానం పక్కనున్న రహదారి మీదుగా ప్రయాణిస్తుంటారు. అలాగే గాజువాక ప్రాంతం నుంచి లక్షలాది మంది నగరానికి రాకపోకలు సాగించేది ఈ రోడ్డునే. ఇంతటి ప్రాదాన్యత కలిగిన రోడ్డు పక్కనే హిందూ స్మశానం ఉంది. ఇక్కడ కాలుతున్న శవాలు, బారీగా వెదజల్లే వాసనలు, కప్పెడుతున్న దృశ్యాలు బయటకు కనిపిస్తునే ఉన్నాయి. చంటి పిల్లలు, పాఠశాలల విద్యార్థినులు, వృద్ధులు ఇలా అనేక మంది స్మశానాన్ని ఆనుకుని వెళుతున్నారు. వారంతా స్మశాన దృశ్యాలను చూస్తు కళ్ళు మూసుకునే పరిస్థితి. ఈ స్మశానం నుంచి దుర్వాసనలు వెదజల్లుతున్నా చర్యలు శూన్యం. నేవీ ఉన్నతాదికారులు, పలు పరిశ్రమలు సిఇఒలు, ఇతర ఉన్నతాదికారులు అంతా శవాల దృశ్యాలను చూస్తు వెళ్లాల్సిందే. ఇక విశాఖ నగరంలోకి వచ్చే ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఇతరులు అంతా ఈ రోడ్డునే ఆశ్రయిస్తున్నారు. విచిత్రమేంటంటే వివిఐపి వస్తున్న సంధర్భాల్లో పోర్టు ముందస్తు జాగ్రత్తగా గ్రీన్ కలర్ మేట్‌ను రహదారి వ్యాప్తంగా స్మశానం కనిపించకుండా చేస్తున్నారు. దీంతో గ్రీన్ మేట్ ఆవల ఏముందో పెద్దలకు తెలియకుండా పోతుంది. ప్రముఖులకు స్మశానం ఉందన్న విషయం కూడా తెలియకుండా చేస్తూ సాధారణ రోజుల్లో జనాలు అవస్థలు పడేలా చేస్తున్నారు. జీవియంసి ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటే హిందూ స్మశానానికి ఆనుకున్న ఉన్న క్రైస్తవ స్మశానం ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నెలకు పట్టుమని పది శవాలు కూడా రాని ప్రైవేటు స్మశానానికి పోటీపడి మెరుగులు దిద్దుతున్నారు. హిందూ స్మశానాన్ని గాలికొదిలేశారు. కమీషనర్‌కు కూడా చాలా మంది పిర్యాదు చేశామని చెబుతున్నారు. జోనల్ కమీషనర్‌కు ఇది పట్టడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా హిందూ స్మశాన గోడలు ఎత్తు పెంపు చేసి బయటకు కనిపించకుండా చేయాల్సిన బాద్యత జీవియంసిపై ఉంది. అలాగే కాల్పులకు, పాన్పులకు మెరుగైన సౌఖర్యం కల్పించాల్సి ఉంది.

## శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన కార్తీకమాస ..



విశాఖపట్నం, నవంబరు, 13, ప్రభాతవార్త

26వ వార్డు రామకృష్ణా నగర్ శంకరమఠం రోడ్డులో గల రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న కార్తీకమాసం మహోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలోవిశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త మండలి చైర్మన్ బొడ్డేటి కిరణ్, ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్'బిల్లు'..వింటేనే 'గుండెజల్లు'..!



### ఓ గృహవినియోగదారుని నెలవారీ ఛార్జీ రూ.8,21,221లు

కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

సాంకేతిక లోపమో? లేక విద్యుత్‌శాఖ సరసమో? తెలియదుగాని ఓ సామాన్య గృహ వినియోగదారునికి ఏకంగా రూ.8,21,221లు అక్టోబర్‌నెల బిల్లు దర్శనమి వ్వడంతో ఇది విన్నవారంతా గుండెజల్లుమంటూ విద్యుత్ షాక్‌కు గురవుతున్నారు. మండలంలోని కొయ్యూరు పంచాయితీ, చింతవా నిపాలెం గ్రామానికి చెందిన సామాన్యుడు మండిపు రమణ కుచెందిన సర్వీసునెం.43కు సంభధించి ఇంత మొత్తంలో విద్యుత్‌బిల్లు దర్శనమిచ్చినట్టు సామాజికమాధ్యమాల్లో చక్కెర్లు కొడుతోంది, ఇది చూసిన,విన్నవారంతా గుండెలపై చేయివేసుకుని బాబోయ్ రెండుబల్బులు, ఒక ఫ్యాన్‌గల సాధారణ నివాసగృహానికి ఇంతమొత్తంలో విద్యుత్‌బిల్లా?అంటూ ఆసక్తిగా, ఆందోళనగా చర్చించుకుంటున్నారు. కాగా ఇలా ఇంతమొత్తంలో బిల్లు దర్శనమివ్వడం ఏమిటంటూ?కొంతమంది అయోమయంలో పడగా, సాంకేతికలోపంతోనే ఇలా జరిగిఉండవచ్చునంటూ మరికొంతమంది అభిప్రాయపడుతున్నారు.

## నవనిర్మాణసమితి,ఇన్ఫోసిస్ సహకారం..

### ఎద్దుమామిడి సింగధారలో 'గ్రావెటీస్కీం' ప్రారంభం



కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

జిల్లానవనిర్మాణసమితి ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ వారి ఆర్థికసహకారంతో గ్రామస్థుల భాగస్వామ్యంతో సోమవారం మండలంలోని అంతాడపంచాయితీ, ఎద్దుమామిడి సింగధారలో రూ.3,10,000లతో గ్రావెటీస్కీంను సర్పంచ్ సుర్లచంద్రరావు ఆధ్వర్యంలో సంస్థల ప్రతినిధులు ప్రారంభించారు. గ్రామస్థు లంతా ఎంతో ఆనందోత్సాహాలకు గురైన ఈ కార్యక్రమంలో నవనిర్మాణసమితి మేనేజర్లు సన్యాసినావు, గణేష్, సూపర్‌వైజర్ సింహాచలం, గ్రామపెద్దలు పి.కన్నబాబు, కె.వీర్రాజు, జగిలెబాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాగితేనే 'దీపావళి'..సామాన్యుడి పనంతేమరి..!

### కాల్పుడుసామాగ్రి అధికధరలతో సందడికి దూరమైనప్రజలు



కొయ్యూరు, నవంబర్13, ప్రభాతవార్త

చేయికాస్త ఆర్థికంగా సాగినవారంతా దీపావళి సందడిలో మునిగితేలగా, సామాన్యులు మాత్రం అధిక ధరలు పలుకుతున్న మందుగుడుసామాగ్రి కొనలేక సందడికి దూరమైనట్టు కనిపించింది, గతంలో దీపావళి మందుగుండు సామాగ్రి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులో ఉండేవి, దీనితో ఇళ్లంతా దీపావళి కాంతులతో అలంకరించుకుని పిల్లాపాపలతో మందుగుడుసామాగ్రి కాల్చుతూ ప్రజలు సందడిచేసేవారు. కాని రానురాను ఈ సామాగ్రి రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. దీనితో ఈ ఏడాది గ్రామాల్లో దీపావళి కాంతులు తగ్గి,పండగకళ తగ్గిపోయింది. గ్రామాల్లో కొద్దిమంది మాత్రమే మందుగుడు సామాగ్రి కాల్చి సందడిచేయగా, మిగతా వారంతా విచారంగా దూరమయ్యారు. కాగా స్థానిక దేవాలయాలను భక్తులతో దీపాలతో అలంకరిం చడంతో ఆధ్యాత్మికత వాతావరణం చోటుచేసుకుంది. కాగా దీపావళి సంధర్భంగా ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందుజాగ్రత్తచర్యలు తీసుకున్నారు. అనుమ తులు పొందిన వ్యాపారులు మందుగుడు సామాగ్రి జనావాసాలమధ్య విక్రయించకుండా నిరోధించారు.

## పాడేరులో అంబరాన్ని అంటిన దీపావళి సంబరాలు





పాడేరు,నవంబర్13,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రంలో దీపావళి సంబ రాలు అంబరాన్ని అంటాయి. పాడేరు పట్టణంలో ఉన్న హిందూ సంప్ర దాయ ప్రకారం దీపావళి రోజు సాయంత్రం ఇంట్లో కుటుంబ సమేతంగా లక్ష్మిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం చెరుకు కర్రలకు నూనెతో పెట్టిన క్లాత్‌ను పెట్టి వాటిని వెలిగించి అవి ఆరిపోయేవరకూ పట్టుకుని దివ్విదివ్వి దిపావళి మళ్లీ వచ్చే నాగుల చవితి అంటూ వాటిని విసేరేస్తారు. అనంతరం మందు గుండు సామాగ్రి చిన్నపెద్దా తేదా లేకుండా మందుగుండు సామాగ్రి కాల్చుతూ ప్రజలు దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ దీపావళిలో చినా న్న పెద్దా తేడాలేకుండా భయపడుతూ మందుగుండు సామాన్లు కాల్చడం ఒక థ్రిల్లింగ్ ఉంటుంది. దీపావళి రోజు మహిళలు, చిన్నారులు కుటుంబ సభ్యులంతా కొత్త కొత్త సంప్రదాయ దుస్తులు ధరించి దీపావళిలో మందు గుండు కాల్చుతూ కుటుంబం అంతా ఆనందోత్సవాలు నడుమ జరుపుకున్నారు. 'పండగై వచ్చింది దీపావళి–జ్యోతులతో వెలిగింది ప్రతీ వాకిలి–చీకటిని చీల్చేను దీపావళి..సంపదతో వెలగాలి ప్రతీ లోగిలి..దివ్వెల వెలుగులు' అంటూ ఎంతో సందడిగా పాడేరు జిల్లా కేంద్రంలో ప్రజలు దీపావళిని జరుపుతకున్నారు.

## నేటి నుంచి పాడేరు శ్రీఉమానీలకంఠేశ్వర స్వామి వారి

### ఆలయంలో కార్తీకమాసం ఉత్సవాలు:





పాడేరు,నవంబర్ 13,ప్రభాతవార్త:

పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామివారి దేవాలయంలో సోమవారం నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకూ శివదేవుని కార్తీకమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు తెలిపారు. కార్తీక వాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆన తెలిపారు. సోమవారం కార్తీక మాసం ప్రారంభం కావడంతో ప్రత్యేక నిత్య పూజలు ఆకాశ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి ప్రారంభించారు, ఈనెల 23వ తేదీన ఏకాదశి పురస్కరించుకుని ఉదయం ఐదు గంటల నుంచి శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించనున్నామన్నారు. ఈ నెల 26వ తేదీన కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు రామం ఆధ్వర్యంలో నిర్వహించనున్నామన్నారు. డిసెంబర్ 12వ తేదీన ఆలయం ప్రాంగణంలో మహాఅన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించున్నామని ఆయన తెలిపారు. అదే రోజు స్వామి వారి పట్టు వస్త్రాల వేలం పాటు నిర్వమించనున్నామన్నారు. డిసెంబర్ 7వ తేదీన ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి మహాన్యాసరుద్రాభిషేకం నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలంనాయుడు తెలిపారు. డిసెంబర్ 12వ తేదీన సహస్ర దీపారాధన అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని ఈ కార్తీక మాస ఉత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు భక్తులు హాజరై సహకరించాలని ధర్మకర్త సింహాచలంనాయుడు విజ్ఞప్తి చేసారు.

## పాడేరులో చలి పులి..వణుకుతున్న జనం

పాడేరు,నవంబర్ 13,ప్రబాతవార్త





పాడేరు ఏజెన్సీలో రోజు రోజుకు ఉష్ణోగ్రత పడిపోతూ చలి తీవ్రతం ఎక్కువ కావడంతో జనం చలికి వణుకు తున్నారు. ఉదయంతొమ్మిది గంటల వరకూ సాయంత్రం నాలు గంటల నుంచే చలి తీవ్రత ఎక్కువ కావడంతో మన్య ప్రజలు చలికి తట్టుకోలేకపోతున్నారు. ఉదయం తొమ్మిది గంటల వరకూ మంచు వీడకపోవడంతో వాహనచోదకులు ఎల్లో లైట్లు వేసుకుంటూ అప్రమత్తంగా వాహనాలు నడుపుతున్నారు. ఏ మాత్రం నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే మంచు కారణంగా రోడ్డు క్లియరెన్స్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. చలితో పాటు మంచు విపరీతంగా కుస్తుండటంతో ప్రజలు జర్కినీలు, స్వెట్టర్లు, శాలువాలు కప్పుకుంటు మంకీ టోపీలు పెట్టుకుంటూ ఇళ్ల నుంచి బయటకు వచ్చి వారివారి పనుల్లో ఉంటున్నారు.

## గాంధీ గ్రామంలో ధర్మశ్రీ ఇష్టా గోష్టి



చోడవరం, నవంబర్ 13, ప్రభాతవార్త

తన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఒక గ్రామాన్ని సందర్శించి స్థానిక కార్యకర్తలతో నాయకులతో ఇష్ట గోష్టి సమావేశాలు నిర్వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోమవారం మార్నింగ్ వాక్‌లో గాంధీ గ్రామంలో స్థానిక కార్యకర్తలు నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ పరిస్థితిని జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. రానున్న రోజుల్లో కూడా మరింత అంకితభావంతో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తమ ఎల్లప్పుడూ జగన్ వెంటే ఉంటామని, మీతోనే కలిసి నడుస్తామని, మరలా పార్టీని గెలిపిస్తామని స్పష్టం చేశారు.

## మాడుగుల కోర్టును సందర్శించిన జిల్లా జడ్జి

మాడుగుల, నవంబర్ 13, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్ సోమవారం సాయంత్రం మాడుగుల కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు మాడుగుల కోర్టు ఇన్చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి శివకిరణ్ తో కొర్టు కు సంబంధించిన వివరాలు పై సమీక్ష జరిపారు. కోర్టులో పెండింగ్ కేసులు, సిబ్బంది, కోర్టు భవనాలు, క్వార్టర్స్ పరిస్థితి గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాడుగుల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం ఎల్లారావు జిల్లా జడ్జిని మర్యాదపూర్వక తెలుసుకొని జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా మాడుగుల కోర్టు గురించి డీజే దృష్టికి తీసుకెళ్లారు. గత కొంతకాలంగా పర్మినెంట్ జడ్జి లేకపోవడంతో కేసులు పెండింగ్ పడుతున్నాయని కాబట్టి పర్మినెంట్ జడ్జిని నియమించాలని కోరారు. అలాగే కోర్టు భవనం, జడ్జి క్వార్టర్సు శిధిలావస్థకు చేరుకున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన డీజే, తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయవాదులు ఎం కృష్ణ, ఎస్ ప్రమోదు, చిన్న తదితరులు డి జే ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## నేటి నుంచి కార్తీకమాసోత్సవాలు.. సిద్ధమైన శివాలయాలు



మాడుగుల, నవంబర్ 13, ప్రభాతవార్త

అతి పవిత్రమైన కార్తీక మాస ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి మాడుగులలో గల శివాలయాలన్ని సిద్ధమయ్యాయి. అలాగే మాడుగుల మండలంలో గల అన్ని శివాలయాల్లోనూ కార్తీకమాస ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. నెలరోజులపాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. అలాగే ఆయా ప్రాంతాల్లో కార్తీక వన సమారాధన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. మాడుగులలో గల ఉబ్బలింగేశ్వర స్వామి, శ్రీకృష్ణ గోపాల ఈశ్వర స్వామి, స్వర్గ లింగేశ్వర స్వామి, భీమలింగేశ్వర స్వామి ఆలయాలతో పాటు ఎం కోడూరు కృష్ణం పాలెం, పిట్టగెడ్డ, కేజే పురం, వీరవిల్లి తదితర గ్రామాల్లో గల శివాలయం కూడా కార్తీకమాస ఉత్సవాలు నిర్వహించనున్నారు.

## మనసు దోచుకునే అందమైన వైజాగ్ బీచ్‌లు



విశాఖపట్నం, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అందమైన నగరం విశాఖపట్నం, ఈ నగరానికి వాణిజ్యపరంగానే కాక పర్యాటకంగానూ ప్రత్యేక స్థానం ఉంది. సెలవు రోజులను సరదాగా గడిపేందుకు ఇది సరైన గమ్యస్థానం. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేవ, విదేశీ టూరిస్టులు కూడా ఏటా అధిక సంఖ్యలో విశాఖ సందర్శనకు వస్తూ ఉంటారు. విశాఖ నగరాన్ని వైజాగ్ అని కూడా పిలుస్తారు. విశాలమైన సాగరతీరం, ఎత్తైన కొండలు, ఉద్యాన వనాలు, నోరూరించే ఆహారపదార్థాలు, షాపింగ్, నైట్ లైఫ్ ఇలా పర్యాటకులకు దొరకనిదంటూ ఏదీ ఉండదు. విశాఖపట్నం వచ్చి ఇక్కడి ప్రముఖ బీచ్‌లను సందర్శించకపోతే మీరు చాలా మిస్ అయిన వారు అవుతారు. తెల్లవారు జామున వాకింగ్ మొదలుకొని సాయంత్రం వేళ సేద తీరే వరకూ సందర్శించాల్సినవి అనేక బీచ్‌లు ఇక్కడ ఉన్నాయి. ఇవి వినోదాన్ని పంచడంతోపాటు మీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. కాబట్టి ఆలస్యం లేకుండా ఆ బీచ్ ప్రదేశాలు ఏమిటీ? ఎక్కడ ఉన్నాయి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆర్.కె.బీచ్ .... అందమైన, సుందరమైన బీచ్...



రామకృష్ణ మఠం ఈ బీచ్‌కు సమీపంలో ఉండడం వలన రామకృష్ణ బీచ్ అనే పేరు వచ్చింది. దీనిని ఆర్.కె.బీచ్ అని కూడా పిలుస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులు మొట్ట మొదట ఆకర్షించే బీచ్ ఇదే. దీనిని సందర్శించిన తరువాతే పర్యాటకులు విశాఖలో తమ ట్రిప్ మొదలుపెడుతుంటారు. సాయంత్రం వేళ జనసందోహాలతో ఈ బీచ్ కోలాహలంగా ఉంటుంది. నగరంలో బాగా అభివృద్ధి చెందిన బీచ్‌లలో ఇది ఒకటి. ప్రముఖ హోటళ్లు, రెస్టారెంట్లతో పాటు పార్క్‌లు, మ్యూజియంలు, వంటి అనేక పర్యాటక ఆకర్షణలు ఇక్కడ ఉంటాయి. పొడవైన ఈ బీచ్ రోడ్డులో సైకిల్ రైడ్ చేసే వీలుంది. మొబైల్ యాప్ ద్వారా ఈ సైకిళ్లకు కొంత రుసుము చెల్లించి రైడ్‌కు వెళ్లవచ్చు. తొలిసారి సందర్శించే వారికి ఫ్రీ రైడ్ కూడా ఉంటుంది. బీచ్ దృశ్యాలను చూస్తూ రాత్రి బస చేయాలనుకునే పర్యాటకుల కోసం బీచ్ రోడ్డులో అనెక హోటళ్లు అందుబాటులో ఉన్నాయి.

### అందాలకు నిలయం ... రుషికొండ బీచ్....

ఆర్.కె.బీచ్ నుంచి 11.5 కి.మీ. దూరంలో రుషికొండ బీచ్ ఉంటుంది. నగరానికి కాస్త దూరంగా పచ్చదనం మధ్య లేతనీలి రంగులో కనిపించే ఈ బీచ్ దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. పారా గ్లైడింగ్ స్పీడ్ బోట్ రైడింగ్‌తో పాటు అనేక వాటర్ స్పోర్ట్స్ ఇక్కడ టూరిస్టులకు అందుబాటులో ఉంటాయి. స్నేహితులు లేదా ఫ్యామిలీతో కలిసి ఇక్కడ సరదాగా సమయాన్ని గడపవచ్చు. విదేశీ పర్యాటకుల తాకిడి కూడా ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. టూరిస్టులు బస చేసేందుకు వీలుగా అనేక కాటేజీలు, హోటళ్లు అందుబాటులో ఉంటాయి. సాయంత్రం వేళ రుషికొండలో ప్రకృతి దృశ్యాలు ఎంతో రమణీయంగా అనిపిస్తాయి.



### యారాడ బీచ్... యమ అదుర్స్...

ఆర్.కె.బీచ్ నుంచి 22 కి.మీ దూరంలో యారాడ బీచ్ ఉంటుంది. విశాఖ పర్యటనకు వచ్చే టూరిస్టులు తప్పక చూడవల్సిన బీచ్‌లలో ఇది ఒకటి. విశాఖ నుంచి యారాడ మధ్య ప్రయాణం పర్యాటకులకు ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడికి చేరుకోవాలంటే యారాడ కొండ ఎక్కి దిగాల్సి ఉంటుంది. ఈ ఘాట్ రోడ్డు ప్రయాణం, అక్కడి నుంచి కనిపించే సాగర తీర దృశ్యాలు ఎంతో మనోహరంగా ఉంటాయి. ఇక్కడ పర్యాటకులకు నచ్చిన ఆహార పదార్థాలు చాలా తక్కువగా లభిస్తాయి. కాబట్టి కావాల్సిన స్నాక్స్, భోజనం మంచి నీటిని మీ వెంట తీసుకెళ్లడం మంచిది. మీ ప్రియమైన వారితో ఏకాంతంగా గడిపేందుకు యారాడ ఎన్నో సుందర దృశ్యాలను ఆవిష్కరిస్తుంది.

### భీమిలీ బీచ్ అంటే నే బే ఆఫ్ బెంగాల్...

ఆర్.కె.బీచ్ నుంచి భీమిలీ బీచ్ రోడ్డు గుండా 27. కి.మీ ప్రయాణించి ఇక్కడికి చేరుకోవాలి. బే ఆఫ్ బెంగాల్‌లో గొస్తనీ నది కలిసే దృశ్యాలు భీమునిపట్నం బీచ్‌లో పర్యాటకులను ఎంతో ఆకట్టుకుంటాయి. చారిత్రక నేపథ్యంలో ఉన్న భీమిలీలో ఎన్నో పర్యాటక ఆకర్షణలు ఉన్నాయి. 17వ శతాబ్ధం నాటి కోటలు, సమాధులు డచ్ కాలం నాటి వైభవాన్ని కళ్లకు కడతాయి. ఇక్కడి పావురాల కొండపై బౌద్ధమత ఆనవాళ్లతో పాటు లైట్ హౌస్ సందర్శన ఎంతో ప్రత్యేకంగా ఉంటాయి. మత్స్యకారుల జీవన విధానాన్ని అతి దగ్గరగా ఇక్కడ చూడవచ్చు.

### షూటింగ్‌లకు నిలయం ... గంగవరం బీచ్ ...

ఆర్.కె.బీచ్ నుంచి గాజువాక వయా సింథియా మార్గంలో 28 కి.మీ దూరంలో గంగవరం బీచ్ ఉంటుంది. దీనికి సమీపంలో ఉండే పోర్టు ప్రాంతం నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందింది. దర్శకులు, టీవీ సీరియళ్లు, సినిమా షూటింగ్‌లకు గంగవరం బీచ్‌కు ప్రాధాన్యత ఇస్తుంటారు. ఆకట్టుకునే ప్రకృతి దృశ్యాలు, కొబ్బరి చెట్లు, తాటిచెట్లు, మధ్య స్నేహితులతో కలిసి సరదాగా ఇక్కడ సమయాన్ని గడపవచ్చు. ఈత కొట్టేందుకు ఈ ప్రాంతం అంత అనువుగా ఉండదు. కాబట్టి తీర ప్రాంతంలో సముద్రపు అలలను చూస్తూ ఆట పాటలతో కాలక్షేపం చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వండి. ఇక్కడి వాతావరణాన్ని టూరిస్టులు తప్పక ఇష్టపడతారు.

### లాసన్స్ బే బీచ్... సర్ఫింగ్‌కు అనువైన బీచ్

ప్రసిద్ధి రామకృష్ణ బీచ్ యొక్క విస్తరణగా లాసన్స్‌బే బీచ్ పరిగణించబడుతుంది. ఇది పచ్చదనంతో పాటు తెల్లని ఇసుక తెన్నెలతో నిర్మలంగా, ప్రశాంతంగాకనిపిస్తుంది. ఏకాంత సమయాన్ని గడపాలనుకునే టూరిస్టులకు ఇది సరైన ఎంపిక. ఈ అందమైన సముద్ర తీరపు జలాలు ఎంతో స్పష్టంగా ఉంటాయి. వైజాగ్‌లోని ఉత్తమమైన బీచ్‌లలో ఒకటిగా లాసన్స్‌బే బీచ్‌ను పరిగణిస్తారు. స్విమ్మింగ్, సన్‌బాత్, సర్ఫింగ్‌లను ఇది ఎంతో అనువైనది.





## ఆకాశ దీపంతో కార్తీకమాసం ప్రారంభం

మాధవధార, నవంబర్ 13, ప్రభాతవార్త

మాధవధారలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీకమాసం పూజలు సోమవారం ఆకాశ దీపంతో ప్రారంభం అయినాట్లు ఆలయ అర్చకులు శ్రీనువాసు శర్మ తెలిపారు. నవంబర్ 20,27, డిసెంబర్ 4,11 తారీకున కార్తీక సోమవారంలు శివునికీ ప్రత్యేక అభిషేకంలు నిర్వహించునని తెలిపారు. నవంబర్ 24 శుక్రవారం ఏకాదశి, నవంబర్ 26 ఆదివారం కార్తీక పూర్ణమి, డిసెంబర్ 13 పోలి పాడ్యమి నిర్వహించడం జరుగుతుందని శర్మ తెలిపారు.

## ఈ-యంత్ర రోబోటిక్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న సీతం అధ్యాపక బృందం

మాధవధార, నవంబర్ 13, ప్రభాతవార్త



ఇంట్రడక్షన్ టు రోబోటిక్స్ అనే అంశంపై ఈ-యంత్ర ఫ్యాకల్టీ వర్క్‌షాప్‌ను ఐ.ఐ.టి ముంబై, కేరళలో ఉన్న ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల ఫెడరల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలకి చెందిన నలుగురు ఇంజనీరింగ్ అధ్యాపకుల బృందం హాజరు అయ్యారు. ఈ-యంత్ర అనేది ఐ.ఐ.టి ద్వారా ఎమ్.హెచ్.ఆర్.డి యోజిత కార్యక్రమం. ఇది నేషనల్ మిషన్ ఆన్ ఎడ్యుకేషన్ త్రు ఐ.సి. టి ప్రోగ్రామ్ కింద ఐ.ఐ.టి ముంబై రూపొందించింది. ఈ కార్యశాల ద్వారా సీతం కాలేజ్ ఈ-యంత్ర రోబోటిక్ ల్యాబ్ స్థాపించే విధంగా అడుగులు వేస్తుంది. అందుకు గాను ఫ్యాకల్టీ కోసం ట్రైనింగ్ ఆన్ రోబోటిక్ ఎంబెడెడ్ సిస్టమ్స్ అంటే ఇంజనీర్ల తరం నూతన ఆవిష్కరణలు చేసేందుకు ఒక ఆచరణాత్మక దృక్పథంతో రోబోటిక్ టెక్నాలజీ ద్వారా సాంకేతిక పరిష్కారాలను అందించడంలో సహాయపడుతుందని సీతం ఇంజనీరింగ్ కళాశాల ఈ.సీ.ఈ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ టి.డి.వి.నాయుడు కార్యశాల కోసం తెలియజేసారు. అలాగే ఈ కార్యశాలలో ఈ-యంత్ర-ఐ.ఐ.టి-ముంబై నుండి సీనియర్ టెక్నికల్ ప్రాజెక్ట్ అసిస్టెంట్లు వర్క్‌షాప్‌కు శిక్షకులుగా, ఈ-యంత్ర, ఇ.ఎల్.ఎస్.ఐ (ఇ-యంత్ర ల్యాబ్ సెటప్) పరిచయంతో సెషన్‌ను ప్రారంభిస్తూ ఎంబెడెడ్ సిస్టమ్, రోబోటిక్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి మరియు శిక్షణను అందించడానికి కళాశాలలను అనుమతిస్తుంది. అలాగే ఉపాధ్యాయులు ల్యాబ్‌ను సమర్థవంతంగా ఉపయోగించడానికి శిక్షణలో ఫైర్ బర్డ్-వి వెర్షన్ రోబోట్ వివరణాత్మక సెషన్‌ను అట్మెల్ స్టూడియో- 6 అనే సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి ఎంబెడెడ్-సిలో ఏ విధంగా ప్రోగ్రామింగ్ చెయ్యాలో ఏడు రకాల మోడల్స్‌ను వివరించారు. రోబోట్ కార్యాశాల సమయంలో పాల్గొనేవారు పనిచేసిన రోబోటిక్ ప్లాట్‌ఫారమ్ స్పెసిఫికేషన్ మరియు ఫైర్ బర్డ్-వి రోబోట్ భాగాల పనితీరుని, అట్ మెగా-2560 ఏ.వి.ఆర్ మైక్రోకంట్రోలర్ ఏ విధంగా ఉపయోగించబడిందని హ్యాండ్స్ ఆన్ ఎక్స్పీరియన్స్ పద్ధతిలో నేర్పించడం జరిగింది. సీతం అధ్యాపకులు బృందం ఈ అవకాశాన్ని కల్పించిన సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికి ఇటువంటి రోబోటిక్ టెక్నాలజీ ల్యాబ్ అనేది ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు కోసం ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ రెండు రోజుల కార్యశాలలో పాల్గొన్న డాక్టర్ టి.డి.వి.నాయుడు, కె.హరికృష్ణ (ఈసీఈ), జి.శ్రీధర్(సీఎస్ఈ), డి.చైతన్య(మెకానికల్)లను అభినందించారు.

## వారాంతపు సంతలో విస్తృతంగా వాహనాల తనిఖీ

వి.ఆర్.పురం, నవంబర్ 13,ప్రభాతవార్త



మండల కేంద్రం వి.ఆర్.పురం వారాంతపు సంతలో, సోమవారం కూనవరం ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. వచ్చిపోయే వాహనాలను ఆపి, శ్యూణ్యంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరివర్తన కార్యక్రమంపై ఎస్ఐ వెంకటష్ ప్రజలకు అవగాహన కల్పించారు. మద్యపానం, దుమా పానం రెండు ఆరోగ్యానికి హానికరమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, జన సంచారాల్లో వాహనాలు వేగంగా నడిపినా, పరిమితికి మించి పాసింజర్లను ఎక్కించుకున్నా సిక్షార్హులవుతారాన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే విషయంలో కనీస అవగాహన లేని చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదన్నారు. అలా ఎవరైనా చిన్న పిల్లలు ద్విచక్ర వాహనాలతో రోడ్ల పైకి వచ్చి ప్రమాదాలు జరిగితే, వారి తోపాటుగా, వాహన యజమానులపై సైతం కేసులు అవుతాయని హెచ్చరించారు. అంతే కాకుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, టాటా మ్యాజిక్, కార్లు, ట్రాక్టర్లు ఏవాహనాలైనా నడిపే వారు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు లేనివారు తక్షణమే లైసెన్సులను పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఐ వెంట కూనవరం, వి.ఆర్.పురం రెండు ఠాణాలకు చెందిన పోలీస్ జవాన్లు పాల్గొన్నారు.

## మృతురాలి తల్లికి ఆర్థిక సహాయం

పెదబయలు నవంబర్ 13, ప్రభాతవార్త



మృతురాలి తల్లికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచి పి మాధవ రావు సీతగుంట పంచాయితీ ఇద్దరు వివిధ కారణాలతో మృతి చెందారు అల్లూరి జిల్లా మాజీ బిఎస్పి నాయకుడు పాంగి రాజారావుకి పితృ వియో గం లాకెపుట్టు గ్రామంలో సోమవారం విశేష అభిమా నుల మధ్య దహన కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా పెదబయలు గ్రామానికి చెందిన డాడియా లలితమ్మ క్షయవ్యాధితో చికిత్స అందాక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. క్షయ వ్యాధితో మృతిచెందిన లలితమ్మ 9 ఏళ్ల క్రితం నర్సీపట్నం మండలం గుండుపాల గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి ఆగబత్తుల అప్పారావు, (కుమార్) అణువ్యక్తితో వివాహమై ఒక బేబీని కన్నారు. అనంతరం గుట్టు చప్పుడు కాకుండా మృత్తు రాలు భర్త అప్పారావు రెండవ వివాహం చేసుకొని నర్సీపట్నంలోనే నివాసముంటున్నాడు. లలితమ్మ మృతి చెందిందని స్థానికులు చరవాణి ద్వారా తెలపడంతో హుటాహుటిన చేరుకోవడంతో సోమవారం మధ్యాహ్నం బాధితుడ్ని నిలదీశారు. తల్లి మృతిచెందినది మీకు పుట్టిన బిడ్డ సంగతేంటని నిలదీశారు. విషయం గుండుపాల సర్పంచ్ రామకృష్ణకు తెలిపారు. సర్పంచ్ రామకృష్ణ అప్పారావు తల్లి దండ్రులతో విషయం తెలియజేసారు. కాని మృతురాలు ఆదివాసీ గిరిజన తెగకు చెందిన వ్యక్తి కావడంతో అప్పారావు బిసి కులానికి చెండటంతో అప్పారావు కుటుంబసభ్యులు వ్యతిరేకిస్తున్నారని సమాచారం వీరిద్దరికీ ఆనందను చేసిన మేస్త్రి అప్పారావుపై పోలీసు ఫిర్యాదు చేయనున్నట్లు మృతురాలు కుటుంబసభ్యులు తెలిపారు. స్థానిక సర్పంచీ పి మాధవరావు ఎంపీటీసీ కె బొంజుబాబు మృతురాలు తల్లికి దహన ఖర్చుల నిమిత్తం ఆర్థికసహాయం అందించి ఆదుకొంటామని హామీ ఇచ్చారు.

## శిల్పారామంలో శాస్త్రీయ నృత్యాల ప్రదర్శన

పీఎం పాలెం, నవంబర్ 13, ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దీపావళి పండుగ సందర్భంగా 12న ఆదివారం సాయంత్రం 6గం.కు శ్రీ సిద్ధేంద్రయోగి నాట్యాలయం, విశాఖపట్నం వారిచే ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడినవని పరిపాలనాధికారి టి.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు.

## 14న ఉచిత డయాబెటిక్ రెటినోపతీ పరీక్షలు

పీఎం పాలెం, నవంబర్ 13, ప్రభాతవార్త

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా 14న ఇక్కడ మద్దిలపాలెంలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విశాఖపట్నం మద్దిలపాలెం సిఎంఆర్ సెంటర్ ప్రాంగణంలో ఉచిత డయాబెటిక్ రెటినోపతీ పరీక్షలు నిర్వహిస్తోందని ఆ సంస్థ యాజమాన్యం తెలియజేసింది. రేపు అనగా 14వ తేదీ ఉదయం 11గం నుంచి సాయంత్రం 7గం వరకు 30సం.ల పైబడిన వారందరికీ ఉచితంగా షుగర్ పరీక్ష నిర్వహించి మధుమేహం అధికంగా ఉన్న వారికి రెటీనాకి ఫొటో తీయడం ద్వారా వారిలో ఏదైన కంటిచూపుకు సంబంధించిన సమస్యలను గుర్తించి తగిన సలహాలు అందించడం జరుగుతుందని తెలియచేశారు. అంతేకాకుండా డయాబెటిక్ రెటినోపతీ దాని దుష్ప్రబావాలను గురించి ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని దాని గురించిన అన్ని చర్యలు తీసుకుని శంకర్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తున్నామని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రింతాడలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు ష్యూరిటీ

### మేనిఫెస్టోను పూర్తిగా అమలు చేసే ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం మాత్రమే : టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు

గూడెంకొత్తవీధి, నవంబర్ 13, ప్రభాతవార్త



ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మేనిఫెస్టోలో ఇచ్చినవి పూర్తిస్థాయిలో అమలు చేయడంలో తెలుగుదేశం పార్టీ కీలకంగా వ్యవహరిస్తుందని జీకేవీధి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంటా బుజ్జిబాబు అన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ పెద్దల ఆదేశాల మేరకు రింతాడ పంచాయితీ గుర్రాల గొంది గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ సూపర్ 6 మేనిఫెస్టోను గుర్రాలగొంది ప్రాంత రైతులకు వివరించారు. ప్రభుత్వం కుట్రపూర్వకంగా వ్యవహరిస్తున్న తీరును ప్రజలందరూ ఎదుర్కోవడానికి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయ ప్రభంజనాన్ని ఎగరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలి మహేష్, బూత్ కన్వీనర్ బూడిద సోమలింగేశ్వర రావు, గొర్రెలగొంది ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తూరుమామిడిలో నాలుగు లక్షల వ్యాయంతో వాటర్ ట్యాంకు నిర్మాణం

### కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్

గూడెంకొత్తవీధి, నవంబర్ 13, ప్రభాతవార్త



ప్రజలకు సమిష్టిగా సంక్షేమ పథకాలతో పాటు ప్రజల ఇబ్బందులను గుర్తించి త్రాగునీటి సదుపాయాన్ని పూర్తి స్థాయిలో అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం లక్కవరపు పేట పంచాయితీ తూరుమామిడి గ్రామంలో నాలుగు లక్షల వ్యాయంతో జలజీవన్ మిషన్ భాగంగా మంజూరైన వాటర్ ట్యాంక్ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మరింత పటిష్టంగా పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయాన్ని అందించే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. స్థానిక ఎంపీటీసీ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులుగా నలుగురు ఏకగ్రీవంగా ఎన్నిక

అడ్డతీగల, నవంబర్ 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం యూటిఎఫ్ జిల్లా కార్యదర్శులుగా అడ్డతీగల మండలానికి చెందిన ఉపాధ్యాయులు జి.తేజోరావు,పి.మంగరాజు, కెవి.రాఘవులు, జివిబి రమణమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అడ్డతీగల మండల యూటిఎఫ్ అధ్యక్షుడు కుంజం శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 11న రాజవొమ్మంగి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కౌన్సిల్ సమావేశాల్లో నలుగురి ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. యూటీఎఫ్ నూతన జిల్లా కార్యదర్శులుగా ఎన్నికైన నలుగురిని యూటిఎఫ్ అడ్డతీగల మండల శాఖ కార్యవర్గ సభ్యులు పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తామని తమపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎంపిక కావడానికి సహకరించిన అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## టూరిజం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్తాం

అరకులోయ, నవంబర్ 13, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలోని టూరిజంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆదివాసి జేఏసి కో ఫౌండర్, వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కోడా సింహాద్రి, వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొరతం ఈశ్వరరావు, గిరి జాగృతి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోరి సింహాచలం, ఆదివాసి పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చట్టు మోహన్ లు అన్నారు. డిమాండ్ల సాధన కొరకు గత మూడురోజులుగా టూరిజం కార్మికులు సమ్మె చేస్తున్న సంగతి విధితమే. ఈ నేపథ్యంలో నాయకులు కోడా సింహాద్రితో పాటు ఇతర సంఘాల నాయకులు కార్మికుల సమ్మె శిబిరం వద్దకు వెళ్లి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోడా సింహాద్రి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న మీకు న్యాయం చేస్తారని మాకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొరతం ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం ఉంటుందని, ఈ సమస్యలను పెద్దల దృష్టిలో తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే గిరిజాగృతి జిల్లా అధ్యక్షులు మోరి సింహాచలం మాట్లాడుతూ మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనదని మీకు న్యాయం జరిగే వరకు సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ అరకులోయ మండల కన్వీనర్ సమర్డి గోపాల్, కో-కన్వీనర్ కిల్లో రామచందర్, యూత్ కమిటీ నాయకులు కిముడు రవికాంత్ నాయుడు, పాంగి రవికుమార్, మోహన్, కొర్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఘనంగా దీపావళి వేడుకలు

ముంచంగిపుట్టు, నవంబర్ 13, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల వ్యాప్తంగా దీపావళి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి ఇంటిల్లిపాది కలిసి గృహాల ముందు దీపాలు వెలిగిస్తూ లక్ష్మీదేవికు ప్రత్యేక పూజలు చేశారు. ఆముదం, చెఱకు గడలతో జ్యోతులు వెలిగిస్తూ సాంప్రదాయ ప్రకారం పండుగను నిర్వహించారు. అమావాస్య రాత్రి తారాజువ్వలు చించు బుడ్డిలు వంటి తదితర మందుగుండు సామగ్రిలను కుటుంబ సమేతంగా వెలిగిస్తూ పండుగ నిర్వహించారు. సరిహద్దు గిరిజనులు దీపాలతో పాటు చూడ చక్కని విద్యుత్ తోరణాలతో ఇళ్లను అందంగా అలంకరించుకున్నారు. బాణాసంచా వెలుగుల్లో చిన్నారులు, మహిళలు, యువకులు కేరింతల కొడుతూ దీపావళిని కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు.

## విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయండి : సిపిఎం

మునగపాక, నవంబర్ 13, ప్రభాతవార్త



అసమానతలు లేని అభివృద్ధి కోసం జరిగే ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మునగపాక మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో షాపులు, ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి దేశాన్ని కార్పొరేట్ శక్తులు తాకట్టు పెదుతోందన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసి హోదాని ఇవ్వకుండా చేసిందన్నారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై ప్రజలు పోరాడాలని, ప్రజలకు అనుకూల ప్రణాళికతో సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర ముగింపుగా ఈనెల 15 విజయవాడలో సభ నిర్వహిస్తుందని దీనికి ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సొంట్యాన బ్రహ్మాజీ, టేక్కలి జగ్గప్పారావు, ఆత్మారామ్ దితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి రైల్వే ట్రాక్‌పై శవం

యలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త



తుని రైల్వే పోలీస్ స్టేషన్ పరిధి అయినటువంటి యలమంచిలి రైల్వే స్టేషన్ వెనుక రైల్వే యార్డులో ట్రాక్‌పైన శవం ఉన్నట్లుగా యలమంచిలి రైల్వే స్టేషన్ మాస్టర్ ఇచ్చిన సమాచారం మేరకు తుని రైల్వే పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ మారూఫ్ వారి సిబ్బందితో సంఘటన స్థలానికి పరిశీలించగా యలమంచిలి రైల్వే స్టేషన్ వెనక ఉన్నటువంటి రైల్వే యార్డ్ ట్రాక్ ప్లాట్ఫారం పక్కన ఒక పురుషుని శవము ఉన్నట్లుగా అతని ఒంటిపైన ఉన్నటువంటి దుస్తులు చొక్కా తెలుపు రంగు నీలం రంగు చెక్స్ కలిగిన ఫుల్ హ్యాండ్ చొక్కా, కిందన నీలం రంగు షార్ట్ దానిపైన బ్రౌన్ కలర్‌లో ఉన్నటువంటి లింగీ పంచ చేతిలో గోధుమ రంగులో ఉన్నటువంటి గుడ్డ బ్యాగు వుండి అతను జారీ ఫ్లాట్ ఫారం మీద నుండి పడిపోయినట్లుగా ఉండి తల వెనక రాయి తగిలిన గాయమై చనిపోయినట్లుగా అతని బ్యాగులో అతని గుర్తింపు కోసం చెక్ చేయగా ఆధార్ దొరికింది. కార్డులో ఉన్నటువంటి పేరు ప్రకారం మజ్జి బాబూరావు వయస్సు 40సం.లు చింతలపాలెం విలేజ్, నర్సింగపల్లి కసింకోట మండలం విశాఖపట్నంగా గుర్తించడం జరిగిందని వారు బంధువులకు సమాచారం చేరవేశామని తదుపరి దర్యాప్తు శవపరీక్ష నిమిత్తం తుని గవర్నమెంట్ ఆసుపత్రిలో శవాన్ని మార్చురీ తరలించామని తెలిపారు.

## కొత్తవలస నుండి తిరుపతికి ఇందుకూరి పాదయాత్ర

యలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త



వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలంటూ ఇందుకూరి రవిరాజు ఎమ్మెల్సీ కొత్తవలస నుండి తిరుపతికి పాదయాత్ర చేస్తున్నారు. ఇందులో భాగంగా 43 రోజులపాటు ఎనిమిది వందల ఇరవై కిలోమీటర్లు పాదయాత్రలో భాగంగా సోమవారం సాయంత్రం జాతీయ రహదారి కొకరాపల్లి జంక్షన్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త యలమంచిలి టౌన్ పార్టీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద నుండి యలమంచిలి పట్టణంలో మీదుగా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఇందుకూరి రవిరాజు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు మరింతగా అందజేయాలంటే తిరిగి ఆయన్ని ముఖ్యమంత్రి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి మున్సిపల్ కౌన్సిలర్ సంతోష్, గంధం శివ, డాక్టర్ త్రినాథ్, చిరంజీవి, పరమేశ్వరరావు, రమణ, నరసింగరావు, బొడ్డేటి రామ్ లక్ష్మణ్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## బిజెపికి కొమ్ము కాసే పార్టీలను వ్యతిరేకించండి

### చలో విజయవాడ ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయండి -సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాం పిలుపు

చింతూరు, నవంబరు 13, ప్రభాతవార్త



బిజెపికి కొమ్ము కాసే పార్టీలను వ్యతిరేకించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాడాలని రాష్ట్రానికి ద్రోహం చేసే మతోన్మాద బిజెపి దానికి బోయిన వలె పల్లకి మోస్తున్న పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ శ్యామల వెంకటరెడ్డి స్మారక భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తును సరైన మార్గంలో నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఈ ఉద్యమంలో సిపిఎం పార్టీ తోడుగా ఉంటుంద న్నారు. 2014లో రాష్ట్రం విడిపోయి పదేళ్లు కావస్తున్న కానీ అభివృద్ధి మాత్రం జరగలేదన్నారు. చంద్ర బాబు పాలనలో ప్రత్యేక హోదా సాధిస్తామని చెప్పి విఫలమైనారని బిజెపి నాయకులు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా పోలవరం జాతీయ ప్రాజెక్టు కడప ఉక్కు ఫ్యాక్టరీ రాజధాని నిర్మాణం చేపడతామని చెప్పి నేటికీ దాని ఊసే లేదన్నారు. కడప ఉక్కు రైల్వే జోన్ వంటి విభజన హామీలు ఎక్కడ అమలు కాలేదన్నారు. బిజెపి పాలనలో దళితులకు మైనార్టీలకు భద్రత లేకుండా పోయిందన్నారు. ఇక రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలో మూతపడ్డాయని ప్రభుత్వ ఆసుపత్రులు సిబ్బంది లేక రోగులతో నిండి ఉంటున్నాయన్నారు. ఈ సమస్యలపై రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం రాష్ట్రంలో వైసిపి చేస్తున్న ఆగడాలను వెలుగెత్తి చూపడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వైసీపీ పాలనలో ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రశ్నించే వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. బిజెపి శాప కింద నీరుల ఏజెన్సీ మన్యంలో కూడా మతోన్మాద పరిస్థితులను తీసుకువచ్చే ప్రమాదం ఉందన్నారు. బిజెపి ఒక అనకొండ లాంటిదని అందరినీ మింగి వేస్తూ ప్రజల హక్కులను స్వేచ్ఛను దోచుకుంటుందన్నారు. వైసిపి టిడిపి జనసేన పార్టీలు మోడీ పల్లకి మోస్తున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు మోడీ ముందు వణికిపోతున్నారని మతోన్మాద రాజకీయాలు చేసే బిజెపిని సపోర్టు చేసే ప్రతి పార్టీకి తాము వ్యతిరేకమన్నారు. ఆనాడు విభజన అనంతరం రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు అవసరమని అభివృద్ధి చేస్తాడని నమ్మిన ఆంధ్ర ప్రజలు రాష్ట్రం ఏర్పడిన తర్వాత పునర్ విభజన చట్టంలో హక్కులు సాధించలేకపోయారన్నారు. ప్రస్తుతం వైఎస్సార్ పార్టీ నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని దీనికి మించి రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. మాట తప్పను మడమ తిప్పను అని ప్రజల ముందు జగన్ చెప్పిన మాటలు గాలిమోటలు అయ్యాయన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను ప్రకటిస్తామని చెప్పి మడత తిప్పిన జగన్ మాటలను ప్రజలు ఇక నమ్మబోరని రానున్న కాలంలో తగిన శాస్తి జరుగుతుందని అన్నారు. నేడు ఆంధ్ర రాష్ట్రంలో ఉపాధి ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు విదేశాలకు ప్రజలు వలస బాట పట్టారన్నారు. కోనసీమ గోదావరి జిల్లాలో శ్రీకాకుళం జిల్లా నుండి ప్రజలు అధిక సంఖ్యలో ఉపాధి ఉద్యోగాలు వెతుక్కుంటూ వలస వెళ్లిపోతున్నారని కనీసం వారికి ఉపాధి కల్పన చేయటంలో కూడా జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. మరో కొత్త రకం కుల గణ పేరుతో కులాలను వేరుచేసి మతోన్మాదాన్ని పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేరుతో సర్వేలు చేపడుతున్నాయని వాస్తవానికి కుల గణ సర్వే ప్రభుత్వం చట్టబద్ధంగా చేయాలని అలా చేయ కుండా కులగణన పేరుతో కులాలను జనాభా ప్రాతిపదికన చేయకుండా ఇష్టానుసారంగా చేస్తూ తనకు అనుకూలంగా బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ప్రమాదంలో పడిన మన రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలంటే విశాఖ ఉక్కును విభజన హామీలను అమలు అయ్యేలా చూడాలంటే సిపిఎం ప్రజారక్షణ భేరి పేరుతో ఈనెల 15న చలో విజయవాడ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేసి రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధికై ప్రజల గొంతు ఎత్తాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్. రంపచోడవరం సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మండల కార్యదర్శి సీసన్ సురేష్, మహిళా సంఘం నాయకురాలు సోడే కమలమ్మ పాల్గొన్నారు.

## చెలరేగిన మంటలు.. భయభ్రాంతులకు గురైన స్థానికులు

యలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఆదివారం దీపావళి కావడంతో రాత్రి సమయంలో మిలిటరీ కాలనీ పక్కన గల యానాద్రి కాల వద్ద పెద్ద ఎత్తున మంటలు ఒకసారిగా చెలరేగడంతో ప్రక్కనే నివాసం ఉన్నటువంటి వారు ప్రజలు భయభ్రాంతులకు గురి అయ్యారు. వెంటనే సమీపంలో నివసిస్తున్న వారు నీటితో మంటలను అదుపు చేశారు. దీంతో మంటలు వ్యాపించకుండా అదుపు చేయగలిగారు. చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వం ఒక పక్కనుండి దీపావళి సందర్భంగా బాణసించే కాల్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి చెబుతున్న కొంతమంది నిర్లక్ష్యం వల్లే ఇటువంటి సంఘటనని అక్కడ ఉన్నటువంటి నివాసం ఉన్నటువంటి వారు అనుకుంటున్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపుమేరకు మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ఆదేశాలతో యలమంచిలి మున్సిపాలిటీ రాంనగర్ 32 బూత్‌లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ కస్టర్ ఇన్చజ్, బొద్దపు శ్రీనివాసరావు ( రమణ) కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ బూత్ ఇన్చార్జ్ శ్రీమంతుడు శ్రీనివాసరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

యలమంచిలి, నవంబర్ 13, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నేటి నుండి 20వ తారీకు వరకు జరుగుతాయని గ్రంథాలయ శాఖ అధికారి తెలియజేశారు నేడు గ్రంథాలయ వార్షికోత్సవాలు ప్రారంభం బాలల దినోత్సవం జవహర్లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు, పతాకావిష్కరణ సభ్యులను చేర్చుకొనుట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రతిరోజు 19వ తారీకు వరకు విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహిస్తామని 20వ తారీఖున ముగింపు సభ విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల్లో అందరూ పాల్గొనవలసిందిగా కోరారు.

## డిప్యూటీ సీఎం సమక్షంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నక్కపల్లి/మాడుగుల, నవంబర్13, ప్రభాతవార్త



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల స్త్రీ నిధి స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు తారువలోని డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీ నిధి స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.జి.ఎమ్ ధర్మేంద్ర, కోశాధికారి రమణ, కార్యవర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు, సునీత, శశి కుమార్ వివిధ జిల్లాల సీనియర్ ఏ.జి.ఎమ్‌లు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు సమాజ శ్రేయస్సుకు పాటుపడాలి

### బి.బి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా.బంగారయ్య

ఎస్.రాయవరం, నవంబర్ 13, ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరూ సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని బి.బి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, సంఘసేవకులు, డా.బి. బంగారయ్య అన్నారు. మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన భోగ మంగ, రమణ దంపతుల పూరి గుడిసెలో నివసిస్తున్నారు. శుక్రవారం రాత్రి గ్యాస్ లీక్ అయ్యి అగ్ని ప్రమాదం జరుగగా గుడిసెలో గల నిత్యావసర వస్తువులు, బంగారు, వెండి నగలు, నూతనంగా నిర్మించుకుంటున్న జగనన్న ఇల్లు నిర్మాణం కొరకు అప్పుగా తెచ్చుకున్న సుమారు లక్ష రూపాయల నగదు అగ్నికి ఆహుతి కావడంతో కట్టు బట్టలతో నడిరోడ్డుపై నిలిచారు. ఈ ఘటన తెలిసిన డా.బంగారయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకులు అందించి ధన సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు, బాధితులకు, గౌరవ స్థానం కల్పించిన ఈ సమాజానికి ఉన్నంతలో సేవ చేయాలని,ప్రతీ ఒక్కరు సాటి మనిషి కష్టాన్ని పంచుకోవాలని, సమాజ హితం కోరాలని అన్నారు. బాధిత కుటుంబానికి మరింత సహాయం అందించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సియ్యాధుల వరహాలు, మాజీ సర్పంచ్ వెదుళ్ల బంగారి, సియ్యాధుల అచ్యుత్ కుమార్, లోవరాజు జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు అప్పలరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## డిసెంబర్ నెలలో సమ్మెకు వెళుతున్నాం జెఏసి జిల్లా కమిటీ వెల్లడి



విజయనగరం అర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

విద్యాశాఖపరిధిలో పని చేస్తున్న సమగ్ర శిక్షణా ప్రాజెక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని జెఏసి జిల్లా కమిటీ వెల్లడించారు. పిఆర్సి అమలు చేయకుండా నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. మినిమమ్ ఆఫ్ టైమ్‌స్కేల్‌పై జీవోలు మీద జీవోలు ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ఉద్యోగుల మధ్య విభేదాలు విభజన సృష్టించే విధానాలు అమలు చేస్తున్నారు. ఉద్యోగ సంఘాలతో మాట్లాడే సంప్రదాయాన్ని గాలికొదిలేశారన్నారు. ప్రాజెక్టులో ఒకే క్యాడర్ ఉద్యోగులకు రకరకాల వేతనాలు చెల్లిస్తూ కొత్త విధానాలకు తెరలేపారన్నారు. పాతవారికి జీతం పెంచకుండా కొత్తగా నియమితమైన వారికి జీతం పెంచే సంప్రదాయాన్ని ప్రారంభించారన్నారు. పార్ట్‌టైం పేరుతో తక్కువ జీతాలు ఇచ్చే విధానాలను అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికలకంటే ముందు ఉద్యోగులను ఇస్తామన్న సమాన పనికి సమానవేతనం అమలు చేస్తామన్నారన్నారు. అన్ని విధాలుగా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ పార్ట్‌టైం ఉద్యోగ కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి ఒక్క సమస్య కూడా శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం అందరినీ రెగ్యులర్ సమాన పనికి సమాన వేతనం ఎందుకు అమలు చేయలేకపోతున్నారో చెప్పాలన్నారు.. 20 సంవత్సరాల నుంచి బీసీ, ఎస్సి, ఎస్.టి మైనారిటీల గిరిజనులు ఆదివాసీల బిడ్డలు ఈ దుర్మార్గపు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానాల్లో మగ్గుతుంటే వీరిని పట్టించుకోకుండా ఆ వర్గాల్లో సామాజిక సాధికారిత ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సామాజిక న్యాయమంటేనే శ్రమదోపిడీని గురవుతున్న వర్గాలకు శాశ్వత ఉద్యోగం, భద్రత కల్పించడమే అవి ఏమీ చేయకుండా బస్సు యాత్ర చేస్తే సామాజిక న్యాయం జరగదన్నారు. ఇది ముఖ్యమంత్రి, పెద్దలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు సలహదారులకు, అధికారులకు ఈ నాలుగున్నరేళ్ళుగా అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారంపై దృష్టి సారించలేదన్నారు. జీతాలు చెల్లిస్తున్నట్లు పుకార్లు సృష్టించడం, ఇతర సంఘాలతో ప్రకటనలు చేయించడం తప్ప వాస్తవంగా జీతాలు పెంచాలన్నారు. చిత్తశుద్ధి ఉందోలేదో అర్థం కావడం లేదన్నారు. పెరిగిన నిత్యావసర రవాణా పెట్రోల్ ధరలతో కుటుంబాలతో సాగలేక చనిపోతున్న ఉద్యోగ కుటుంబాలను పరామర్శ చేయడానికి కూడా అధికారులు, ప్రభుత్వ పెద్దలు వెళ్ళడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పని వత్తిడితో పని ప్రదేశాల్లో చనిపోతున్న ప్రభుత్వం నుంచి చలనం లేకపోవడం దురదృష్టకరమన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఈ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు కట్ చేసి జీతాలు ఇవ్వకుండా జీతాలు పెంచకుండా నరకయాతన పెడుతున్నారన్నారు. మేము అధికారంలోకి వస్తే అన్ని పరిష్కరిస్తామని చెప్పి ఏమీ చేయకుండా విమర్శించారన్నారు. రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్స్‌సోర్సింగ్ ప్రధాన కార్యదర్శి బి.కాంతరావు, పలువురు కాంట్రాక్ట్ ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి : మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

శృంగవరపుకోట, నవంబర్ 13 ప్రభాతవార్త



టీడీపీపార్టీతోనే రాష్టాభివృద్ధి సాధ్యమని ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. సోమవారం మండలంలోని తిమిడి గ్రామంలో గంగిరెడ్డి కళ్లాలు, పలు ప్రాంతాల్లో నిర్వహించిన ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా టీడీపీ ప్రకటించిన మినీ మ్యానోఫెస్టో కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ళలోని వైపిపి ప్రభుత్వంలో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైసిపి నేతలు ప్రజాదోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు. సంక్షేమ పథకాలు పేరిట ఖజనాన్ని కొల్లగొడుతున్నారని రాష్టాన్ని అన్ని విధాలుగా అప్పట్లో ముంచేశారని ఆమె విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం ఒక్క టీడీపీతోనే సాధ్యమని అందువల్ల రానున్న ఎనేఇ్నకల్లో టీడీపీ పార్టీని గెలిపించాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి సి.హెచ్.కిరన్, టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి రోహిణి కుమారక్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పురిపాక దగ్ధం 60 వేలు ఆస్తినష్టం

శృంగవరపుకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :



మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ అంబదాసుపాలెంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో పురిపాక దగ్ధమైంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన లగుడు బుదరయ్య పురిపాకలో నివసిస్తున్నాడు. ఆదివారం రాత్రి ఒక్కసారిగా బుదరయ్య పురిపాకపై పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే స్థానికులు ఎస్.కోట ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకుని మండలను అదుపు చేశారు. అయితే అప్పటికే పరిపాక 90శాతం పైగా దగ్ధమైంది. ఈ మేరకు పురిపాకలో ఉన్న గ్యాస్‌స్టౌవ్, బీరువా, బట్టలు, కరెంటు మీటరు పలు సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతైనట్లు తెలుస్తుంది. సుమారు 60 వేల రూపాయలు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ స్టేషన్ అధికారులు అంచనా వేశారు. దీపావళి పండుగ సందర్భంగా గ్రామంలో కొందరు మతాబులు కాలుస్తుండగా నిప్పురవ్వలు బుదరయ్య పురిపాకపై పడి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. ఎస్.కోట ఫైర్‌స్టేషన్ ఎస్.ఐ షేక్ మదీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుతో రాష్ట్ర భవిష్యత్‌కు గార్యంటీ ఉంది

గుర్ల, నవంబర్ 13 ప్రభాతవార్త



చంద్రబాబుతో రాష్ట్ర భవిష్యత్ గ్యారంటీ ఉందని రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు తెలిపారు. సోమవారం బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం తెట్టంగి, పోలాయవలస గ్రామాలలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్ళి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అదికారంలోకి వస్తే మీ కుటుంబ సభ్యులకు వచ్చే ప్రయోజనాలను వివరిస్తూ బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ బాండ్లను పంపిణీ చేసి ప్రచారం చేశారు. అనంతరం వెన్నె మాట్లాడుతూ ఈ రాష్ట్రం సైకో పాలన వలన రాష్ట్ర అదోగతి పాలైందని తెఇపారు. రాష్ట్రానికి నేటి వరకు రాజదాని పేరు ఎక్కడా అని ప్రజలు అయోమయంలోకి నెట్టేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ప్రయోజనాలు దెబ్బతీసేలా సైకో పాలన సాగుతుందన్నారు. మళ్ళీ టీడీపీ పార్టీ అదికారంలోకి వచ్చి తరువాతే ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం ఐటిడిపి అధ్యక్షుడు నాగులపల్లి నారాయణరావు, బూత్ ఇన్‌చార్జి గేదెల లక్ష్మునాయుడు, గేదెల సూరినాయుడు, జిల్లా బీసీ నాయకులు గంద్రేటి సింహాచలం, మండల ఎస్.సి సెల్ అధ్యక్షుడు పాండ్రంకి శ్రీను, పంచాయతీ మెంబర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీని గద్దె దించడమే లక్ష్యం-జనసేన నేతలు

విజయనగరం, నవంబరు 13 (ప్రభాతవార్త ప్రతినిధి)




రాష్ట్రంలో వైసీపీని గద్దె దించడమే జనసేన లక్ష్యమని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ దిశగా జనసేన-టీడీపీ సమన్వయంతో పని చేసి వైసీపీ అరాచక పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు. విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనసేన నేతలు పాలవలస యశస్వి, లోకం మాధవి, పడాల అరుణ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పని చెయ్యాలని జనసేన నాయకులు, కార్యకర్తలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రతీ జన సైనికుడు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. అతి త్వరలో ఉమ్మడి మ్యానిఫెస్టో రానున్నదని తెలియచేస్తూ దానిని ప్రతీ ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత జన సైనికులు, వీర మహిళలపై ఉందన్నారు. ప్రతీ నాయకుడు, కార్యకర్త పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పని చెయ్యాలని, పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా జనసేన-టీడీపీ ఉమ్మడి కార్యాచరణను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమి తథ్యమని, జనసేన టీడీపీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని పునరుద్ఘాటించారు. పార్టీ ప్రచార కార్యదర్శి బాబు పాలూరి, గిరడ అప్పల స్వామి, తుమ్మి లక్ష్మీరాజ్ తదితరులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జనసేన సమన్వయకర్తల నియామకం

విజయనగరం, నవంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి

ఉమ్మడి విజయనగరం జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమిస్తూ జనసేన కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.విజయనగరానికి పాలవలస యశస్వి, చీపురుపల్లికి విజినిగిరి శ్రీనివాసరావు, గజపతినగరానికి మర్రాపు సురేష్, నెల్లిమర్లకు లోకం మాధవిని సమన్వయకర్తలుగా నియమించారు. అలాగే కురుపాంనకు కంద్రక మల్లేశ్వరరావు, పార్వతీపురానికి ఆదాడ మోహన్, సాలూరు గేదెల రిషివర్ధన్, బొబ్బిలి నియోజకవర్గానికి గిరిడ అప్పలస్వామిని సమన్వయకర్తలుగా నియమించారు.

## అన్నదాన కార్యక్రమం ఎంతైనా అభినందనీయం : డిప్యూటీ మేయర్

విజయనగరం అర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త



నగరంలో వేంచేసి ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతైనా అభినందనీయమని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. అయ్యప్ప, భవాని, శివ దీక్షాదారులకు 41 రోజులపాటు చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు వేదమంత్రచ్చరణలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పంచముఖ ఆంజనేయస్వామి ఆశీస్సులు అందుకుని ఆ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పుల్కా తయారీ యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం దీక్షాదారులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12 ఏళ్ళుగా నిర్విరామంగా పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో దీక్షాదారులకు 41 రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ మధ్యనే కోటి యాభై లక్షల రూపాయలతో నిత్యాన్నదాన భవనాన్ని నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం జరగడం వల్ల ఒకవైపు పుణ్యం మరోకవైపు సేవా దృక్పథం వెల్లివిరిస్తోందన్నారు. ఎంతో పవిత్రంగా దీక్ష చేబూనుతున్న దీక్షాదారులకు అన్న సమారాధన చేపట్టడం ఎంతో పుణ్య కార్యంగా భావించాలన్నారు. గంటకు ఐదు వేల పుల్కాలు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కామరాజు, కంది మురళినాయుడు, ఆడారి నగేష్, మారం బాలబ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తవ్వాకాలు

దత్తిరాజేరు, నవంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని మట్టి తవ్వకాలు ఇసుక తవ్వకాలు భూకబ్జాలు, రాను రాను మితి మీతిమీరుతున్నాయి. మళ్ళీ జగన్ ఎందుకు రావాలంటే ఇటువంటి అక్రమాలకు కొమ్ము కాయడానికి జగనే రావాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ పార్టీ సెక్రటరీ మిత్తిరెడ్డి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. దత్తిరాజేరు రెవెన్యూలో చుక్కపేట పంచాయతీ రామనాయుడు చెరువు నుంచి అనుమతి పత్రాలు లేకుండా గత మూడు రోజుల నుంచి జెసిబితో తవ్వి ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ తరలిస్తున్నారు. ఈ విషయాన్ని మైనింగ్ పోలీస్ రెవెన్యూశాఖాధికారులకు సమాచారం తెలియజేశాం వారు వచ్చి కూడా చూసిచూడనట్లు వెళ్ళిపోయారు. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నట్టు ఉన్నారంటే ఇంతకన్న దౌర్భాగ్యం జరగదన్నారు. దీనిపై ఉన్నతాధికారులు న్యాయం చేయకపోతే అవసరమైతే కలెక్టర్‌కి గ్రీవెన్స్‌కి ఇస్తామని మా పార్టీ దృష్టికి తీసుకెళ్ళి ఖచ్చితంగా దీనికి సంబంధించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అవసరమైతే మండల పార్టీ తరపున పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. వారు వెంట తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## అల్పపీడనం ప్రభావంతో రైతులు ఆందోళన



వేపాడ, నవంబర్ 13 ప్రభాతవార్త

అల్పపీడనం ప్రభావంతో వాతావరణంలో మార్పులు, చోటుచేసుకున్నందున ఏ క్షణంలో వర్షం పడుతుందో తెలియక, ఇప్పటికే పొలాల్లో కోసిన వరి పంటతో రైతులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. పొలాల్లో ఎండిన వరిని కల్లాలకు తెచ్చుకుని కుప్పలు వేసుకోవడానికి కూలీలు దొరకలేదని, వర్షం పడితే పంట మొత్తం పాడైపోతుందని ఈ తరుణంలో సమయం లేకపోవడంతో వేరే గగత్యంతరం లేక పొలాల్లోకే కుప్పలుగా వేఉకోవాల్సి వస్తోందని ఆందోళనను పలువురు రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది వరి రైతులకు కాలం కలిసి రాలేదని ప్రారంభంలో తీవ్ర వర్షాభావంతో నష్టపోయామని, ఏదో కొద్ది కొద్దిగా పంట చేతికి వస్తుందన్న తరుణంలో తెగుళ్ళతో పంట మొత్తం నాశనం అయిందని, పాడైపోయిన పంటను కూడా తెచ్చుకునే పరిస్థితి ప్రస్తుతం లేదని, రైతుకు అన్ని రకాలుగా ఈ ఏడాది ఇబ్బందులు ఎదురయ్యాయని వాపోతున్నారు. మెట్ట ప్రాంతాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోయిందని, పల్లపు ప్రాంతాల్లో పంటను తెగుళ్ళు, చీడపీడలు ఆశించి పూర్తిగా నాశనమైందని తద్వారా పెట్టుబడులు కూడా పోయి ఆర్థికంగా నష్టపోయామని, ఈ తరుణంలో ప్రభుత్వమే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వేపాడ మండల రైతులు కోరుతున్నారు.

## మంత్రి బొత్స ఆరోగ్యం కోసం పూజలు

గజపతినగరం, నవంబర్ 13 ప్రభాతవార్త

ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో బైపాస్ సర్జరీ చేసుకున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ప్రార్థిస్తూ మండల వైకాపా నాయకులు సోమవారం గజపతినగరంలోని గల శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. బైపాస్ సర్జరీ విజయవంతం కావాలని మొక్కుకున్న 101 కొబ్బరికాయలు మొక్కను ఈ సందర్భంగా తీర్చుకున్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచిచ, ప్రజాక్షేత్రంలో మునుపటిలా దూసుకుపోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, జడ్పీటీసీ గార తవుడు, మండల పార్టీ అద్యక్షుడు బూడి వెంకటరావు, జెసిఎస్ కన్వీనర్ కనకాల సుబ్రహ్మణ్యం, కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాద్‌రావు, మండల సురేష్, సామంతల పైడిరాజు, కర్రి రామునాయుడు, కర్రి నానాజీ, గేదెల జగదీష్, వైఎస్సార్‌సి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో నుంచి జారిపడి సత్య కిరణ్ మృతి

దత్తిరాజేరు, నవంబర్ 13 ప్రభాతవార్త :



మండలంలోని పెదమానాపురం బీసీ కాలనీ వద్ద పల్లె వెలుగు, ఆర్టీసీ బస్సులో నుంచి జారి కింద పడి సత్యాకిరణ్ (48) అక్కడకక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామంగా గుర్తించారు. సాలూరు నుంచి అమలాపురం వెళ్లేందుకు విజయనగరం పల్లె వెలుగు బస్సు ఎక్కాడు. మానాపురం సంత బీసీ కాలనీ వద్ద సోమవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం సంభవించింది. పెదమానాపురం పోలీసులకు స్థానికులు సమాచారం తెలియజేయడంతో సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ నెలాఖరున గురజాడ సాహితీ చైతన్యోత్సవం

విజయనగరం అర్బన్ 13 ప్రభాతవార్త



ఈ సంవత్సరం నవంబర్ 30న నిర్వహించే గురజాడ సాహితి చైతన్యోత్సవం, డిసెంబర్ 3వ తేదీన నిర్వహించే ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్‌కు గురజాడ విశిష్ట పురస్కారం ప్రదానోత్సవ ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ జరిగింది సోమవారం గురజాడ కేంద్ర గ్రంథాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే నవంబర్ 30వ తేదీ ఉదయం మహాకవి గురజాడ స్వగృహంలో జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవం ప్రారంభమై ఆయన వాడిన వస్తువులను, దేశభక్తి గీతాలాపనతో వారి విగ్రహం వద్దకు చేరుకుని వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సాహితీ సదస్సులో ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ జర్రా అప్పారావు, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు గురజాడ సాహిత్యంపై ప్రసంగిస్తారన్నారు. వారితో పాటు వక్తృత్వం పోటీ ప్రథమ, ద్వితీయ బహుమతి గ్రహీల ప్రసంగం ఉంటుందన్నారు. ఈ ఉత్సంలో భాగంగా జాతీయ స్థాయిలో ఎంపిక చేసిన పది మంది కవుల స్వీయ కవితా పఠనం ఉంటుందన్నారు. డిసెంబర్ 3వ తేదీ సాయంకాలం ఆనంద గజపతి కళాక్షేత్రలో చంద్రబోస్‌కు గురజాడ విశిష్ట పురస్కారం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేవ్ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాద్ పురస్కార ప్రధాతగా శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి, ముఖ్య అతిథులు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, విశిష్ట అతిథులుగా మాజీ ఎం.పి డాక్టర్ ఝాన్సీలక్ష్మి, నవసాహితీ చెన్నె అధ్యక్షుడు సూర్యప్రకాష్, ఆత్మీయ అతిథులుగా రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, సన్‌స్కూల్ అధినేత అనిల్ కుమార్ పాల్గొంటారన్నారు.

## నేటి నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ఇచ్ఛాపురం, నవంబర్ 13 ప్రభాతవార్త

ఈ నెల 14 నుంచి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు బ్రాంచ్ లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా తెలిపారు. 14న ప్రారంభోత్సవం, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న ఉద్యమకర్తల సంస్మరణ, చిత్రలేఖనం పోటీలు, 17న వ్యాసరచన పోటీలు, 18న వక్తృత్వ పోటీలు, 19న రంగోలి పోటీ, 20న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ఉంటుందని ముగింపు ఉంటుందని చెప్పారు.

## చీపురుపల్లిలో పోటా పోటీగా కార్యక్రమాలు

గరివిడి, నవంబర్ 13 ప్రభాతవార్త

నియోజకవర్గంలో వైకాపా దేశం పార్టీలు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువయ్యే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యాయి. బాబుషూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంతో తెలుగుదుశం నాయకులు విస్తృతంగా ప్రజల్లోకి వెళుతుండగా వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమంతో వైకాపా నేతలు జనంలోకి పయనిస్తూ ఉన్నారు. ఇరుపార్టీల నాయకులు అన్ని గ్రామాల్లోను కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాభిమానం పొందే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి లేకపోయినా ఆ గ్రామ మండలస్థాయి నేతలు కూడా తమ తమ అనుచరులతో పార్టీ ఆదేశాలు మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండగా, వైకాపా నేతలు ఇంతవరకు జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరైతేనే కార్యక్రమం నిర్వహించే పరిస్థితి ఉండగా ఇటీవల చిన్న శ్రీను లేకుండానే స్థానిక మండల నేతలతో ఈ కార్యక్మమం నిర్వహిస్తూ ప్రజలకు చేరువవుతూ ఉన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణకు గుండె ఆపరేషన్ అవడంతో కుటుంబీకులు హైదరాబాద్ పయనించడం వల్ల బొత్స కుటుంబీకులు లేకపోయినా, చిన్న శ్రీను కొన్ని కార్యక్రమాలకు హాజరు కాకపోయినా స్థానిక వైకాపా నేతలు ప్రజలు చెంతకు వెళుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చెబుతూ ప్రభుత్వం పట్ల ప్రజాభిమానం కలిగే ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనుమరుగవుతున్న పాచిపెంట పొగాకు పంట

పాచిపెంట, నవంబర్ 13 ప్రభాతవార్త



పాచిపెంట పొగాకు పంటకు జిల్లాలో పేరున్నప్పటికీ ఈ పంట పూర్తిగా మండలంలోని ఏ ఒక్క రైతు పొగాకు పంట సాగు చేయకపోవడంతో కనుమరుగైంది. రెండు మూడు దశాబ్దాల క్రితం పొగాకు పంట మండలంలోని అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేసినప్పటికీ ఈ పంటకు గత 15 సంవతసరాల నుంచి ఈ పంటను వాతావరణం ప్రకృతి అనుకూలికపోవడం వల్ల ఈ పంటకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలైన పత్తి మొక్కజొన్న పంటలు రైతులు సాగు చేస్తున్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో పంట మార్పిడి చేసినట్లు పలువురు రైతులు తెలిపారు. మండలంలోని ప్రస్తుత వాతావరణం అనుకూలంగా పత్తి మొక్కజొన్న పంటలు అదిక విస్తీర్ణంలో రైతులు సాగు చేసినప్పటికీ ఈ పంటకు గత 15 సంవత్సరాల నుంచి ఈ పంటలను వాతావరణం ప్రకృతి అనుకూలించకపోవడం వల్ల ఈ పంటకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంట పంటలైన పతిత మొక్కజొన్న పంటలు రైతులు సాగుచేస్తున్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో పంట మార్పిడి చేసినట్లు పలు రైతులు తెలిపారు. మండలంలో ప్రస్తుత వాతావరణం అనుకూలంగా పత్తి మొక్కజొన్న పంటలు అధిక విస్తీర్ణంలో రైతు సాగు చేస్తున్నారు. రైతులు ఏడాది ఏడాదికి ఈ పంట సాగు చేయడం తగ్గిస్తూ ప్రస్తుతానికి కనీసం మండలంలో ఒక్క కేసలి గ్రామంలో ఒక రెండు మూడు ఎకరాల్లో పొగాకు పంట సాగు చేయడం ప్రభాతవార్త కంట పడింది.

## ఎస్.కోట జనసేనపార్టీ ఇన్‌చార్జిగా వబ్బిన



శృంగవరపుకోట, నవంబర్ 13 ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గ జనసేపార్టీ ఇన్‌చార్జిగా వబ్బిన సత్యనారాయణను నియమించారు. ఈ మేరకు జనసేనపార్టీ కేంద్ర కార్యాలయం నుంచి సోమవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించారు. జనసేనపార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు వబ్బిన సత్యనారాయణ పార్టీకి కృషి చేస్తునే ఉన్నారు. నియోజకవర్గంలో ఎన్నో పార్టీ కార్య్కమాలు నిర్వహించారు. పార్టీలో వబ్బిన పబ్లిసిటీ కమిటీ జాయింట్ కాన్వీనర్‌గా కూడా బాధ్యత చేపట్టారు. నియోజకవర్గంలో పార్టీలో వబ్బిన సత్యనారాయణ మంచి పేరు ప్రఖ్యాతలు కూడా ఉన్నాయి. కాపు సామాజిక వర్గానికి చెందిన వబ్బిన సత్యనారాయణకు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పదవి రావడం పట్ల నియోజకవర్గ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వబ్బిన సత్యనారాయణ కష్టానికి పార్టీ అధినే పవన్ కల్యాణ్ గుర్తించి ఇన్‌చార్జి పదవిని అప్పజెప్పారని పార్టీలో పలువురు జనసైనికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## విజయవాడ బహిరంగ సభ విజయంతం కోరుతూ ర్యాలీ

గరివిడి, నవంబర్ 13 ప్రభాతవార్త



ఈ నెల 15న సీపీఎం పార్టీ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం విజయవాడలో నిర్వహించే బహిరంగ సభ విజయవంతం కోరుతూ సోమవారం సాయంత్రం సీపీఎం పార్టీ బారీ ర్యాలీ నిర్వహించింది. డిఎస్ఎస్ ప్రాంతం నుంచి గరివిడి తహశీల్దార్ కార్యాలయం వరకు గరివిడి ప్రదాన రహదారి గుండా సాగిన ర్యాలీలో సీపీఎం నాయకులు పెద్దఎత్తున నినాదాఉల చేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎ.గౌరినాయుడు, సీపీఎం జిల్లా నాయకులు టీ.వి రమణ, జి.విశ్వనాథరాజు, సేనపతి రమణ, చలపతి పాపనాయుడు, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## గరికిపేట మాజీ సర్పంచ్ రాజబాబుకు

### ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు పరామర్శ

నెల్లిమర్ల, నవంబరు 13 ప్రభాతవార్త



మండలంలోని గరికిపేట గ్రామ మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకుడు గుంటమాని రాజబాబును ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు పరామర్శ చేశారు. రాజబాబు సతీమణి , గరికిపేట మాజీ సర్పంచ్ గుంటమాని సింహాచలం ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ బడ్డుకొండ శనివారం ఆ గ్రామానికి చేరుకుని రాజబాబును పరామర్శ చేశారు. మానసికంగా ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు.రాజబాబు కుటుంబానికి తాము అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజబాబుతో పాటు వైసిపి మండల కమిటి అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ,జెడ్పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, గ్రామ పార్టీ నాయకులు గుంటమాని ఉమామహేశ్వరరావు, మహంతి పైడినాయుడు, రాజబాబు కుమారుడు దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమాతో బాధిత కుటుంబాలకు భరోసా

నెల్లిమర్ల, నవంబరు 13 ప్రభాతవార్త

బాధిత కుటుంబాలకు వైఎస్ఆర్ భీమా పథకం భరోసా నిస్తుందని మండలంలోని చినబూరాడపేట వైసిపి నాయకులు, గ్రామ పెద్దలు బెల్లాన రామారావు, కోట్ల పైడినాయుడు అన్నారు. ఆ గ్రామంలో రెండు రోజుల అదే గ్రామానికి చెందిన తివనాపు పైడిరాజు అనే మహిళ మృతి చెందిన దృష్ట్యా ఆమె కుటుంబానికి వైఎస్ఆర్ భీమా నుంచి రావాల్సిన లక్ష రూపాయల సొమ్ములో తక్షణ సాయంగా పది వేల రూపాయిలను గ్రామ పెద్దలు రామారావు, పైడినాయుడు చేతుల మీదుగా మృతురాలి మేనమామ కోట్ల నారాయణరావుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోని మిగిలిన రాష్ట్రాల కంటే ముందంజలో ఉందని అన్నారు. వైసిపి ప్రభుత్వ పదకాలను సది వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, పంచాయితీ కార్యదర్శి భాస్కరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సూర్యనారాయణ, వలంటీర్ బూసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



emtpy file:Layout 1 1/1/02 6:06 AM Page 1



# నాగచైతన్య 'ధూత' వెబ్‌సిరీస్



టాలీవుడ్ యంగ్ హీరో, అక్కినేని నాగచైతన్య ప్రధానపాత్రలో , దర్శకుడు విక్రమ్ కె.కుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన హారర్ వెబ్‌సిరీస్ దూత. ఈ వెబ్‌సిరీస్ షూటింగ్ పూర్తయి చాలా కాలం అయ్యింది.. అయితే ఈసిరీస్ రిలీజ్ డేట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.. అయితే ఈ వెబ్‌సిరీస్ డిసెంబర్ 1 నుంచి ప్రముఖ ఓటిటి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం కానుంది.. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. నాగచైతన్య, విక్రమ్ కె.కుమార్ కాంబి నేషన్‌లో మనం, థాంక్యూ చిత్రాలు వచ్చిన సంగతి తెలిసిందే మూడోసారి వీరు కలిసి చేస్తున్న ప్రాజెక్టు ఇది.. పార్వతి, ప్రియా భవానీ శంకర్ కీలకపాత్రల్లో నటించారు. ఈ వెబ్‌సిరీస్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. .

# 'ఎలాంటి కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించాం'

స్పార్క్ లైఫ్ వంటి భారీ బడ్జెట్ చిత్రంతో విక్రాంత్ వంటి యంగ్ హీరో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. విక్రాంత్ ఈసినిమాతో హీరోగామాత్రమే కాకుండా కథకుడు, స్క్రీన్‌ప్లే రైటర్.. దర్శకుడిగానూ ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ మీద రాబోతున్న ఈచిత్రంలో మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్లుగా నటించారు. హేషమ్ అబ్దుల్ వహబ్, ఈచిత్రానికి సంగీతం అందించారు. ఐదు భాషల్లో ఈచిత్రం నవంబర్ 17న విడుదల కాబోతోంది..



ఈసందర్భంగా తాజాగా ఈచిత్రం నుంచి ఈవిల్ సైడ్ ఆఫ్ స్పార్క్ లైఫ్ పేరుతో స్నీక్ పీక్‌ను రిలీజ్ చేవారు.. ఈ మేరకు యూనిట్ మీడియాతో మాట్లాడింది.. విక్రాంత్ మాట్లాడుతూ, చంద్రమోహన గారి మరణం చాలా బాధాకరమని అన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. ఇంతవరకు మేం స్పార్క్ నుంచి ప్రేమను చూపించామని, యాక్షన్ చూపించామని, ఇన్వెస్టిగేషన్ చూపించామని, కానీ ఇంత వరకు చూపించకుండా ఓ సర్‌ప్రైజ్‌ను దాచి ఉంచామన్నారు.. లైఫ్ అనేది స్కావర్క్ క్యాప్షన్ అన్నారు. లవ్, క్రైమ్, యాక్షన్ చూపించామని తెలిపారు. ఇపుడు ఈవిల్‌నుచూపించామని అన్నారు. మెహరీన్, రుక్సర్ ఈసినిమాకు వంద శాతం న్యాయం చేశారని అన్నారు. అందరూ అద్భుతంగా నటించారని, ఏది తగ్గకుండా, ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా తెరకెక్కించామని తెలిపారు. కార్యక్రమంలో మొహరీన్, రుక్సర్ థిల్లాన్ తదితరులు నటించారు.

# గోపీచంద్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా

మాచోస్టార్ గోపీచంద్ హీరోగా ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా.. సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఈసినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రంలో గోపీచంద్ సరసన ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. దీపావళి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ హైబడ్జెట్ చిత్రం నుంచి గోపీచంద్ యాక్షన్



ప్యాక్డ్ అవతార్‌లో ఉన్న కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఖాకీ దుస్తుల్లోషేడ్స్‌తో కన్పించారు. పోలీసు జీపు బానెట్‌పై కూర్చున్న గోపీచంద్ గూండాలను తాళ్లతో లాగుతున్నాడు.. పోలీసు ఆఫీసర్ గెటప్‌లో డ్యాషింగ్‌గా గోపీచంద్ కన్పించారు.. ఎమోషన్స్, ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తోకూడిన మ్యాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా గ్రాండ్‌గా రూపొందుతున్న ఈచిత్రానికి అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. రవిబస్రూర్ సంగీతం అందిస్తున్నారు.

# చేగువేరా బయోపిక్ 'చే' ట్రైలర్

క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెలుగులోరూపొందుతున్నమూవీ చే.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బిఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. చే చిత్రం ట్రైలర్ విడుదలైన కొన్ని గంటల్లోనే సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.. చే ట్రైలర్‌నుచూస్తే రోమాలు నిక్కబొడుచుకునేలా ఉందంటూసోషల్ మీడియాలోరివ్యూలు వెలువడుతున్నాయి.. ఇప్పటికేవ ఇడుదలైన ఈ మూవీఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. క్యూబా



తర్వాత ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందుతునన చేగువేరా బయోపిక్ ఇది.. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీలో లావణ్య సమీరా, పూల సిద్ధేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమామహేశ్వర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. రవిశంకర్ సంగీతం అందిస్తున్నారు.. పోస్ట్‌ప్రొడక్షన్ పూర్తిచేసుకున్న ఈసినిమా త్వరలో సెన్సార్‌కు వెళ్లనుంది.. ఇటీవలే చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా ఈమూవీ ఫస్ట్‌లుక్‌ను లాంచ్ చేసి యూనిట్‌ను అభినం దించారు. దర్శకుడు మాట్లాడుతూ, చేగువేరా బయోపిక్ తీయాలనేది తన ఇరవైఏళ్ల కల అని అన్నారు.. విప్లవవీరుడు చేగువేరా లైఫ్‌లో జరిగిన అరుదైన విషయాలు తమ సినిమాలో చూపించినట్టు తెలిపారు. ఆనాటి పరిస్థితులను కళ్లకు కట్టినట్టు తెరకెక్కించామని తెలిపారు. క్వాలిటీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదని అన్నారు. ట్రైలర్‌కు మంచి స్పందన రావటం ఆనందంగా ఉందన్నారు. డిసెంబర్ మొదటివారంలో థియేటర్ల లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు బిఆర్ సభావత్ నాయక్ తెలిపారు.




ఈవెంట్ పిక్: దీపావళి వేడుకల్లో సెలబ్రిటీస్







# విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్'



స్టార్ హీరో విజయ్ దేవరకొండ కొత్త సినిమా ఫ్యామిలీ స్టార్ నుంచి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు మేకర్స్... ఈసినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. హోల్‌సమ్ ఎంటర్‌టైనింగ్ డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొంది స్తున్నారు.ఎస్వీసీ సంస్థలో వస్తున్న 54వ సినిమా ఇది... ఈచిత్రా నికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహ రిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమా నుంచి దీపావళి శుభాకాంక్షలతో కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈపోస్టర్‌లో విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ క్రాకర్స్ కాల్చు తూ దీపావళినిసెలబ్రేట్ చేసుకుంటున్నారు.. త్వరలో ఈసినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేయబోతున్నారు.. ఫ్యామిలీ యాక్షన్‌ఎంటర్‌టైనింగ్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం సంక్రాంతి కానుకగా రిలీజ్‌కు రెడీ అవుతోంది.

# 'కోటబొమ్మాళి పిఎస్' నుంచి పాట

కోట బొమ్మాళి పిఎస్ నవంబర్24న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. ఈచిత్రం నుంచి మరో సెన్సేషనల్ సాంగ్ కోటబొమ్మాళి టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని కోటబొమ్మాళి గ్రామంలోని కోటమతల్లి సన్నిధానంలో ఈ టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ వేడుకలో హీరో రాహుల్ విజయ్,హీరోయిన్ శివాని రాజశేఖర్, దర్శకుడు తేజ మార్ని, సహనిర్మాత భానుప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్రను ఊపేసేలా శ్రీకాకుళం చిందేసేలా అంటూ ఓ వైపు కోటమ్మతల్లి కొలువై ఉన్న కోటబొమ్మాళి గొప్పతనం చెబుతూనే మరోవైపు నేటి రాజకీయాలకు, ఎన్నికలపై వ్యంగ్యాస్త్రంలా ఈ పాట ఉంది. నేటి ఎన్నికల హడావుడిలో ఈ సాంగ్



విడుదల కావటం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తుంది. రాజకీయ నాయకులకు, పోలీసులకు మధ్య జరిగే పొలిటికల్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న ఈచిత్రంలో ఈ పాట మరోసంచలన పాట కాబోతోంది.. గీతా ఆర్ట్స్ 2, జిఎ2 పిక్చర్స్ బ్యానర్ మలయాళ సూపరహిట్ నాయాట్టుకి రీమేక్‌గా కోటబొమ్మాళి పిఎస్‌ను నిర్మించింది. నిర్మాతలుగా బన్నీవాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు. తేజమార్ని దర్శకుడు.. శ్రీకాంత్ మేక ప్రధానపాత్రలో నటిస్తున్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్ ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. నవంబర్ 24న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# టీజర్‌ను చూడగానే సినిమా చూడాలని అన్పించింది: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్

యువదర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన సినిమా మంగళవారం.. ఆర్‌ఎక్స్ 100, మహాసముద్రం చిత్రా తర్వాత ఆయన తీసిన చిత్రమిది.. పాయల్‌రాజ్‌పుత్ రంగం, ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ఈచిత్రానికి అజయ్ భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్,నిర్మాణ భాగస్వామి.. .ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్‌పై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్‌వర్మ కలిసి చిత్రాన్ని నిర్మించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీతేజ్ శ్రవణ్‌రెడ్డి సినిమాలో ప్రధాన తారాగణం.. నవంబర్ 17న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో




విడుదల అవుతోంది.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, తాజాగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.. అల్లు అర్జున్ మాట్లాడుతూ, ఈ మంగళవారం ఈనెల 17న విడుదల అవుతుందన్నారు. ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు.. కొన్ని రోజుల క్రితం టీజర్‌నుచూశానని, షాక్ అయ్యానని అన్నారు.. టీజర్ చూసిన వెంటనే సినిమా చూడాలనే కోరిక కల్గిందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, చిత్ర నిర్మాత స్వాతి, చిత్ర దర్శకుడు అజయ్ భూపతి, నిర్మాత సురేష్ వర్మ, హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్,అజ్మల్ అమీర్, గీత రచయిత భాస్కరభ్ల, సిరాశ్రీ,గణేష్, శ్రీతేజ్, చైతన్యకృష్ణ, రవీందర్ విజయ్,శ్రవణ్‌రెడ్డి, లక్ష్మణ్, మురళీధర్ గౌడ్,గిరిధర్, కార్తీక్, తాజుద్దీన్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా 'హను-మాన్' పాట

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా చిత్రం 'హను-మాన్'.. టాలెంటెడ్ హీరో తేజ సజ్జా హీరోగా నటిస్తున్న ఈచిత్రం సంక్రాంతికి థియేటర్లలో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించటానికి సిద్ధంగా ఉంది.. సినిమా థియేట్రికల్ విడుదలకు సరిగ్గా రెండు నెలల సమయం ఉండగా, మేకర్స్ కొత్త పాటకు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. సూపర్‌హీరో హను-మాన్ పాట బాలలదినోత్సవం సందర్భంగా ఈనెల 14న సాయంత్రం విడుదలకానుంది.. విజువల్ ప్రజెంటేషన్ పరంగా ఇది ఎక్సయిటింగ్ ఫ్యాన్సీ నెంబర్‌గా ఉంటుంది.. సాంగ్‌పోస్టర్‌లో తేజ సజ్జ షేడ్స్‌లో స్టైలిష్‌అవతార్‌లో కన్పించారు.. అతని నోటిలో క్రాకర్ ఉంది.. భుజంపై ఒక కోతి కూర్చుని ఉంది.. పోస్టర్‌లో మాస్కులు ధరిస్తూ కొందరు కన్పించారు.. పోస్టర్‌లో పండుగ కళ ఉట్టిపడింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రానికి



గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం అందించారు.. శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి , లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్‌జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. వినయ్‌రాయ్ విలన్‌గా, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న తొలి చిత్రమిది.. అంజనాద్రి ఊహాత్మక ప్రదేశంలో సెటప్ చేయబడింది.. సినిమా కాన్సెప్ట్ యూనివర్సల్‌గా ఉండటం తో ప్రపంచ వ్యాప్తంగా మంచి విజయం సాధించే అవకాశం ఉంది.. హనుమాన్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 12న హిందీ, మరాఠీ, తమిళ,కన్నడ, మలయాల, ఇంగ్లీషు, స్పానిష్, కొరియన్, చైనీస్, జపనీస్‌తో సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్‌గా విడుదల కానుంది.

**యువదర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన చిత్రం మంగళవారం.. పాయల్‌రాజ్‌పుత్,రంగంఫేం అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్‌పై స్వాతిరెడ్డి గునపాటి, ఎం.సురేష్ వర్మతో కలిసి అజయ్‌భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మించింది. ఈనెల 17న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలకానుంది.. ఈసందర్భంగా అజయ్ భూపతి మీడియాతోమాట్లాడారు.**

## టైటిల్ అనౌన్స్‌చేయగానే ఆయన్నుంచి ఫోన్ వచ్చింది:



**మంగళవారం ఐడియా ఎపుడు వచ్చింది? కథక స్ఫూర్తి ఏంటి?**

ఐడియా ఎపుడు వచ్చిందనేది పర్టిక్యులర్‌గా చెప్పలేను.. మైండ్‌లో చాలా ఐడియాలు రన్‌అవుతూ ఉంటాయి.. అయితే మహాసముద్రం.. చిత్రీకరణలో ఉండగా, మంగళవారం చేయాలని ఫిక్స్ అయ్యాను. మరోకథపై మనసు వెళ్లలేదు.. ఇంతకుముందు రెండు సినిమాల కంటే కథ రాసేటపుడు , తీసేటపుడు ఎక్కువ టెన్షన్ ఫీలయ్యా. కాంటెంపరరీ కథతోక్యారెక్టర్ బేస్డ్ సినిమాగా కమర్షియల్ విలువలతో తీశా.. నెక్ట్స్ లెవల్‌లో ఎండ్ అవుతుంది.. ఇలాటి సినిమాకు దర్శకత్వం వహించటం అంత సులభం కాదు. ప్రొడక్షన్ అండ్ టెక్నికల్ వాల్యూస్, ఆర్టిస్టుల పెర్ఫామెన్స్ వంటివి చాలా ఉంటాయి.. విజువలైజేషన్ నాకు తప్ప సినిమాటోగ్రాఫర్‌కు కూడా తెలియదు.. మ్యూజిక్ డైరెక్టర్‌కు కూడా అంతే..సినిమాకు అన్నీ కుదిరాయి.

**పాయల్ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

ఆమె క్యారెరక్టర్ చూసి ప్రేక్షకులందరూ షాక్ అవుతారు.. దాంతోపాటు భావోద్వేగాలు కూడ ఉంటాయి.. జీవితంలో మళ్లీ చేయలేనటువంటి పెర్ఫామెన్స్ ఈ సినిమాలోచేసింది.. నటీనటులతో పాటు సాంకేతిక నిపుణులు , మిగతావాళ్లు అందరినీ ఒక్క తాటిపైకి తీసుకురావటానికి నాకు కొంచెం కష్టమైంది.. కమర్షియల్ సినిమాలు ఒక మీటర్ మీద వెళతాయి కాబట్టి చేయటం కష్టం కాదు, కానీ ఇటువటి సినిమాలు తీయటం కష్టం.

**మాస్క్ వెనుక కథ ఏంటి? పాయల్, నందిత కాంబోలో ఒక్క సీన్ కూడ లేదంట.. ట్విస్ట్ అనేదా?**

సినిమాలో ఒక్క ట్విస్ట్ కాదు చాలా ఉన్నాయి. మాస్క్ వెనుక ఎవరు ఉన్నారో చూస్తే షాక్ అవుతారు. లాస్ట్ 45 నిముషాలు నెక్ట్స్ లెవల్ ట్విస్టులు ఉంటాయి.. మ్యూజిక్ కూడ అద్భుతం.. థియేటర్లలో భారీ సినిమాచూస్తున్నట్టు ఉంటుంది.

**ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అల్లు అర్జున్ నుంచి ప్రతిఒక్కరు ప్రశంసిందారు. ఈసినిమా రేంజ్ ముందు ఊహించారా?**

సినిమా రేంజ్ నేను ముందు ఊహించకపోతే 20 కోట్లు ఖర్చుపెట్టను.. మేం పాన్‌ఇండియా రిలీజ్ చేస్తున్నాం.. అన్ని ఏరియాల నుంచి బిజినెస్ పూర్తయింది.. మేంచాలా హ్యాపీ. అజయ్‌భూపతి ఇంత ఖర్చు చేస్తున్నాండేంటన బయటవాళ్లు అనుకుని ఉండొచ్చు.. కానీ, నేను అనుకోలేదు.. ఒక షెడ్యూల్ అయ్యేసరికి ఈసినిమా కెపాసిటీ నాకు తెలిసింది.. ఏ దర్శకుడికి అయినా ముందు తెలుస్తుంది.. అల్లు అర్జున్‌గారికి ఏడాదిన్నర క్రితమే కథ చెప్పాను.. కాబట్టి ట్రైలర్ చూసిన తర్వాత సినిమా ఎలా ఉంటుందో ఆయన ఊహించారు.

**మంగళవారం అంటే సమాజంలో ఓ అభిప్రాయం ఉంది.. ఆ టైటిల్ పెట్టటం వెనుక?**

మంగళవారం శుభప్రదమైన రోజు. జయవారం అంటారు.ముందు మనకు ఆ రోజు సెలవు ఉండేది. బ్రిటీషర్లు వచ్చి ఆదివారం సెలవు చేశారు.. ఈ టైటిల్‌పోస్టర్ విడుదల చేయగానే పెద్ద వంశీగారు ఫోన్ చేశారు. మంచి టైటిల్ అజయ్..నేను చాలాసార్లు ఆ టైటిల్ పెడదాం అంటే నిర్మాతలు ఒప్పుకోలేదు.. అన్నారు.. ఆయన నుంచి ఫోన్ రావటం చాలా సంతోషంగా ఉంది.

**తదుపరి చిత్రాలు గురించి?**

జానర్ మార్చేశా... ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేయబోతున్నా.. హీరో ఇంకా ఎవరు ఫిక్స్ కాలేదు.

## జగన్‌కు రుణపడి ఉంటాం

### సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కళింగ వైశ్యులు

వీరఘట్టం, నవంబర్ 13 ప్రభాతవార్త



కళింగ వైశ్యులను బిసి డిలుగా గుర్తిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం స్థానిక వైశ్యసంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఇంత వరకు కళింగ వైశ్యులను బిసి డిలుగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు మాత్రమే పరిమితమైన ఈ రిజర్వేషన్లు కళింగ వైశ్యుల అభ్యర్ధన మేరకు రాష్ట్రమంతటా ఒకే విధంగా బిసి'డి'లుగా గుర్తిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయడం పట్ల వారంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆనాడు దివంగత నేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కళింగ వైశ్యులను బిసి'డి'లుగా గుర్తించి ఆదుకున్నారన్నారు. అయితే నేడు ఆయన తనయుడు నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఉన్న అంతమంది కళింగ వైశ్యులను బిసి'డి'లుగా గుర్తించడం ఎంతో సంతోషదాయకమని వారంతా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళింగ వైశ్య సంఘం నేతలు డిక్టర్ బి.సంపత్‌కుమార్, భోగి మాణిక్య చంద్రశేఖర్ (మణి), కెంగువ ఆంజనేయులు, భోగి లక్ష్మణమూర్తి, భోగి ప్రదీప్, పాత్రుడు, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## బలద ఎంపీటీసీ 'సారిపల్లి' సమక్షంలో ద్రవజీవామృతం తయారీ

కొత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలం బలద గ్రామంలో స్థానిక ఎంపీటీసీ మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు సమక్షంలో సోమవారం ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో 400 లీటర్ల ద్రవ జీవామృతం తయారు చేసినట్లు ఎం.టి.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ శిక్షకులు మాట్లాడుతూ మామిడి, కొబ్బరి, నిమ్మ, సపోటా మొక్కల కోసం ద్రవజీవామృతం తయారు చేశామన్నారు. ప్రతి పండ్ల మొక్క చుట్టూ మట్టి బొదులుగా చేసి మినుము, పెసలు, ఉలవలు, నువ్వులు వేసుకోవాలని ఆయన రైతులకు వివరించారు. బొదులు వద్ద దుంప జాతులైన ముల్లంగి, క్యారెట్, బీట్‌రూట్ వేసుకోవాలని సూచించారు. అలాగే ప్రధాన పంటలో తట్టెలు వేసుకోవాలని ఎంటి సూర్యనారాయణ రైతులకు సూచించారు. కార్యక్రమంలో బలద ఎంపీటీసీ మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎం.టిఎస్ సూర్యనారాయణ, ఎఫ్ఎ గోవిందరావు, యూనిట్ ఇన్‌చార్జ్ జనార్ధనరావు, ఐసిఆర్‌పి సంజీవరావులతో సహా ప్రకృతి వ్యవసాయ రైతులు హాజరయ్యారు.

## విద్యార్థులు డిసిసిబి బ్యాంకులో అకౌంట్‌లు ప్రారంభించుకోవచ్చు

### బ్యాంకు మేనేజర్ సిరిపురం పార్వతి

వీరఘట్టం, నవంబర్ 13 ప్రభాతవార్త



వీరఘట్టంలో ఉన్న డిసిసిబి బ్యాంకులో విద్యార్థులు తమ అకౌంట్‌లను ప్రారంభించుకోవచ్చని బ్యాంకు మేనేజర్ సిరిపురపు పార్వతి సోమవారం విలేకర్లకు తెలిపారు. జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలకు అర్హత కలిగిన విద్యార్థులందరూ తమ బ్యాంకులో అకౌంట్లను ప్రారంభించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని పార్వతి తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయె తెలిపారు.

## విజయరాంపురంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం



ఆమదాలవలస, నవంబర్ 13 ప్రభాతవార్త

సరుబుజ్జిలి మండలం విజయరాంపురం గ్రామంలో ఆర్‌బిఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో కళాజాత కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాల కోసం టోల్‌ఫ్రీ నెంబరు 1930, రిజర్వ్ బ్యాంక్ ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్‌ఫ్రీ నెంబర్ 14448 నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెండి అప్పలనాయుడు, సిసి రాజ్యలక్ష్మి, బిసి రేవతి, సిఎఫ్ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాజాతి బృందం కె.శంకరరావు, కె.సత్యన్నారాయణ, ఎం.లక్ష్మి సిబ్బంది నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని సిఎఫ్ఎల్ సిబ్బంది సిహెచ్.వెంకటేష్ (చిన్నా), రామారావు నిర్వహించారు.

## కుప్పిలి కవితలకు స్వర్ణకంకణం బహుమతి

ఆమదాలవలస, నవంబర్ 13 ప్రభాతవార్త



ఒక గంట వ్యవధిలో 5 కవితలు రాసినందుకు ఆముదాలవలసకు చెందిన కవి కుప్పిలి వెంకటరాజారావుకు స్వర్ణ కంకణం బహుమతి లభించింది. గత అక్టోబర్ 15న కరీంనగర్ ఆర్యాణి సకల కళావేదిక, గౌతమేశ్వర సాహితీ కళాసేవా సంస్థలు అంతర్జాల వేదికగా నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కవితల పోటీల్లో ఆరాజారావు ఒక గంట వ్యవధిలో 5 కవితలు రచించి సాహితీ సామ్రాట్ రికార్డు పురస్కారాన్ని పోస్టల్ ద్వారా అందుకుని స్వర్ణ కంకణ విజేతగా నిలిచారు. ఈ పోటీలను సంస్థ అధ్యక్షులు దూడపాక శ్రీధర్ నిర్వహించారు.

## వడ్డివాడలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



సంతబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం వడ్డివాడ పంచాయతీలో టీడీపీ సోషల్ మీడియా ప్రతినిధి అప్పిని వెంకటేష్ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించబోయే పథకాలకి ప్రమాణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

సంతబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త



నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి, నౌపడ శాఖ గ్రంథాలయాలలో మంగళవారం నుంచి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారులు రామకృష్ణ, రూపావతి ఒక ప్రకటనలో తెలిపారు. నౌపడలో సర్పంచ్ పిలక బృందావేవి గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు ఆటలు, పాటలు, పుస్తక పఠనం, చిత్రలేఖనం, రంగవల్లులు పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వారం రోజులు పాటు జరగనున్న కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## లక్ష్మీపురంలో బోర్లు మరమ్మతులు

రేగిడి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలం లక్ష్మీపురం గ్రామంలో బోర్లు మరమ్మతులకు గురి కావడంతో గ్రామంలో సమస్యలపై నిత్య పరిశీలనలో ఉన్న గ్రామ సర్పంచ్ కెంబూరు వెంటకేశ్వరరావు చూసి తక్షణమే స్పందించి ప్రజలకు నీటి సమస్యకు ఇబ్బందులు లేకుండా బోర్లు మరమ్మతులు చేయించారు. నీటి సమస్య లేకుండా తమ సమస్యలను గుర్తించి తక్షణమే స్పందించి బోర్లు మరమ్మతులు చేయించిన గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావుకు మహిళలు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రెండు బోర్లు మరమ్మతులకు గురి అయిన విషయం తెలుసుకుని ప్రజలకు నీటికి ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేయించడం జరిగిందని అలాగే ఇటీవల కాలంలో చాలా వరకు గ్రామంలో బోర్లు మరమ్మతులకు గురి అయ్యాయని అవి కూడా పూర్తిస్థాయిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేయించడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ విషయంలోనూ ఇబ్బందుల్లేకుండా చూడటమే తమ లక్ష్యమని తెలిపారు.

## రేపు అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

పాతపట్నం, నవంబర్ 13 ప్రభాతవార

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీనీలమణి దుర్గమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం జరుగుతుందని అమ్మవారి గుడి కార్యనిర్వహణ అధికారి వాసుదేవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో, జిల్లాకు చెందిన దేవాదాయశాఖ అధికారి సమక్షంలో హుండీ లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

## పాలపోలమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి కృషి



### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, నవంబర్ 13 ప్రభాతవార్త

ఆముదాలవలస పరిసర ప్రాంతాల ఇలవేల్పు, దైవంగా కొలిచే పాలపోలమ్మ అమ్మవారి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఈ యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి దేవాలయ అభివృద్ధిపై జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి అన్ని దిశల్లో భక్తులు రాకపోకలు సాగేలా చూడాలని కోరారు. ఇందుకు ప్రధాన రహదారి నుంచి దేవాలయం వరకు రోడ్డు ఇరువైపులా దేవతామూర్తుల విగ్రహాలు భద్రత గోడ. ఆ గోడకు దేవతమూర్తుల చిత్రాలు ఉండే విధంగా మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది చర్యలు చేపట్టాలని కోరారు. దేవాలయం వద్దకు చేరుకున్న నసభాపతికి ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన కమిటీ ఏర్పడిన నాటి నుంచి దేవాలయం అభివృద్ధి చెందిన విధానాన్ని వివరించిన సభాపతి అమ్మవారి ఆలయాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన విధి విధానాలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ సుగుణాకర్, ఏఈ అప్పలనాయుడు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కురిగాం జెడ్పీహెచ్‌లో జిల్లా అంతర పాఠశాలల క్రీడా పోటీలు

కొత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాల మేరకు జిల్లా అంతర పాఠశాలల క్రీడాపోటీలు (గ్రిగ్స్) రెండు రోజులు పాటు నిర్వహించనున్నట్లు కొత్తూరు స్పోర్ట్స్ ఆర్గనైజర్ జన్ని చిన్నయ్య తెలిపారు. ఈ నెల 14, 15 తేదీల్లో కురిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి పోటీలు జరగనున్నట్లు ఆయన అన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర పోటీలు సీనియర్, జూనియర్ విభాగాల్లో జరుగుతాయని చిన్నయ్య తెలిపారు. బాలురకు బాలికలకు వేర్వేరుగా ఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కురిగాం ఉన్నత పాఠశాల హెచ్ఎం జి.ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీల నిర్వహణ ఏర్పాట్లు నిమిత్తం ఎంఎస్ఓ జన్ని చిన్నయ్యతో పాటు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రాజారావు, భాస్కరరావు, రామకృష్ణ, కృష్ణవేణి, శ్రీనివాసరావు తదితరులు సమావేశమయ్యారు.

## మాజీ ఎమ్మెల్యే కలమట సమక్షంలో వైకాపా నుంచి తెదేపాలోకి చేరికలు

కొత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త



కొత్తూరు మండలం సోమరాజపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల శోభనాపురం గ్రామానికి చెందిన అల్తీ సూర్యనారాయణ, మజ్జి శంకరరావు, బిడ్డక చిరంజీవి, ఉయ్యాక సన్యాసి, కొలక అప్పారావులతో పాటు సుమారు 60 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి సమక్షంలో స్థానిక తెదేపా నేతలు అగతముడి మాధవరావు, సర్వేశ్వరరావుల ఆధ్వర్యంలో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో సోమవారం భారీగా చేరికలు జరిగినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయా కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కలమట కండువాలు వేసి పార్టీలోఇ సాదరంగా ఆహ్వానించారు. ఒక్క ఛాన్స్ అనే మాటకు ఆకర్షితులమై ఆ రోజుల్లో జగన్మోహన్‌రెడ్డి గెలుపునకు సహాయపడ్డామని, కానీ జగన్మోహన్‌రెడ్డికి పరిపాలనపైన సరైన అవగాహన లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వెనక్కి నెట్టేశారని రానున్న రోజుల్లో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సక్రమంగా జరగాలంటే చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా కుటుంబాలు విశ్వసిస్తూ పార్టీలోకి చేరాయని మాజీ ఎమ్మెల్యే కలమట స్థానిక విలేకర్లకు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంట మండల తెదేపా కేడర్‌తో పాటు 60 కుటుంబాలు ఉన్నాయి.

## ఆదివాసి గిరిజన రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

పాతపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలో శోభ పంచాయతీ పరిధిలో గల కరడాసింగిగూడ గ్రామంలో కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన రైతులు 70 మందికి ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు వరి లైన్ షోలియింగ్, రాగి లైన్ సోయింగ్, కాలిబాటలు, పక్షి స్థావరాలు, గట్లపై కంది, కూరగాయలు వేయాలని అలాగే దీని ద్వారా శత్రు పురుగులు నశించి మిత్ర పురుగులు పంట సంరక్షణ కలిగి పంట దిగుబడి పెరిగి రైతుకు ఆదాయం వస్తుందని రిసోర్సు పర్సన్ పి.శ్రీను తెలిపారు. రైతులు రసాయన ఎరువులు బదులుగా ఘన జీవామృతం, ధ్రవ జీవామృతం ఉపయోగించాలని, పురుగు మందులు బదులు నీమాస్త్రం, పంచపత్ర కషాయం ఉపయోగించాలని అన్నారు. ఇలా చేస్తే ఆరోగ్యకరమైన పంటలు పండి ఆరోగ్యకరమైన ఆహారం పొందడం శ్రేయస్కరమని అన్నారు. ప్రస్తుత కాలంలో జీడి మామిడి, కూరగాయలపై ప్రకృత వ్యవసాయం పద్ధతిలో మనం జీడిపూతకు వచ్చే సమయంలో పుల్లటి మజ్జిగ ఉపయోగిస్తే పూత రాలకుండా పువ్వు నిలబడి పిందెలు బలబడతాయని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ రైతులు, మహిళా రైతులు, యువ రైతులు పాల్గొన్నారు. వెలుగు అసోసియేషన్ సిబ్బంది జి.జగన్నాధం, మొబలైజర్స్ ఎస్.కామేష్‌లు నిర్వహించారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న లోతుగెడ్డ

పాతపట్నం, నవంబర్ 13 ప్రభాతవార్త



హిరమండలంలో తాళ్లపాడు, మామిడిజోల, గోడైపోడు గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలో వివరించారు. పేదవారి బతుకులు మార్చాలంటే జగనే కావాలి. రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలంటే జగనే కావలి. రైతులందరూ సుభిక్షంగా ఉండాలంటే జగనే కావాలి. అవ్వ తాతలు ఆనందంగా ఉండాలంటే జగనే కావాలి, అక్క చెల్లమ్మలు సంతోషంగా ఉండా లంటే జగనే కావాలి. దళారీతనం పోవాలంటే జగనే కావాలి. ఇవన్నీ జరగాలంటే జగనే కావాలంటూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ సర్పంచ్ కరణం మాధవరావు, శిమ్మ బాబూజీరావు, స్కూల్ కమిటీ చైర్మన్ వడమ శ్రీను, తర్ర మోహన్, చోడవరపు మోహన్, రేగాన తిరుపతిరావు, త్రినాధరావు, పల్ల రామకృష్ణ, పడాల నాగభూషణరావు, తదితరులు ఉన్నారు.

## మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి ప్రజలకు వివరించండి

కోటబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గూర్చి ప్రజలకు వివరించాలని టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో నందిగాం, టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, మండలాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈయనను కలిసిన వారిలో కోటబొమ్మాళి మండలానికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, సాసుమంతు ఆనందరావు, కర్రి అప్పారావు, రోణంకి లీలామోహన్, పల్లి రాంబాబు, హనుమంతు అప్పలరాజు, లొట్టి రాహుల్, అలాగే టీడీపీ సీనియర్ నాయకులు చౌదరి కొత్తూరు గ్రామానికి చెందిన నాళ్ల ఆదినారాయణ (చిన్ని), టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, గంగు సుదర్శనరావు, చింతల సింహాచలం, వాన భాస్కరరావు, శశిభూషణరావు తదితరులు కాగా అలాగే మహిళా నాయకులు టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, సంతబొమ్మాళి మాజీ జెడ్పీటీసీ బాడాన రమణమ్మ, బెండి అన్నపూర్ణ, తదితరులు కలుసుకున్న వారిలో ఉన్నారు.

### ఓపిఎస్ పునరుద్దరణ హామీని టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చాలి

సిపిఎస్ ఉద్యోగుల సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్దరణ హామీని తెలుగుదేశం పార్టీ 2024లో ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చాలని ఎపిసిపిఎస్ఇఎ జిల్లా సంఘం నాయకులు సోమవారం అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేశారు. వీరిలో నాయకులు గొండు నారాయణరావు, దండాసి చంద్రమోహనరావు తదితరులు ఉన్నారు.



శ్రీకాకుళం వార్త

25 Glorious years

## రైతులు తీవ్రంగా నష్టపోయారు

కోటబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త



గత 57 రోజులుగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు వలన పంట భూములకు సాగునీరు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని టెక్కలి శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బాలాజీ లాఠ్కర్‌కు సోమవారం లేఖ ద్వారా తెలియజేశారు. జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న వరి టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల్లో చాలా వరకు పంట నష్టం జరిగిందని ఆ లేఖలో ఆయన పేర్కొన్నారు. అలాగే సుడిదోమ సోకిదోపోటుకు గురై పంట నష్టపోవడం జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక విచారణ జరిపి నష్టపోయిన రైతులకు 27కోట్ల రూపాయలు నష్టపరిహారం అందివ్వడం జరిగిందన్నారు. దోమపోటు ద్వారా నష్టపోయిన రైతులకు కూడా ప్రత్యేక శ్రద్ద కనబర్చి పంటలకు దోమపోటు ద్వారా పంట నష్టం జరిగినట్లు ప్రత్యేక నివేదిక ప్రభుత్వానికి అందించి వారికి కూడా నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆ లేఖ ద్వారా కలెక్టర్‌కు తెలియజేశారు.

## ఆవు శస్త్రచికిత్స... దూడ మృతి

కోటబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త



పలాస మండలం టెక్కలిపట్నం గ్రామానికి చెందిన 9మాసాల నిండు చూడి ఆవు గత రెండు రోజులుగా ప్రసవ వేదనతో ఇబ్బంది పడింది. సోమవారం మండలంలోని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్‌తో సంప్రదించి వైఎస్సార్ పశు సంచార వాహనం (1962) ద్వారా స్థానిక పశు ఆసుపత్రికి తీసుకు రాగా ఆవును పరిశీలించి ఆదివారం పలాస మండలం పశువైద్య సిబ్బంది ప్రయత్నం విఫలమైందన్నారు. దూడ బాగా ఉబ్బి ఉందని గమనించి రైతు అంగీకారం మేరకు శస్త్రచికిత్స చేశారు. చనిపోయిన దూడ తల బంతి ఆకారంలో ఉండి నోరు, కాళ్లు, ముక్కు లేకుండా కేవలం రెండు చెవులు మాత్రమే ఉన్నాయి. పిండం తయారీ క్రమంలో జన్యుపరమైన ఇలాంటి దూడలు పుడతాయని పశువైద్యుడు డాక్టర్ లఖినేని తెలిపారు.

## దీపావళి పండగ జరుపుకున్న అచ్చెన్నాయుడు దంపతులు



కోటబొమ్మాళి, నవంబర్ 13 ప్రభాతవార్త

టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు తన స్వగ్రామం నిమ్మాడలో ఆదివారం దీపావళి పండగ జరుపుకున్నారు. అలాగే శ్రీకాకుళంలో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు కుటుంబ సభ్యులు ఈ పండగను జరుపుకున్నారు.

## బాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ

కంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి బాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. కంచిలి మండలం ఎస్ఆర్‌సిపురం పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి వెళ్తూ రాష్ట్రపార్టీ ఆదేశాల మేరకు ప్రమాణపత్రాలు అందజేశారు. అనంతరం పలువురితో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని, జగన్మోహన్‌రెడ్డితో అభివృద్ధి అసాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య, మాదిన రామారావు అధిక సంఖ్యలో మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పండగ

కంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త

కంచిలి మండలం ప్రజలు ఆదివారం దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటా దీపావళి సందర్భంగా లక్ష్మీదేవిపూజ జరుపుకున్నారు. సాయంత్రం ప్రతి ఇంటా బాణాసంచాలు కాలుస్తూ ఆనందంగా గడుపుకున్నారు.

## అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులు

కంచిలి, నవంబర్ 13 ప్రభాతవార్త

అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐసిడిఎస్ సిబ్బంది పేర్కొన్నారు. సోమవారం ఒక ప్రకటనలో కంచిలి మండలంలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పెద్దకొజ్జిరియా అంగన్వాడీ కార్యకర్త బిసి ఎ, జెన్నాఘాయి సహాయకులు ఎస్‌సి, కాకర్లపుట్టుగ అంగన్వాడీ కార్యకర్త ఓసి, పెద్ద ఆమదాలపుట్టుగ అంగన్వాడీ సహాయకులు ఎస్‌సి, జె.బైరిపురం అంగన్వాడీ సహాయకులు ఎస్‌సి పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు 10-11-2023 నుంచి 17-11-2023 సాయంత్రం 5 గంటల్లోపు పిఓ కార్యాలయానికి ధరఖాస్తులు అందజేయాల్సిందిగా కోరారు.

## స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు

రాజాం, నవంబర్ 13 ప్రభాతవార్త



స్థానిక గ్రంథాలయంలో 14 నుంచి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని గ్రంథాలయ అధికారి వై.అమర్నాధ్ తెలిపారు. ముందుగా గ్రంథాలయ పోస్టర్‌ను రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కొత్తసాయి ప్రశాంత్‌కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, వ్యక్తిత్వ వికాస నిపుణులు బురాడ శివకృష్ణ, మల్లికార్జున కాలనీ బిడిసి రాము, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## తిరుపతి దేవస్థానంలో అలరించిన నృత్యాలు

ఇచ్ఛాపురం, నవంబర్ 13 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానం తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన నృత్యాలు అలరించాయి. స్థానిక వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు ఈ నెల 11, 12 తేదీల్లో శిల్పారామం మరియు పద్మావతి అమ్మవారి సేవలో నృత్య ప్రదర్శన అందించారు. డాన్స్‌మాస్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, అకాడమీ అధ్యక్షులు వెంకటేశ్వర పట్నాయక్, శృతి పట్నాయక్ తదితరుల సమక్షంలో 25 మంది నృత్య ప్రదర్శన ఇచ్చారు. వీరిని దేవస్థానం ప్రతినిధులు అభినందించారు.

## పది నియోజక వర్గాలకు జనసేన సమన్వయకర్తల నియామకం

శ్రీకాకుళం, నవంబర్ 13, ప్రభాతవార్త

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పది నియోజకవర్గాలకు సమన్వయకర్తలను నియమిస్తూ జనసేన కేంద్ర కార ఆయలయంసోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాజాం నియోజకవర్గానికి ఎన్ని రాజు, ఎచ్చెర్ల యోజకవర్గానికి విశ్వక్సేన్, పలాస నియోజకవర్గానికి దుర్గారవు, పాలకొండ నియోజక వర్గానికి ప్రవీణ్‌కుమార్, సమన్వయకర్తలుగా నియమించారు. అలాగే ఇచ్ఛాపురం నియోజకవర్గానికి దాసరి రాజు, టెక్కలి నియోజకవర్గానికి కణితి కిరణ్ కుమార్, పాతపట్నం, నియోజకవర్గానకి గేదల చైతన్య, శ్రీకాకుళం నియోజకవర్గానికి కోరాడ సర్వేశ్వరరావు, ఆముదాలవలస నియోజకవర్గానిక పేడాడ రామ్మోహన్‌రావు ను సమన్వయకర్తలుగా నియమించారు.

14-11Pg10:Layout 1 1/1/02 5:59 AM Page 1





# వన్డే వరల్డ్ కప్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా కోహ్లీ

### భారత్ కెప్టెన్ రోహిత్ శర్మకు భారీ షాక్

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ లెవెన్ ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా భారత్ ప్లేయర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ వ్యవహరించనున్నారు. ఇదే సమయంలో ప్రస్తుత వన్డే ప్రపంచ కప్‌లో ఆడి తొమ్మిదింటిలో తొమ్మిది విజయాలు సాధించి భారత్‌ను సెమీస్‌కు చేర్చిన కెప్టెన్ రోహిత్ శర్మకు మాత్రం భారీ షాక్ ఇచ్చింది వరల్డ్ కప్ లెవెన్ (టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్-2023)కు సంబంధించిన డ్రీమ్ టీమ్, క్రికెట్ ఆస్ట్రేలియా. కోహ్లీని సారధిగా చేసిన క్రికెట్ ఆస్ట్రేలియా ఆ జట్టులో రోహిత్ శర్మకు కెప్టెన్‌గానే కాక కనీసం ఆటగాడిగా కూడా చోటు కల్పించకపోవడం గమనార్హం.

వన్డ్ వరల్డ్ కప్‌లో అత్యుత్తమంగా రాణించిన ప్లేయర్లను కలుపుకొని ఆస్ట్రేలియా ఉత్తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు ఆస్ట్రేలియా ప్లేయర్లు కాకుండా భారత్ ప్లేయర్ కోహ్లీని కెప్టెన్‌గా చేర్చారు. 12 మంది సభ్యులతో కూడిన జట్టులో విరాట్ కోహ్లీ కాకుండా మరో ముగ్గురు భారత ఆటగాళ్లకు స్థానం కల్పించారు. విరాట్‌తో పాటు, రవీంద్ర జడేజా, జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీలు ఆస్ట్రేలియా ఉత్తమ జట్టులో ఉన్నారు. అలాగే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా నుండి ఒక్కొక్కరు, న్యూజిలాండ్ నుండి ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. ఈ జట్టుకు ఓపెనర్లుగా క్వింటన్ డికాక్, డేవిడ్ వార్నర్‌లను చేర్చారు. అలాగే మొదటి వరల్డ్ కప్‌లోనే చరిత్ర సృష్టించిన రచిన్ రవీంద్ర వన్ డౌన్ బ్యాటర్‌గా, మిడిల్ ఆర్డర్‌లో విరాట్ కోహ్లీ ఐడెన్ మార్క్రమ్ ఉన్నారు. 201 పరుగులతో ఆఫ్ఘనిస్థాన్ కలను తుడిచిపెట్టిన గ్లెన్ మాక్స్‌వెల్, బౌలింగ్ ఆల్ రౌండర్లు మార్కో జాన్సెన్, జడేజాలతో పాటు, జట్టు ఫినిషర్‌గా ఎంపికయ్యాడు.



# పాక్ బౌలింగ్ కోచ్ పదవికి మోర్నీ గుడ్ బై

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ టోర్నీలో లీగ్ దశతోనే సరిపెట్టుకున్న పాకిస్థాన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ క్రికెట్ జట్టు బౌలింగ్ కోచ్ పదవికి మోర్నీ మోర్కెల్ రాజీనామా చేశాడు. ఈ విషయాన్ని స్వయంగా పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) సోమవారం ప్రకటించింది. మోర్కెల్ స్థానంలో ఎవరిని నియమిస్తారనే విషయంపై పాక్ క్రికెట్ బోర్డు ఎటువంటి ప్రకటన చేయలేదు. ఈ మాజీ దక్షిణాఫ్రికా పేసర్ ఈ ఏడాది జూన్‌లో ఆరు నెలల ఒప్పందంపై పాకిస్థాన్ జట్టులో చేరాడు. మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత పాక్ తన తొలి సిరీస్‌ను లంకపై ఆడింది. మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా పాక్ ఘోర ప్రదర్శన చేసింది. ఆసియా కప్‌లో ఫైనల్‌కు చేరడంలో విఫలమైన పాక్, వరల్డ్ కప్‌లో సెమీస్ చేరకుండానే నిష్క్రమించింది. దీంతో పాక్ జట్టు కోచ్ పదవికి గుడ్ బై చెప్పేశాడు. మోర్కెల్ అంతర్జాతీయ క్రికెట్‌లో దక్షిణాఫ్రికా తరపున 86 టెస్టులోలన 309 వికెట్లు, 117 వన్డేల్లో 188 వికెట్లు పడగొట్టాడు. 2006లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన ఈ స్పీడ్ స్టార్ 2018ల తన చివరి టెస్ట్ మ్యాచ్‌తో ఇంటర్నేషనల్ టీంకు బై చెప్పాడు.

# ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించిన జట్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో గ్రూప్ స్టేజ్ ముగియడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీలో అడే జట్ల విషయంలో ఒక స్పష్టత వచ్చింది. భారత్ వేదికగా జరగుతున్న వన్డే వర్డ్ కప్ చివరి దశకు చేరుకుంది. అక్టోబరు 5వ తేదీన అహ్మదాబాద్ వేదికగా ప్రారంభమైన ఈ మెగా టోర్నీలో ఈ నెల 12వ తేదీ నాటికి గ్రూప్ వరల్డ్ కప్-2023 పాయింట్ల పట్టికలో టాప్ 8 జట్లు 2025లో పాకిస్తాన్ వేదికగా జరగాల్సి ఉన్న ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించనున్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే ఐసీసీ ప్రకటించింది. వన్డే వరల్డ్ కప్‌లో అడిన 10 జట్లలో భారత్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లు సెమీస్‌కు చేరాయి. వీటితో పాటు, పాయింట్ల పట్టికలో 5వ స్థానంలో ఉన్న పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్, ఇంగ్లండ్, బంగ్లాదేశ్ కూడా అర్హత సాధించాయి. శ్రీలంక, నెదర్లాండ్స్‌ల ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించడంలో విఫలమయ్యాయి. కాగా 2025 సంవత్సరంలో జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీని వన్డే ఫార్మాట్‌లో అడిస్తారా లేక టీ 20కి మారుస్తారా అనేదానిపై ఇంకా క్లారిటీ లేదు. దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి వివిధ దేశాల క్రికెట్ బోర్డులతో చర్చలు జరుపుతోంది. వన్డే ప్రపంచకప్‌కు భారత్‌లో వస్తున్న అదరణ చూసి ఛాంపియన్ ట్రోఫీని కూడా ఇదే ఫార్మాట్‌లో కొనసాగించాలని డిమాండ్లు వస్తున్నప్పటికీ బ్రాడ్‌కాస్టర్లు మాత్రం దీనిని పొట్టి ఫార్మాట్‌కు మార్చాలని అంతర్జాతీయ క్రికెట్ మండలిపై వత్తిడి తీసుకువస్తున్నట్లు తెలియవచ్చింది. ప్రపంచ కప్ టోర్నీ ముగిసిన తదుపరి దీనిపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## వన్డేలో పరుగుల వరద పారించిన
# టాప్ 10 బ్యాటర్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్-2023 టోర్నీ తుది దశకు చేరుకుంది. ఈ వరల్డ్‌కప్ లీగ్‌దశ భారత్-నెదర్లాండ్స్ మ్యాచ్‌తో ముగిసింది. ఈ మెగా టోర్నీలో ఓటమి అనేది లేకుండా ఆడిన 9 మ్యాచ్‌లలోనూ భారత్ విజయం సాధించింది. ఫలితంగా 18 పాయింట్లతో భారత్ టాప్ ప్లేస్‌తో లీగ్ దశను ముగించి సెమీస్‌కు సిద్ధమవుతోంది. మరో రెండు రోజుల్లో ఈ సెమీ ఫైనల్స్‌కు సంబంధించిన మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలోనే పసికూన నెదర్లాండ్స్ 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగున నిలిచింది. అయితే ప్రతీసారి లాగే ఈ ఎడిషన్‌లోనూ బ్యాటర్ల హవా కొనసాగింది. కళ్లు చెదిరే సిక్స్‌లు, అబ్బురపరచే బౌండరీలతో పలువురు బ్యాటర్లు స్టేడియాన్ని హోరెత్తించారు. ఈ నేపథ్యంలోనే దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ అత్యధికంగా 4 దఫాలు సెంచరీ బాదగా, టోర్నీలో ఆయా జట్లకు చెందిన మరికొంత మంది 100 పరుగుల మార్క్‌ను అందుకున్నారు. భారత్ జట్టు బ్యాటర్లు సెంచరీల్లో ఒకింత వెనకబడినప్పటికీ పరుగుల్లో మాత్రం ఏ మాత్రం తగ్గేదే లే అన్నట్లు వ్యవహరించారు. ప్రస్తుత మెగా టోర్నీలో అత్యధిక పరుగుల జాబితాలో ఏకంగా ముగ్గురు భారత్ జట్టు బ్యాటర్లు ఉన్నారు. పరుగుల వరద పారించిన టాప్ 10లో 594 పరుగులు చేసిన భారత్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, 591 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన క్వింటన్ డికాక్, 565 పరుగులు చేసిన న్యూజిలాండ్‌కు చెందిన రచిన్ రవీంద్ర, 503 పరుగులు చేసిన భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, 499 పరుగులు చేసిన ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్, 442 పరుగులు చేసిన దక్షిణాఫ్రికాకు చెందిన రస్సీ వాన్‌డర్ డస్సెన్, 426 పరుగులు చేసిన ఆస్ట్రేలియా మిచెల్ మార్ష్, 421 పరుగులు చేసిన భారత్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్, 418 పరుగులు చేసిన న్యూజిలాండ్‌కు చెందిన డారిల్ మిచెల్, 404 పరుగులతో ఇంగ్లండ్ జట్టు బ్యాటర్ డేవిడ్ మలన్ ఉన్నారు.

# నాదే తప్పు

### విరాట్ కోహ్లీ విషయంలో శ్రీలంక కెప్టెన్ పశ్చాత్తాపం



**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో భారత్ ప్లేయర్ విరాట్ కోహ్లీ పట్ల తాను చేసిన వ్యాఖ్యలు అలా చేసి ఉండాల్సింది కాదని శ్రీలంక కెప్టెన్ కుశాల్ మెండిస్ పశ్చత్తాపం వ్యక్తం చేశారు. వరల్డ్ కప్‌లో కోహ్లీ విషయంలో కుశాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌కు ముందు ప్రెస్ మీట్‌లో కోహ్లీ 49వ సెంచరీ గురించి అడుగుతూ మీరు అతన్ని అభినందించాలనుకుంటున్నారా అన్న ప్రశ్నకు మెండీస్ స్పందిస్తూ కోహ్లీని నేనెందుకు అభినందించాలని అనడం వైరల్‌గా మారింది. అయితే తాజాగా శ్రీలంక కెప్టెన్ ఈ విషయంపై వివరణ ఇస్తూ కోహ్లీ పట్ల సానుకూలంగా స్పందించాడు. కోహ్లీ వన్డేల్లో 49వ సెంచరీలు కొట్టడం సాధారణమైన విషం కాదు. కోహ్లీకి శుభాకాంక్షలు చెప్పకపోవడం బాధగా ఉందన్నారు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ రికార్డ్ బ్రేక్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. రానున్న రోజుల్లో కోహ్లీ మరిన్ని రికార్డులు బ్రేక్ చేస్తాడని ఆశిస్తున్నట్లు తెలిపారు.



# బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్‌కు పతకాల పంట

### 17 పతకాలను సాధించిన షట్లర్లు

**హైదరాబాద్, నవంబరు 13, ప్రభాతవార్త:** జపాన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ టోర్నీలో భారత పారా షట్లర్లు పతకాల పంట పండించారు. జపాన్‌లో జరిగిన ఈ టోర్నీలో ఏకంగా 17 పతకాలను భారత్ షట్లర్లు సాధించారు. అందులో 3 స్వర్ణాలు, 4 రజతాలు, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. మెన్స్ సింగిల్స్ ఎస్ఎల్ 3 కేటగిరీలో స్టార్ షట్లర్ ప్రమోద్ భగత్ 21-16, 21-19 తేడాతో సహచర ఆటగాడు మనోజ్ సర్కార్‌పై గెలిచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఇక మెన్ డబుల్స్ ఎస్ఎల్ 3, ఎస్ఎల్ 4 కేటగిరీలో నేహాల్ గుప్తా-నవీన్ శివకుమార్ జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో మరో భారత జంట దీప్ రంజన్-మనోజ్ సర్కార్ జోడీని 19-21, 21-18, 17-21 తేడాతో చిత్తు చేసింది. అలాగే ఉమెన్స్ డబుల్స్ ఎస్ఎల్ %, ఎస్‌యూ 5 కేటగిరీలో మానసి-తులసిమతి మురుగేశన్ ద్వయం ఫైనల్‌లో పారాలింపిక్స్ చాంపియన్స్‌కు షాకిచ్చింది. ఇండోనేషియాకు చెందిన ఆక్టిలా-సాదియాపై 16-21, 11-21 తేడాతో గెలిచి బంగారు పతకానిన సాధించింది.

# ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్న ఐటి కంపెనీలు..

**ముంబై, నవంబరు 13:** గడచిన కొన్ని సంవత్సరాలుగా ఐటి బూమ్ పీక్స్‌కు చేరుకుంది. ఎవరిని ముట్టుకున్నా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటూ నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని చూస్తున్నారు. కానీ ఇప్పుడు కాలం మారింది. ప్రస్తుతం ప్రపంచ మార్కెట్ల పతనంతో దేశీయ టెక్



కంపెనీలు అత్యంత గడ్డుకాలాన్ని చూస్తున్నాయి. వస్తున్న ఆదాయాలకు తగ్గుతున్న మార్జిన్లు తోడుకావడంతో పాటు పెరిగిన ఉద్యోగుల ఖర్చులతో కంపెనీలు రూటు మార్చేశాయి. ఈ క్రమంలో జీతాల పెంపుల కోసం కంపెనీలు మారే టెక్కీలకు కళ్లెం వేస్తున్నాయి. టిసిఎస్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి టాప్ టెక్ దిగ్గజం కంపెనీలు తమ ఉద్యోగులకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తూ, కొత్త నియామకాలను దాదాపుగా తగ్గించేశాయి. దీంతో అట్రిషన్ రేటు తగ్గింది. చాలా మంది ఐటి ఉద్యోగులు ప్రస్తుతం వారు పనిచేస్తున్న కంపెనీల్లోనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధాణంగా ఐటి రంగంలో వేతన పెంపులు 7-12 శాతం మధ్య ఉంటాయి. అయితే కరోనా కాలంలో టెక్కీలకు డిమాండ్ పెరగడం వల్ల కంపెనీలు ఉద్యోగులను ఆకర్షించేందుకు వారి పాత జీతంపై 30-40శాతం పెంపును ఆఫర్ చేశాయి. అయితే ఇప్పుడు మాత్రం జీతాల పెంపు కోసం కంపెనీలు మారే ఉద్యోగులకు పెద్దగా ప్రయోజనం ఉండడం లేదు. కంపెనీలు సైతం ఖర్చుల మదింపులో భాగంగా ఎక్కువ వేతనాలను ఆఫర్ చేసేందుకు సుముఖంగా లేవని పలు నివేదికలు చెబుతున్నాయి. వాస్తవానికి తక్కువ జీతానికైనా ఉద్యోగం దొరికితే చాలని ఫ్రెషర్లు, రేసిషన్‌లో ఉద్యోగాలు కోల్పోయిన టెక్కీలు అనుకుంటున్నారు. టిసిఎస్ వంటి కంపెనీలు వార్షిక వ్యాపారంలో 440 మిలియన్ డాలర్లు నష్టపోతున్నందున కొత్త ఉద్యోగులను భారీగా తగ్గించాలి. ఫలితంగా ఐటి రంగంలో మొత్తం ఉపాధి తగ్గింది. గత కొన్ని నెలలుగా జిసిసి కంపెనీలు మాత్రమే టెక్ ఉద్యోగులను నియమించుకున్నాయి. ప్రస్తుతం లేబర్ మార్కెట్లో టెక్ వర్కర్ల సప్లై పెరిగినప్పటికీ, ఖాళీల సంఖ్య తక్కువగానే ఉన్నాయి. దీంతో కొత్త కంపెనీలోకి మారే ఉద్యోగులకు ఆఫర్ చేస్తున్న హైక్స్ సగానికిపైగా పడిపోయాయి. ప్రస్తుతం కంపెనీలు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డైటా సైంటిస్టులు, డేటా ఇంజినీర్లు, క్లౌడ్ ఇంజినీరింగ్ వంటి నిపుణులకు మాత్రమే మెరుగైన ప్యాకేజీలను ఆఫర్ చేస్తున్నాయి. చాలా కంపెనీలు కొత్త ప్రాజెక్టులు తగ్గడంతో అనేక మంది ఉద్యోగులను బెంచ్‌పై కొనసాగిస్తున్నాయి. పరిస్థితులు రానున్న త్రైమాసికాల్లో వేగంగా మారకపోతే కంపెనీల్లో ఉద్యోగుల ఊచకోత తప్పదని ఈ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఈక్విటీ ఫండ్స్‌లోకి భారీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ అక్టోబర్‌లోనూ ఇన్వెస్టర్ల ఆదరణ చూరగొన్నాయి. నికరంగా రూ.20వేల కోట్లను ఆకర్షించాయి. సెప్టెంబర్‌లో వచ్చిన రూ.14,091 కోట్లతో పోలిస్తే 40శాతానికిపైగా పెరిగాయి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో నెల వారీగా వచ్చే పెట్టుబడులు రూ.16,928 కోట్ల మైలురాయిని చేరాయి. సిప్ రూపంలో ఒక నెలలో వచ్చిన గరిష్ట స్థాయి పెట్టుబడులు ఇవే కావడం గమనించొచ్చు. అక్టోబర్ నెలలో నాలుగు కొత్త మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) విడుదల చేసింది. అక్టోబరు నెలలో నాలుగు కొత్త మ్యూచువల్ ఫండ్ పథకాలు నిధుల సమీకరణ కోసం మార్కెట్లోకి రాగా, ఇవి రూ.2,996 కోట్లను సమీకరించాయి. స్మాల్‌క్యాప్ ఫండ్స్‌లోకి అత్యధికంగా రూ.4,495 కోట్ల మేర పెట్టు బడులు వచ్చాయి. గత కొన్ని నెలలుగా స్మాల్‌క్యాప్ మ్యూచువల్ ఫండ్ పథకాలు పెద్ద మొత్తంలో పెట్టుబడులను ఆకర్షిస్తుం డడం గమనించొచ్చు. థీమ్యాటిక్ ఫండ్స్ రూ.3,896 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయి. వరుసగా ఐదు నెలలె పాటు పెట్టు బడులను కోల్పోయిన లార్జ్‌క్యాప్ పథకాల దశ మారింది. ఇవి నికరంగా రూ.724 కోట్లను రాబట్టాయి. డెట్ మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లోకి నికరంగా రూ.42,634 కోట్ల పెట్టుబడులువచ్చాయి. సెప్టెంబర్‌లో డెట్ విభాగం నుంచి నికరంగా రూ.లక్ష కోట్లు బయటకు వెళ్లడం విశేషం. డెట్‌లో లిక్విడ్ ఫండ్స్ రూ.32,694 కోట్లను ఆకర్షించాయి. గిల్ట్ ఫండ్స్‌లోకి రూ.2వేల కోట్లు వచ్చాయి. గోల్డ్ ఇటిఎఫ్‌లోకి రూ.841 కోట్లు వచ్చాయి. అన్ని విభాగాల్లోకి కలిపి అక్టోబర్‌లో రూ.80,528 కోట్లు వచ్చాయి. మ్యూచువల్ ఫండ్స్ పరిశ్రమ నిర్వహణలోని ఆస్తులు సెప్టెంబర్ చివరికి ఉన్న రూ.46.58 లక్షల కోట్ల నుంచి రూ.46.71 లక్షల కోట్లకు పెరిగాయి.




## వాణిజ్యం

# పని గంటల విషయంలో మోతీలాల్ ఓస్వాల్ కొత్త రూల్!

**ముంబై, నవంబరు 13:** పనిగంటలపై ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు టెక్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తూనే ఉన్నాయి. ఇప్పటికే పలు కంపెనీల అధినేతలు, ఆయా సంస్థలు సిఇఒలు తమదైన శైలిలో స్పందించారు. అయితే ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ మాత్రం వాటికి కాస్త భిన్నంగా ప్రవర్తించి షాక్ ఇచ్చింది. దేశంలో పేరుమోపిన ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కొత్త పాలసీని రూపొందించింది. ఉద్యోగులు వారి షిఫ్ట్ టైమ్ 8-8.5 గంటలు దాటిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పనిచేయడానికి వీలులేదని పేర్కొంది. సిబ్బంది ఆరోగ్యం, ఉత్పాదకతను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. కేవలం పాలసీ ప్రవేశపెట్టడంతోనే సరిపెట్టలేదని గ్రూప్ చీఫ్ హెచ్‌ఆర్ నిరేన్ శ్రీవాస్తవ తెలిపారు. దీనిని పాటించేందుకు ముంబైలోని కంపెనీ ప్రధాన కార్యాలయం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిర్దేశిత సమయానికి 45 నిమిషాల గ్రేస్ పీరియడ్ అనంతరం ఇ-మెయిల్స్ పనిచేయకుండా సర్వర్లను మూసివేస్తున్నట్లు వెల్లడించారు. షిఫ్ట్‌కు మించి ఆఫీసులో ఎవరూ ఉండకుండా బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. కొత్త పాలసీపై గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ మోతీలాల్ ఓస్వాల్ స్పందించారు. పని గంటల సంఖ్య ముఖ్యం కాదని, ఉద్యోగుల మనశ్శాంతి, సంతృప్తి, శ్రేయస్సు మరియు ఉత్పాదకతను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ కొత్త విధానం వల్ల సిబ్బంది తమ ఆరోగ్యం, కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇచ్చే స్వేచ్ఛ దొరుకుతుందని అభిప్రాయపడ్డారు.




# యుఎస్ క్రెడిట్ రేటింగ్ తగ్గించిన మూడీస్

**వాషింగ్టన్, నవంబరు 13:** ప్రపంచ పెద్దన్నగా చెప్పుకుంటున్న అమెరికా వాస్తవానికి అతిపెద్ద అప్పుల సుడిగుండంపై తేలియాడుతున్న ఆర్థిక వ్యవస్థ. అందుకే అక్కడ ఏం జరిగినా అది మొత్తం ప్రపంచ దేశాలను అతలాకుతలం చేసేస్తుంది. తాజాగా దిగజారుతున్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ప్రఖ్యాత రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అమెరికా క్రెడిట్ రేటింగ్ తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. గతంలో కొనసాగించిన స్థిర రేటింగ్ నుంచి ప్రతికూలంకి తగ్గించడం ప్రస్తుతం పెద్ద దుమారం సృష్టిస్తోంది. అమెరికా ఆర్థిక లోటు ఎక్కువగా ఉండడం, రుణ స్థోమత క్షీణించడం రేటింగ్ తగ్గింపుకు ప్రధాన కారణంగా ఏజెన్సీ పేర్కొంది. అయితే దీనిని అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం నుంచి ఆగ్రహానికి మూడీస్ గురైంది. దీనికి ముందు మరో ప్రఖ్యాత రేటింగ్ సంస్థ ఫిచ్ కదూఆ అమెరికా ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న రేటింగ్‌ను తగ్గించిన విషయం విదితమే. ఫెడరల్ వ్యయం, రాజకీయ ధ్రువణత పెట్టుబడిదారులకు పెరుగుతున్న ఆందోళనకు కారణంగా ఉంది. యుఎస్ ప్రభుత్వ బాండ్ ధరలను 16 సంవత్సరాల్లో కనిష్టస్థాయికి తీసుకువెళ్లిన అమ్మకానికి దారి తీసింది. వడ్డీ ఖర్చులు బడ్జెట్‌లో ఎక్కువ వాటాను తీసుకుంటాయని, రుణ భారం పెరుగుతూనే ఉంటుందని యుఎస్ ప్రధాన ఆర్థికవేత్త క్రిస్టోఫర్ హాడ్జ్ వ్యాఖ్యానించారు. ఇలాంటి తరుణంలో అమెరికా ఇజ్రాయెల్ యుద్ధానికి భారీగా ఆర్థిక సహాయాన్ని అందిస్తోందఇ. ఇది యుఎస్ ఖజానాపై మరింతగా భారాన్ని మోపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో అమెరికా ఆర్థిక వ్యవస్థపై రేటింగ్ తగ్గించడం వల్ల పెట్టుబడిదారుల్లో నమ్మకం తగ్గిపోతుందని, పైగా అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలితే అది భారత్ వంటి అదే వర్ధమాన దేశాల స్టాక్ మార్కెట్లను, వాణిజ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు భావిస్తున్నారు. దీని కారణంగా సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ముహురత్ ట్రేడింగ్ కూడా ప్రతికూలంగాప్రభావితం అవుతుందనే ఆందోళనలు కూడా వ్యక్తం అవుతున్నాయి.




# ఈ స్టాక్స్ బ్రోకరేజ్ భారీ అంచనాలు!

**ముంబై, నవంబరు 13:** గడచిన దీపావళి నుంచి ఇప్పటి వరకు సంవత్ 2079లో దేశీయ స్టాక్ మార్కెట్లు మెరుగైన పనితీరును కనబరిచాయి. గ్లోబల్ మార్కెట్లలో ఒడుదుడుకులు, పతనం ఉన్నప్పటికీ బిఎస్ఇ లార్జ్‌క్యాప్ 8శాతం, స్మాల్‌క్యాప్ సూచి 33శాతం రాబడులను అందించాయి. ఈ క్రమంలో హిందువుల నూతన సంవత్సరంగా భావించే సంవత్ 2080 కోసం చాయిస్ బ్రోకింగ్ సంస్థ పెట్టు బడికి అనుకూలమైన కంపెనీలను ఇన్వెస్టర్లకు సూచిస్తోంది. ఈ క్రమంలో ముందుగా యాథార్థ్ హాస్పిటల్ అండ్ ట్రామా కేర్ సర్వీసెస్ కంపెనీ షేర్లు మంచి రాబడిని అందిస్తాయని సూచించింది. ఇది ఢిల్లీ- ఎన్సీఆర్ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైన్ కలిగి ఉంది. ప్రస్తుతం స్టాక్ దర రూ.372ఉండగా, టార్గెట్ ధర రూ.523 గా బ్రోకరేజ్ వెల్లడించింది. అంటే ఇన్వెస్టర్లు దాదాపు 40 శాతం లాభాలను పొందనున్నారు. బ్రోకరేజ్ ఎంచుకున్న రెండవ కంపెనీ భారత్ డైనమిక్స్. ఇది మిలిటరీ ఆయుధాల తయారీ రంగంలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. దేశీయ మిలిటరీ అవసరాలు తీర్చడంలో కంపెనీ ఉన్నందున బ్రోకరేజ్ సానుకూలంగా ఉంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.1,038 ఉన్నప్పటికీ రానున్న కాలంలో 29.5 పెరిగి రూ.1,346ను చేరుకుంటుందని పేర్కొంది. ఇదే క్రమంలో



లుమ్యాక్స్ ఆటో టెక్నాలజీస్ కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు అనువైనవిగా పేర్కొంది. ఈ స్టాక్ ప్రస్తుతం ధర రూ.336గా ఉన్నప్పటికీ రానున్న కాలంలో రూ.457ను తాకుతుందని బ్రోకరేజ్ అంచనా వేస్తోంది. ఇక నాలుగో పేరుతో మహీంద్రా లైఫ్ స్పేస్ డెవలపర్స్ కంపెనీ షేర్లను చాయిస్ బ్రోకరేజ్ రానున్న యేడాది కోసం సూచించింది. కంపెనీ ఆర్థిక పనితీరు మెరుగ్గా ఉండడంతో పాటు కొత్త ప్రాజెక్టులు చేపట్టడంపై బ్రోకరేజ్ సానుకూలంగా ఉంది. ప్రస్తుతం స్టాక్ ధర రూ.495 వద్ద ఉన్నప్పటికీ, రానున్న కాలంలో రూ.594ని చేరుకుంటుందని పేర్కొంది. ఇక 5వ కంపెనీ దాల్మియా భారత్. సిమెంట్ వ్యాపారంలో ఉన్న కంపెనీ అధిక డిమాండ్ చూస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఖర్చులను తగ్గించుకోవడంపై ఎక్కువగా దృష్టిసారించిందని బ్రోకరేజ్ గుర్తించింది. ప్రస్తుతం షేర్ ధర రూ.2,109 వద్ద ఉన్నప్పటికీ, రానున్న కాలంలో రూ.2,515 స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తోంది. అలాగే కంపెనీ రేటింగ్ కూడా మెరుగుపడుతోంది. ఇదే క్రమంలో కంపెనీ ఎల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్ షేర్లను ఇన్వెస్టర్లకు బ్రోకరేజ్ సూచిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.